# శుభోదయం

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

అమరావతి,హైదరాబాద్, సంపుటి : 01, సంచిక : 280, పేజీలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు (6281773157) మంగళవారం - 24- డిసెంబర్ - 2024


## సంధ్య థియేటర్ ఘటన

### -బాధిత కుటుంబాన్ని కలిసిన జగపతిబాబు



హైదరాబాద్ : సంధ్య థియేటర్ తొక్కి సలాట ఘటన రాష్ట్ర వ్యాప్తంగా హాట్ టాపిక్‌గా మారుతోంది. ఈ ఘటనలో అభిమాని మృతి చెంద డానికి అల్లు అర్జున్ కారణమంటూ సీఏం రేవంతి రెడ్డితో పాటు తెలంగాణ ప్రభుత్వం ఆరోపిస్తోంది. అల్లు అర్జున్‌తో పాటు మిగతా..2లో

## మైనర్ బాలిక కిడ్నాప్..

### ఆపై అత్యాచారం.. పోలీసులపై దాడి



ఆదిలాబాద్: మానసిక దివ్యాంగురాలైన బాలికపై అత్యాచారం చేశాడు ఓ కిరాతకుడు. మూడు గంటలపాటు తన ఇంట్లోనే బంధించాడు నిందుతుడు. ఎంతసేపటికి బాలిక కని పించక పోవడంతో ఆందోళన చెందిన తల్లి దం డ్రులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు ఆదిలా బాద్‌లోని గుడిహత్నూర్ మండలంలోని మిగతా..2లో

## విశాఖ: విద్యుత్ తీగలను ఈడ్చుకెళ్లిన ఇంజిన్



విశాఖ పట్నం : రైల్వే ట్రాక్‌లపై ఉండే విద్యుత్ తీగల లో నిత్యం హైఓల్టేజీ కలిగిన విద్యుత్ ప్రసారం జరుగుతుంటుంది. అంతటి ప్రమాదకరమైన రైల్వే విద్యుత్ తీగలను ఓ రైలు ఇంజిన్ కొంతదూరం వరకు ఈడ్చుకెళ్లింది. వెంటనే అప్రమత్తమైన రైల్వే సిబ్బంది వాటికి విద్యుత్ సరఫరాను ఆపేశారు. దీంతో పెను ప్రమాదం తప్పింది.

## రూ. 2,723 కోట్ల పనులకు


# చంద్రబాబు గ్రీన్ సిగ్నల్

- అమరావతి నిర్మాణం... మరో రూ. 2,723 కోట్ల పనులకు చంద్రబాబు గ్రీన్ సిగ్నల్
- అమరావతి పనులను పరుగులు పెట్టించే పనిలో చంద్రబాబు
- 1.18 లక్షల టిడ్కో ఇళ్లను పూర్తి చేయాలని ఆదేశం
- రాజధాని రింగ్ రోడ్డుపై అధికారులతో చర్చ



అమరావతి: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాజధాని అమరావతి పనులు పునఃప్రారంభమయ్యాయి. కేంద్ర ప్రభుత్వ సహకారం, ప్రపంచ బ్యాంకు అండతో అమరావతి పనులను ముఖ్యమంత్రి చంద్రబాబు పరుగులు పెట్టించే పనిలో ఉన్నారు. తాజాగా అమరావతిలో మరో రూ. 2,723 కోట్ల పనులకు ముఖ్యమంత్రి ఆమోదం తెలిపారు. సీఆర్డీయే 44వ సమావేశంలో ఆయన పలు నిర్ణయాలు తీసుకున్నారు. జూన్ 12 నాటికి 1.18 లక్షల టిడ్కో ఇళ్లను పూర్తి చేసి ప్రారంభించాలని సీఎం ఆదేశించారు. ఎల్పీఎస్ జోన్ 7, జోన్ 10లో మౌలిక వసతుల కల్పనకు నిర్ణయం తీసుకున్నారు. రాజధాని రింగ్ రోడ్డు, విజయవాడ బైపాస్ రోడ్డు ప్రాజెక్టుపై కూడా అధికారులతో ముఖ్యమంత్రి చర్చించారు. మరోవైపు, ఇప్పటి వరకు రూ. 47,288 కోట్ల విలువైన పనులకు సీఆర్డీయే ఆమోదం తెలిపింది. మిగతా..2లో

## రికార్డ్ బద్దలు కొట్టిన 9 ఏళ్ల నారా దేవాన్ష్ : ప్రపంచ రికార్డ్...



విజయవాడ: తాతకు తగ్గ మనవడు, తండ్రికి తగ్గ తనయుడని నిరూపించుకున్నాడు నారా దేవాన్ష్. 9 ఏళ్ల వయస్సులో అరుదైన రికార్డు సాధించి, దేవాన్ష్ ఔరా అనిపించుకున్నాడు. మనవడి విజయాన్ని తెలుసుకున్న తాతలు సీఎం చంద్రబాబు, బాలకృష్ణ, తండ్రి మంత్రి నారా లోకేష్ లు దేవాన్ష్ కు ప్రత్యేక అభినందనలు తెలిపారు.మంత్రి నారా లోకేష్ తనయుడు దేవాన్ష్ చెస్‌లో ప్రపంచ రికార్డు సాధించాడు. 9 ఏళ్ల నారా దేవాన్ష్ ఫాస్టెట్స్ చెక్‌మేట్ సాల్వర్ - 175 పజిల్స్ అనే ప్రపంచ రికార్డును సాధించాడు. ప్రతిష్టాత్మకమైన వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లండన్ నుండి అవార్డును అందుకున్నాడు. అంతేకాదు తన ఆటతీరు, థ్రిల్లింగ్ ప్రదర్శనతో యువ చెస్ ప్రాడిజీ నారా దేవాన్ష్ చెక్‌మేట్ మిగతా..2లో

## రోడ్డు నాణ్యతను స్వయంగా పరిశీలించిన పవన్ కల్యాణ్..

### క్షేత్రస్థాయి పర్యటనలు చేస్తున్న పవన్ కల్యాణ్ నేడు కృష్ణా జిల్లా కంకిపాడు మండలంలో పర్యటన



అమరావతి: ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ గత కొన్ని రోజులుగా రాష్ట్రంలో క్షేత్రస్థాయి పర్యటనలు జరుపుతున్నారు. ఆయన కృష్ణా జిల్లా కంకిపాడు మండలం గొడవర్రు గ్రామంలో పర్యటించారు. ఇక్కడ పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించారు. పల్లె పండుగ కార్యక్రమంలో ఇచ్చిన మాట ప్రకారం గొడవర్రు గామం మీదుగా తోట్లవల్లూరు మండలం రొయ్యూరు గ్రామానికి నిర్మిస్తున్న రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు. అధికారులను అడిగి పనులు జరుగుతున్న తీరును తెలుసుకున్నారు. అంతేకాదు, ఈ బీటీ రోడ్డు మూడు లేయర్ల నాణ్యతను స్వయంగా తనిఖీ చేశారు. అడుగు మేర రోడ్డును తవ్వి తీసిన శాంపిల్స్ ను పరీక్షించారు. అనంతరం అధికారులకు పలు సూచనలు చేశారు.



వివరాలు 2లో..

## తిరుమల పవిత్రత కాపాడేందుకు

### పటిష్ట చర్యలు : టీటీడీ

తిరుమల: తిరుమలకు వచ్చే భక్తుల కోసం టీటీడీ కీలక నిర్ణయం తీసుకుందని టీటీడీ ప్రకటించింది. అంతేకాదు సామాన్య భక్తులు అలా రావడంతోనే, వారికి శ్రీవారి దర్శన భాగ్యం కల్పించేందుకు టీటీడీ కీలక నిర్ణయం తీసుకుంది. అంతేకాదు టీటీడీలో విధులు నిర్వహిస్తున్న అన్యమతస్థుల విషయంపై కూడా ఓ నిర్ణయానికి వచ్చినట్లు ఈవో శ్యామలరావు తెలిపారు. ఇంతకు టీటీడీ కొత్తగా తీసుకున్న నిర్ణయాలు ఏమిటో ఓసారి చూద్దాం.తిరుమల ఈవో శ్యామల రావు ఆదివారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా శ్రీవారి భక్తులకు కల్పిస్తున్న ప్రత్యేక సౌకర్యాల గురించి ఈవో మాట్లాడారు. ఆరు నెలల కాలంలో సామాన్య భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనకు పటిష్టమైన చర్యలు తీసుకున్నామని, సీఎం చంద్రబాబు సూచనలకు అనుగుణంగా సామాన్య భక్తులకు పెద్ద పీఠ వేస్తున్నట్లు తెలిపారు. తిరుమల పవిత్రత కాపాడేందుకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని, సర్వదర్శనం భక్తులను క్యూలైన్స్ వేచి ఉండే సమయాన్ని తగ్గించామన్నారు. భక్తులకు సాధ్యమైనంత త్వరగా దర్శనం కల్పించడమే తమ ప్రధాన లక్ష్యమన్నారు.

# ఒళ్లు దగ్గర పెట్టుకో... లేదంటే తోలు తీస్తాం...!!!


- - ఏసీపీ విష్ణుమూర్తి అనుచిత వ్యాఖ్యలు
- డబ్బు మదంతో మాట్లాడుతున్నారు
- సినిమా వాళ్ల దాదాగిరి ఏంటి?

హీరో అల్లు అర్జున్, సినీ పరిశ్రమపై ఏసీపీ విష్ణు మూర్తి అనుచిత వ్యాఖ్యలు చేశారు. అల్లు అర్జున్ డబ్బు మదంతో పోలీసులపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ఆరోపించారు. అల్లు అర్జున్ ఒళ్లు దగ్గర పెట్టుకొని మాట్లాడాలి..లేదంటే తీవ్ర పదజాలం వాడారు.తోలు తీస్తామన్నారు.సినిమా వాళ్ల దాదాగిరి ఏంటన్నారు. వాళ్లకు ఇష్టమొచ్చినట్లు టికెట్ రేట్లు పెంచారని మండిపడ్డారు. వందల కోట్లు పెట్టి సినిమాలు తీయమని తామేమైనా బతిమిలాడామా? అన్నారు. అసలు అల్లు అర్జున్ కు తెలంగాణలో ఆధార్ కార్డు ఉందా? అని ప్రశ్నించారు. పోలీస్ అధికారులు తనకు చెప్పలేదని అంటున్నారని, అసలు నీకు ఎందుకు చెప్పాలి నువ్వు ఏమన్నా తీస్‌మార్ ఖాన్ అనుకుంటున్నావా? అని మండిపడ్డారు. తెలంగాణ పౌరులు సౌమ్యులు కాబట్టి ఇంకా ఇక్కడ నాటకాలు చేస్తున్నారంటూ ఏసీబీ తీవ్రంగా స్పందించారు.



2లో

హైదరాబాద్ : సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటన మరోసారి రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశం అయ్యింది. శనివారం అసెంబ్లీ వేదికగా సీఎం రేవంత్ రెడ్డి ఈ ఘటనపై స్పందించారు. హీరో అల్లు అర్జున్ వల్ల తొక్కిసలాట జరిగిందని ఆరోపించారు. సీఎం వ్యాఖ్యలపై స్పందించిన అల్లు అర్జున్ తనపై వచ్చిన ఆరోపణలను ఖండిం చారు. తన వ్యక్తిత్వాన్ని హననం చేసేందుకు ప్రయత్నిస్తు న్నార న్నారు. తాజాగా ఈ వివాదంపై ఏసీపీ విష్ణుమూర్తి తీవ్రంగా స్పందించారు.




## రూ.10 వేలు,రూ.5 వేలు అందించేందుకు రెడీ!

అమరావతి: ఏపీ ప్రభుత్వం వరాల జల్లు కురిపిస్తోంది. ఒక్కొక్కటిగా హామీలను నెరవేరుస్తున్న ప్రభుత్వం తాజాగా మరో కీలక ప్రకటన చేసింది.ఎన్నో ఏళ్లుగా ఎదురుచూపుల్లో ఉన్న వారి కల నెరవేరింది. ప్రభుత్వం ఇచ్చిన ప్రకటనతో సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.అలాగే వారి ఖాతాల్లో నగదు కూడా జమ చేసేందుకు ప్రభుత్వం ముందడుగు వేయడంతో, వారి ఆశలు చిగురించాయని చెప్పవచ్చు.కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ఒక్కొక్క హామీని నెరవేర్చేందుకు ముందడుగు వేస్తోంది. ఇప్పటికే సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసేందుకు సీఎం చంద్రబాబు కసరత్తు ప్రారంభించారు. తాజాగా మహిళలకు ఫ్రీ బస్ సౌకర్యం కల్పించేందుకు మంత్రి మండలి ఉపసంఘాన్ని కూడా ఏర్పాటు చేశారు. రహదారుల అభివృద్ధి, ధాన్యం అమ్మిన వెంటనే నగదు జమ, వరద సాయం, డీఎస్సీ నోటిఫికేషన్, ఇలా ఒక్కొక్క కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది ప్రభుత్వం.అలాగే దేవాలయాల ధూపదీప నైవైద్యాల కోసం మిగతా..2లో

## హీరో అయితే సో వాట్..

### చట్టం అందరికీ ఒక్కటే.. మహేష్ గౌడ్



2లో

హైదరాబాద్ : హీరో అల్లు అర్జున్ నిన్న మీడియా సమావేశంలో చేసిన ప్రకటనలపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్న పరిస్థితి తెలిసిందే. తాజాగా అల్లు అర్జున్ పై తెలంగాణ కాంగ్రెస్ పార్టీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సంచలన కామెంట్స్ చేశారు. సినిమా హీరో అంతమాత్రాన ఎవరి ప్రాణాలనైనా తీసే హక్కు ఉందా అంటూ మహేష్ గౌడు నేరుగా అల్లు అర్జున్ ను ప్రశ్నించారు.నిజామాబాద్ పర్యటనలో టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఆదివారం బన్నీని ఉద్దేశించి మాట్లాడారు. మహేష్ గౌడ్ మాట్లాడుతూ.. మిగతా..2లో

## ఏపీలో బెనిఫిట్ షోస్ రద్దుకు డిమాండ్స్..?




సీఎం రేవంత్ రెడ్డి నిజం చెప్పారు. వాస్తవం మాట్లాడారు. తీసుకున్న నిర్ణయం కరెక్ట్ గానే ఉంది. అదే ఏపీలో కూడా అమలు చేయడంటున్నారు ఏపీ సిపిఐ కార్యదర్శి కె.రామకృష్ణ. సీఎం చంద్రబాబు కూడా తన నిర్ణయాన్ని వెల్లడించాలని రామకృష్ణ డిమాండ్ చేశారు.హీరో అల్లు అర్జున్ నటించిన పుష్ప 2 సినిమా విడుదల సంధర్భంగా దసంధ్యా థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో రేవతి అనే మహిళ మృతి చెందారు. అలాగే రేవంతి కుమారుడు మిగతా..2లో

# ఆ '8'కి గండం..!!

## తీరు మార్చుకోకపోతే యాక్షన్

- మంత్రుల తీరుపై సీఎం సంతృప్తి
- మారండయ్య బాబు........ లేకపోతే మారిపోతారు
- ఆల్ ఆర్ ఈక్వల్ అంటున్నారు సీఎం చంద్రబాబు



సీఎం చంద్రబాబు సారధ్యంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఆరు నెలలు గడుస్తోంది. ఎక్కడా తగ్గేదే లే అంటున్న చంద్రబాబుకు.. సొంత నేతలే బ్రేక్ వేస్తున్నారని జోరుగా చర్చ జరుగుతోంది. మంత్రుల పనీతీరుపై సీఎం అసహనం వ్యక్తం చేస్తున్నారట. జనసేనాని పవన్‌కల్యాణ్ తో పాటు మరో 23 మంది మంత్రులుగా కొనసాగుతున్నారు. రీసెంట్ గానే ఏపీ కేబినెట్ లోకి పవన్ సోదరుడు, జనసేన నేత నాగబాబును కూడా తీసుకోబోతున్నట్లు సీఎం చంద్రబాబు ప్రకటించారు. అయితే ఉన్న మంత్రుల్లోనే పలువురిపై సీఎం సీరియస్ గా ఉన్నట్టు తెలుస్తోంది.

అమరావతి:అధికారంలో ఉంటే ఒక రకం ప్రతిపక్షంలో ఉంటే మరో రకం ఇదీ గతంలో టీడీపీ అధినేత చంద్రబాబునాయుడుపై ఉన్న టాక్. అధికారంలో ఉన్నప్పుడు ఆయన దృష్టంతా పాల నపైనే ఉండేది.. రెండు సార్లు ఉమ్మడి రాష్ట్రంలో వ్యవహారిం చినప్పుడు అభివృద్దిని పరుగులు పెట్టించి హైటెక్ సీఎం అనిపించుకున్నారు.

## రికార్డ్ బద్దలు కొట్టిన 9 ఏళ్ల నారా దేవాన్ష్ : ప్రపంచ రికార్డ్...

మొదటి పేజి తరువాయి

మారథాన్ పేరుతో ప్రపంచ రికార్డును కూడా దక్కించుకున్నాడు. ఈ రికార్డ్ సాధించేందుకు దేవాన్ష్ క్రమక్రమంగా సవాలు చేసే చెక్‌మేట్ పజిల్‌ల క్రమాన్ని పూర్తి చేశాడు. ప్రసిద్ధ చెస్ క్రీడ నుండి ఎంపిక చేసిన 5334 సమస్యలు, కలయికల ద్వారా ఈ పోటీని రూపొందించారు. తల్లిదండ్రుల ప్రోత్సాహం, కోచ్ మార్గదర్శకత్వంతో దేవాన్ష్ ఈ రికార్డును సాధించగలిగాడు.ఇటీవల దేవాన్ష్ మరో రెండు ప్రపంచ రికార్డులను కూడా సాధించాడు. అతను 7 డిస్క్ టవర్ ఆఫ్ హనోయిని కేవలం 1నిమిషం 43సెకన్లలో పూర్తి చేసాడు. 9 చెస్ బోర్డ్‌లను కేవలం 5 నిమిషాల్లో అమర్చాడు. మొత్తం 32 ముక్కలను వేగవంతంగా సరైన స్థానాల్లో ఉంచాడు. దేవాన్ష్ ప్రపంచ రికార్డు ప్రయత్నాలను న్యాయనిర్ణేతలు, లండన్‌లోని వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు. పట్టుదల, కృషి ద్వారా ,మన లక్ష్యాన్ని చేరుకోవచ్చని దేవాన్ష్ నిరూపించాడు. పిల్లల అపారమైన ప్రతిభకు, వారిలో దాగివున్న అత్యుత్తమ నైపుణ్యాలకు మచ్చుతునకగా చెస్ ఛాంపియన్స్ అభివర్ణిస్తున్నారు.పిన్నవయసులో తనయుడు దేవాన్ష్ సాధించిన విజయంపై తండ్రి లోకేష్ స్పందిస్తూ దేవాన్ష్ లేజర్ షార్ప్ ఫోకస్‌తో శిక్షణ పొందుతూ అత్యంత ప్రతిభ కనబరిచేవాడని తెలిపారు. గ్లోబల్ అరేనాలో భారతీయ చెస్ క్రీడాకారుల అద్భుతమైన, చారిత్రాత్మక ప్రదర్శనల నుండి దేవాన్ష్ ప్రేరణ పొందాడన్నారు. దేవాన్ష్ కు చెస్ పాఠాలు నేర్పిన రాయ్ చెస్ అకాడమీకి ధన్యవాదాలు చెప్పారు లోకేష్. ఈ ఈవెంట్ కోసం దేవాన్ష్ గత కొన్ని వారాలుగా రోజుకు 5-6 గంటల పాటు శిక్షణ పొందాడని లోకేష్ తెలిపారు. దేవాన్ష్ కోచ్ కె. రాజశేఖర్ రెడ్డి కూడా దేవాన్ష్ విజయంపై స్పందిస్తూ "దేవాన్ష్ సృజనాత్మకంగా చెస్ నేర్చుకునే ఒక డైనమిక్ విద్యార్థిగా అభివర్ణించారు. 175 సంక్లిష్టమైన పజిల్స్‌ని ఆసక్తిగా పరిష్కరించగలిగిన మానసిక చురుకుదనం దేవాన్ష్ లో ఉందన్నారు.కాగా దేవాన్ష్ సాధించిన విజయంపై సోషల్ మీడియా కోడై కూస్తోంది. నెటిజన్స్, టీడీపీ లీడర్స్, కార్యకర్తలు, అభిమానులు అభినందనలు తెలుపుతున్నారు. 9 ఏళ్ల వయస్సులో 3 ప్రపంచ రికార్డు నెలకొల్పే స్థాయికి దేవాన్ష్ చేరుకోవడం అభినందించదగ్గ విషయమని సర్వత్రా అభినందనలు వ్యక్తమవుతున్నాయి.

## సంధ్య థియేటర్ ఘటన
## -బాధిత కుటుంబాన్ని కలిసిన జగపతిబాబు

మొదటి పేజి తరువాయి

అతడి టీమ్ నిర్లక్ష్య ధోరణి వల్లే ఈ ప్రమాదం జరిగిందని పోలీసులు చెబుతోన్నారు తనపై వస్తోన్నవన్నీ తప్పుడు ఆరోపణలేనని అల్లు అర్జున్ ప్రెస్‌మీట్ పెట్టి క్లారిటీ ఇచ్చే ప్రయత్నం చేశారు.అల్లు అర్జున్ కామెంట్స్‌పై ఆధారాలతో సహా అనేక అంశాలను పోలీసులు బయటపెట్టారు. అల్లు అర్జున్ థియేటర్‌కు చేరుకున్నప్పటి నుంచి వెళ్లిపోయేవరకు ఏం జరిగిందన్నదే వీడియోను రిలీజ్ చేశారు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ వివాదం రోజురోజుకు ముదురుతూ అనేక మలుపులు తిరుగుతోంది.ఇదిలా ఉండగా.. జైలు నుంచి బెయిల్‌పై విడుదలైన తర్వాత అల్లు అర్జున్‌ను పరామర్శించేందుకు సినీ ప్రముఖులు అతడి ఇంటికి క్యూ కట్టారు. కానీ ఈ ఘటనలో కన్నుమూసిన రేవతి కుటుంబాన్ని పరామర్శించేందుకు సినీ ప్రముఖులు ఎవరూ వెళ్లలేదనే విమర్శలు వ్యక్తమవుతోన్నాయి. సినీ ప్రముఖుల తీరును రాజకీయ నాయకులతో పాటు అభిమానులు చాలా మంది తప్పుపడుతోన్నారు.ఈ విమర్శలపై సినీ హీరో జగపతిబాబు స్పందించారు. ఈ మేరకు సోషల్ మీడియాలో ఓ వీడియోను విడుదల చేశారు. మరో ఊరిలో జరుగుతోన్న ఓ సినిమా షూటింగ్ ముగించుకొని సిటీకి రాగానే మొదటగా సంధ్య థియేటర్ ఘటనలో గాయపడిన చిన్నారి శ్రీతేజ్‌ను చూడాలని అనిపించి హాస్పిటల్‌కు వెళ్లాను. శ్రీతేజ్ తండ్రిని, అతడి చెల్లెలిని పలకరించాను.ఆ చిన్నారి ఆరోగ్యం కుదుటపడుతుందని, తొందరలోనే అతడు కోలుకుంటాడని ఆ ఫ్యామిలీ మెంబర్స్‌కు భరోసా ఇచ్చి వచ్చాను. ఈ ఘటనలో అందరి కంటే ఎక్కువగా ఎఫెక్ట్ అయ్యింది ఆ ఫ్యామిలీనే కాబట్టి వారికి సపోర్ట్ ఇవ్వాలనే హాస్పిటల్‌కు వెళ్లాను. పబ్లిసిటీ చేయలేదు కాబట్టి నేను హాస్పిటల్ వెళ్లింది ఎవరికి తెలియదు అని జగపతిబాబు ఈ వీడియోలో చెప్పాడు.

## మైనర్ బాలిక కిడ్నాప్..
## ఆపై అత్యాచారం.. పోలీసులపై దాడి

మొదటి పేజి తరువాయి

ఓ కాలనీలో పోలీసులు విచారించగా.. పోశెట్టి అనే యువకుడి ఇంటి తలుపులు ఎంతసేపు చూసిన తీయకపోవడంతో పోలీసులకు అనుమానం వచ్చి.. డోర్ పగలగొట్టి ఇంట్లోకి వెళ్లి చూడగా బాలిక చేతులు, కాళ్లు కట్టేసి ఒక రూమ్‌లో బంధించారు. పోశెట్టి మద్యం మత్తులో ఉండటం గుర్తించిన పోలీసులు.. వెంటనే బాలికను బయటకు తీసుకొచ్చారు.దీంతో విషయం తెలుసుకున్న బాలిక బంధువులు, స్థానికులు పోశెట్టి ఇంటిని చుట్టిముట్టి నిందుతుడికి దేహశుద్ధి చేసి, అతని ఇంటికి నిప్పు పెట్టారు. అడ్డొచ్చిన పోలీసులపై కూడా స్థానికులు దాడి చేశారు. దాడిలో రెండు పోలీసు వాహనాలను కూడా ధ్వంసం చేశారు. పరిస్థితిని అదుపు చేసేందుకు స్వయంగా ఆదిలాబాద్ అడిషనల్ ఎస్పీ రంగంలోకి దిగారు. దీంతో గుడిహత్నూర్ మండలంలో తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళ్తే.. ఆదిలాబాద్‌లోని గుడిహత్నూర్ మండల కేంద్రంలో ఓ యువకుడు మైనర్ బాలికను అపహరించి అత్యాచారం చేయడానికి ప్రయత్నించాడు. విషయం తెలుసుకున్న బాలిక కుటుంబీకులు.. దాడికి దిగారు. బాలిక కుటుంబ సభ్యులు తీవ్ర ఆగ్రహంతో ఊగిపోయారు. యువకుడి ఇంటిపైకి రాళ్లతో దాడి చేశారు. యువకుడి ఇంటికి నిప్పు పెట్టారు.విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితి అదుపులోకి తీసుకోడానికి ప్రయత్నించారు. ఇరు వర్గాలు ఒకరిపై ఒకరు దాడులకు పాల్పడ్డారు. ఈ క్రమంలో అక్కడే ఉన్న .. పోలీసు అధికారులపై కూడా దాడి చేశారు. దీంతో ఎస్.ఐ,సిఐ,లకి తీవ్రంగా గాయాలయ్యాయి. గాయపడిన పోలీసు అధికారులను స్థానికులు ఆసుపత్రికి తరలించారు.

## విశాఖ: విద్యుత్ తీగలను ఈడ్చుకెళ్లిన ఇంజిన్

మొదటి పేజి తరువాయి

లేదం టే భారీ ప్రమాదమే జరిగి ఉండేది. ఈ ఘటన ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖ పట్నం రైల్వేస్టేషన్‌లో ఆదివారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. రైల్వే ట్రాక్‌పై ఉండే విద్యుత్ తీగలు కొన్ని సడలడంతో ఆ లైను మీదుగా రైళ్ల రాకపోకలకు అంతరాయం కలిగింది. విద్యుత్ తీగలనుసరిచేసే పనులు పూర్తయిన వెంటనే ఆ లైను రైళ్ల రాకపోకలను పునరుద్ధరిస్తారు.తమిళనాడులోని తిరునల్వేలి నుంచి పశ్చిమ్‌బెంగాల్‌లోని పురూలియాకు వెళ్తున్న సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ (22606) ఇవాళ తెల్లవారుజామునే విశాఖపట్నం రైల్వేస్టేషన్‌కు చేరుకుంది. ఆ రైలుకు ఇంజిన్‌ను విశాఖపట్నంలో మార్పు చేశారు. మరో ఇంజిన్‌ను రైలుకు బిగించారు. ఆ ఎక్స్‌ప్రెస్ నుంచి తొలగించిన రైలు ఇంజిన్.. రైల్వే ట్రాక్‌పై ఉండే విద్యుత్ తీగలను కొంతదూరం లాక్కెళ్లింది. విశాఖపట్నం రైల్వే స్టేషను సిబ్బంది చొరవతో పెను ప్రమాదం తప్పింది. విద్యుత్ సరఫరాను వెంటనే ఆపడంతో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు.కాజీపేట, విజయవాడ సెక్షన్ల మధ్య మోటుమారి జంక్షన్‌లో మూడో లైన్‌ను ప్రారంభించడం, ప్రీ నాన్-ఇంటర్ లాకింగ్ పనులు, నాన్-ఇంటర్ లాకింగ్ పనుల దృష్ట్యా ఎనిమిది రైళ్లు దారి మళ్లించారు.ఈ రైళ్లు గుంటూరు-పగిడిపల్లి మీదుగా దారి మళ్లించిన మార్గంలో నడుస్తాయి.విశాఖపట్నం-లోకమాన్య తిలక్ టెర్మినస్ ఎక్స్‌ప్రెస్ రైలు(18519)డిసెంబర్ 26 నుంచి జనవరి 8 వరకు మళ్లించిన మార్గంలో నడుస్తుంది. కాజీపేటలో స్టాపేజ్ తొలగించారు.విశాఖపట్నం- సికింద్రాబాద్ వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలు(20833) జనవరి 8, జనవరి 9 తేదీలలో మళ్లించిన మార్గంలో నడుస్తుంది. స్టాపేజ్‌లు ఖమ్మం టౌన్, వరంగల్‌ను తొలగించారు.హైదరాబాద్- షాలిమార్ ఈస్ట్ కోస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు(18046) జనవరి 7 నుంచి జవనరి 9 వరకు దారి మళ్లించిన మార్గంలో నడుస్తుంది. భోంగీర్, ఆలేరు, జనగాన్, కాజీపేట, వరంగల్, మహబూబాబాద్, ఖమ్మం టౌన్ వంటి స్టాప్‌లు తొలగించారు.సికింద్రాబాద్- షాలిమార్ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు(12774) జనవరి 7న దారి మళ్లించిన మార్గంలో నడుస్తుంది. వరంగల్, రాయనపాడులో స్టాపేజ్‌లు తొలగించారు.

## తిరుమల పవిత్రత కాపాడేందుకు పటిష్ట చర్యలు : టీటీడీ

మొదటి పేజి తరువాయి

శ్రీవారి లడ్డూ నాణ్యత పెంచడం జరిగిందని, పారిశుధ్యం, క్యూలైన్ మేనేజ్మెంట్ పై ప్రత్యేక దృష్టి సారించినట్లు ఈవో తెలిపారు. దాతలు నిర్మించిన అతిథి గృహాల పేరు మార్పుకు చర్యలు తీసుకున్నామని,45 అతిథి గృహాలకు టీటీడీ సూచించే పేర్లను దాతలు ఎంపిక చేయాల్సి ఉందన్నారు. సీఎం ఆదేశానుసారం మిషన్ 2047 అమలు చేస్తున్నట్లు, 2019 మాస్టర్ ను మరింత అభివృద్ధి చేసి అమలు పరిచే విధంగా చర్యలు ఉంటాయన్నారు. తిరుమల క్షేత్రాన్ని అన్ని అత్యాత్మిక నగరాలకు ఆదర్శంగా నిలిపేందుకు టీటీడీ వెనుకడుగు వేయబోదని ఈ సంధర్భంగా ఈవో తెలిపారు.కాలిబాట, మల్టీ లెవెల్ పార్కింగ్, రోడ్ల విస్తరణ, లింక్ రోడ్డుల నిర్మాణం చేపట్టడం జరుగుతుందని, 42 ఎకరాల్లో బేస్ క్యాంపు ఏర్పాటు, తిరుమలకు వచ్చే వాహనాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు.

అన్యమత ఉద్యోగస్తులను ఇతర శాఖలకు బదిలీ , లేదా వీఆర్ఎస్ తీసుకొనే వెసులుబాటు సౌకర్యం ఉందని, ఇక తుది నిర్ణయం వారికే వదిలేస్తామని తెలిపారు. అనధికార షాపులు, హాకర్ లపై కఠినమైన చర్యలు తీసుకోనున్నట్లు, తిరుమలలోని హొటల్స్ లో నాణ్యత లేదని తమ దృష్టికి వచ్చిందని, పెద్ద హొటల్స్, జనతా క్యాంటీన్ల పై ఓ పాలసీ తీసుకొచ్చేందుకు ఛైర్మన్ బీఆర్ నాయుడు అధ్వర్యంలో కృషి చేస్తున్నట్లు తెలిపారు.నెయ్యి కల్తీని గుర్తించేలా తిరుమలలో అధునాతన ల్యాబ్ ఏర్పాటు చేస్తున్నామని, ఎన్డీడీబీ సహకారంతో రూ. 70 లక్షల విలువ చేసే యంత్రాలు విరాళంగా అందాయన్నారు ఈవో.

ల్యాబ్ లో పనిచేసేందుకు సిబ్బందికి ప్రత్యేక ట్రైనింగ్ ఇస్తున్నట్లు, నెయ్యి పరీక్షలపై ప్రస్తుతం ట్రయల్ రన్ సాగుతుందన్నారు. ప్రసాదాలకు వినియోగించే ముడి సరుకు సరఫరా చేసేందుకు రిలయన్స్ తో ఒప్పందం చేసుకున్నట్లు, జీడిపప్పు, బాదంపప్పు, శనగ పప్పు, కందిపప్పు, ఉద్దిపప్పు ఇస్తారా పదార్థాలు రిలయన్స్ సరఫరా చేస్తుందని ఈవో తెలిపారు.

టీటీడీ పరిధిలోని 61 ఆలయాల అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని, తిరుచానూరు అమ్మవారి ఆలయ మాడ విధుల్లో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. ఆకాశగంగ, పాపవినాశనం తీర్థాలను అభివృద్ధి చేస్తామని, హిందూ ధార్మిక పరిషత్ కోసం టీటీడీ ఏటా రూ. 100 కోట్లు వ్యచిస్తుందని, ధార్మిక పరిషత్ లో లోపాలను కూడా గుర్తించామని ఈవో తెలిపారు. ఆడిట్ చేసి అవకతవకలను బయటపెడతామంటూ ఈవో మీడియా ముఖంగా ప్రకటించారు.

# ఒళ్లు దగ్గర పెట్టుకో.. లేదంటే తోలు తీస్తాం..!!

మొదటి పేజి తరువాయి






ఆదివారం హైదరాబాద్ ప్రెస్ క్లబ్ లో ఆయన మీడియాతో మాట్లాడారు. తొక్కిసలాట ఘటనలో అల్లు అర్జున్ ఓ రిమాండ్ ఖైదీ అని, కేసు విచారణలో ఉండగా ప్రెస్‌మీట్ పెట్టొచ్చా అని ప్రశ్నించారు. పోలీసులపై నిరాధార ఆరోపణలు చేయడం సరికాదన్నారు. థియేటర్ వద్ద జనం పెరుగుతున్నారని పోలీసులు చెప్పినా అల్లు అర్జున్ వినలేదని ఆరోపించారు.గత కొన్ని రోజులుగా పోలీసులపై అల్లు అర్జున్ నిందలు వేస్తున్నారని ఏసీబీ విష్ణుమూర్తి మండిపడ్డారు. డబ్బు మదంతో ఓ హీరో పోలీసులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు. ఓ కేసులో నిందితుడిగా ఉన్న హీరో ప్రెస్ మీట్ పెట్టవచ్చా అని ప్రశ్నించారు. బందోబస్తుకు కొన్ని నియమాలు ఉంటాయని, అప్పటికప్పుడు బందోబస్తు కావాలంటే కుదరదని విష్ణుమూర్తి తెలిపారు.


పోలీసులను నోటికి వచ్చిన్నట్టు కొందరు నటులు, రాజకీయ నాయకులు మాట్లాడుతున్నారని, అది సరికాదన్నారు. తాము ఒక్క పది నిమిషాలు తప్పుకుంటే పరిస్థితి వేరేలా ఉంటుందన్నారు. అందరు పనులు చేసుకుంటే పోలీసులు రోడ్ల మీద ఉంటారన్నారు. సమాజం కోసం పోలీసులు అన్ని వేళలో అందుబాటులో ఉంటారని ఏసీపీ విష్ణుమూర్తి తెలిపారు.హీరో అల్లు అర్జున్ బాధ్యత గల పౌరుడిగా ప్రవర్తించలేదని విష్ణుమూర్తి మండిపడ్డారు. సంధ్య థియేటర్ వద్ద అల్లు అర్జున్ బౌన్సర్ల అత్యుత్సాహం వల్ల తోపులాట జరిగి మహిళా చనిపోయిందన్నారు. బౌన్సర్లతో దౌర్జన్యం చేయించడం కరెక్ట్ కాదని, పబ్లిక్ ప్రదేశాల్లో సెలెబ్రెటీలు బాధ్యతగా ప్రవర్తించాలన్నారు. పోలీసులు తమ విధులను సరిగ్గానే చేశారన్నారు. పోలీసులంటే కనీస గౌరవం లేకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా పోలీసులపై తప్పుడు ఆరోపణలు చేయడం మానుకోవాలన్నారు. అధికారులను ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే రీల్స్ కట్ చేస్తామంటూ తీవ్రంగా స్పందించారు. అల్లు అర్జున్ డబ్బు మదంతో పోలీసుల మీద ఆరోపణలు చేస్తున్నారని, విచారణను ప్రభావితం చేసే విధంగా మాట్లాడుతున్నారని ఆరోపించారు. అల్లు అర్జున్ ఒళ్లు దగ్గర పెట్టుకొని మాట్లాడాలి..లేదంటే తోలు తీస్తామన్నారు. సినిమా వాళ్ల బట్టలు ఊడతీస్తామని తీవ్ర పదజాలం వాడారు.సినీ ఇండస్ట్రీ అభివృద్ధి కోసం జూబ్లీహిల్స్ లో భూములు ఇచ్చారని ఏసీపీ అన్నారు. సినిమా వాళ్లు వాపు చూసి బలం అనుకోవదన్నారు. సినిమా వాళ్ల దాదాగిరి ఏంటన్నారు. వాళ్లకు ఇష్టమొచ్చినట్లు టికెట్ రేట్లు పెంచారని మండిపడ్డారు. వందల కోట్లు పెట్టి సినిమాలు తీయమని తామేమైనా బతిమిలాడామా? అన్నారు. అసలు అల్లు అర్జున్ కు తెలంగాణలో ఆధార్ కార్డు ఉందా? అని ప్రశ్నించారు. పోలీస్ అధికారులు తనకు చెప్పలేదని అంటున్నారని, అసలు నీకు ఎందుకు చెప్పాలి నువ్వు ఏమన్నా తీస్‌మార్ ఖాన్ అనుకుంటున్నావా? అని మండిపడ్డారు. తెలంగాణ పౌరులు సౌమ్యులు కాబట్టి ఇంకా ఇక్కడ నాటకాలు చేస్తున్నారంటూ ఏసీబీ తీవ్రంగా స్పందించారు.

# ఆ '8'కి గండం..!!

మొదటి పేజి తరువాయి

2014లో మూడోసారి ముఖ్యమంత్రి అయినప్పుడు రాజధానిలేని ఏపీ అభివృద్ధి కోసం కృషి చేశారు. కానీ నాలుగో సారి ముఖ్యమంత్రి అయ్యాక ఆయన వ్యవహారతీరులో 2లో

మార్పు స్పష్టంగా కనిపిస్తోంది. గత ప్రభుత్వ హయాంలో ఎదుర్కొన్న చేదు అనుభవాలతో.. గతానికి భిన్నంగా ఉంటూ.. సొంత పార్టీ నేతలకు సైతం కొత్త వెర్షన్ ని పరిచయం చేస్తున్నారు.కార్యకర్తలైనా, నాయకులైనా.. ఎమ్మెల్యేలు అయినా, మంత్రులైనా.. ఆల్ ఆర్ ఈక్వల్ అంటున్నారు సీఎం చంద్రబాబు. పాలన వ్యవహారంలో అందరూ ఒకటే అంటున్న ముఖ్యమంత్రికి.. మంత్రులు షాక్ ఇస్తున్నారా? ప్రభుత్వం ఏర్పాటై ఆరు నెలలైనా.. చాలా మంది మంత్రులు వారి శాఖల పట్ల ఏమాత్రం అవగాహన లేకుండా వ్యవహరిస్తున్నారా ? ఇంచార్జ్ మంత్రిగా ఉన్న జిల్లా మోహం కూడా చూడటానికి పలువురు మంత్రులు ఇష్టపడడం లేదా ? తీరు మార్చుకోకపోతే యాక్షన్ తప్పదని చంద్రబాబు హెచ్చరించారా ? కూటమి ప్రభుత్వంలో అసలు ఏం జరుగుతుంది.ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో ఆసక్తికర చర్చ జరిగింది. అమరావతి పనులతోపాటు.. పలు అంశాలపై చర్చించిన సీఎం చంద్రబాబు.. మంత్రుల పనితీరుపై కీలక వ్యాఖ్యలు చేయడం చర్చనీయాంశంగా మారింది. 24 మంది కేబినెట్ మంత్రుల్లో 8 మంది మంత్రుల తీరుపై సీఎం సంతృప్తిగా ఉన్నారట. ఆరు నెలల నివేదిక ఇవ్వమని సీఎం కోరితే కేవలం పది మంది మాత్రమే సెల్ఫ్ నివేదిక ఇచ్చారని అంటున్నారు.జిల్లాల్లో ఎమ్మెల్యేలను గైడ్ చేయాల్సిన బాధ్యత మంత్రులుకు అప్పగించారు చంద్రబాబు. ఇకపై ఏ ఎమ్మెల్యే తప్పు చేసినా మంత్రులే సమాధానం చెప్పాల్సి వస్తుందని స్పష్టం చేశారు. కానీ మంత్రులే ఇలా ఉంటే.. ఎమ్మెల్యేలు ఇంకేం పని చేస్తారని కామెంట్స్ వస్తున్నాయి.డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్ లాంటి వారే పనితీరుపై నివేదిక సమర్పించడంలో అలసత్వం వహించడం ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశంగా మారుతోంది. మరి సీఎం ఆదేశాలతో అయినా.. మంత్రులు తీరు మార్చుకుంటారా ? అని చర్చ నడుస్తోంది. నివేదికలు ఇచ్చిన వారిలో.. నిమ్మల రామానాయుడు, సంధ్యారాణి, కొండపల్లి శ్రీనివాస్ ఉన్నారని అంటున్నారు. మిగిలిన మంత్రుల నిర్లక్ష్య ధోరణి సహించలేమని.. ప్రతి మంత్రి తన పనితీరుపై నివేదిక ఇవ్వాలని సీఎం ఘాటుగా హెచ్చరించారట.మంత్రుల పనితీరును తాను ప్రతిరోజూ గమనిస్తూనే ఉన్నానని సీఎం వ్యాఖ్యానించారట. మంత్రుల దగ్గరకు వచ్చిన ప్రతి ఫైలును ఎంత వేగంగా క్లియర్ చేస్తున్నారు ? వారి శాఖల్లో దిగువ స్థాయి ఉద్యోగుల పనితీరును ఎలా సమన్వయం చేస్తున్నారు? అనే విషయాలపై కూడా పూర్తి సమాచారం తన దగ్గర




ఉందని చెప్పారట. మంత్రులు మరింత వేగం పెంచాలని.. లేదంటే జరగబోయే నష్టాలేంటో కూడా మంత్రులకు క్లియర్ కట్‌గా వివరించారట సీఎం చంద్రబాబు.అంతే కాకుండా మంత్రులు సచివాలయానికి లేదా క్యాంప్ కార్యాలయాలకు మాత్రమే పరిమితం కాకూడదని చంద్రబాబు సూచించారట. మంత్రులు ఇంచార్జ్ గా ఉన్న జిల్లాల్లో విస్తృతంగా పర్యటించాలని సీఎం హితబోధ చేశారట. జిల్లాలో జరుగుతున్న ప్రధాన సంఘటనలపై వెంటనే స్పందించాలన్నారట. డీఆర్సీ సమావేశాలను సక్రమంగా నిర్వహించి.. నిర్ణయాల అమలు జరగేలా చూడాల్సిన బాధ్యత మంత్రులపై ఉందని చంద్రబాబు స్పష్టం చేశారట.ఇక ఇప్పటికే గతంలో ఇద్దరు ముగ్గురు ఎమ్మెల్యేల ప్రవర్తనతో ఏకంగా ప్రభుత్వానికే చెడ్డ పేరు వస్తుందని మండిపడ్డారు సీఎం. కష్టపడి సాధించుకున్న మంచిపేరు వారి కారణంగా దెబ్బతింటుందని చివాట్లు పెట్టారు. మీరు మారతారని ఆశిస్తున్నా. మారకపోతే.. ఏం చేయాలో నాకు బాగా తెలుసని స్పష్టం చేశారు.

## హీరో అయితే సో వాట్..
## చట్టం అందరికీ ఒక్కటే.. మహేష్ గౌడ్

మొదటి పేజి తరువాయి

పేద కుటుంబానికి చెందిన మహిళ చనిపోతే లేని బాధ, అల్లు అర్జున్ కేసు విషయానికి సంబంధించి అందరూ హీరోకు సానుభూతిగా మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. అల్లు అర్జున్ పై అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడిన తీరు సమంజసంగా ఉందని, ప్రజల్లో ప్రభుత్వం పై వస్తున్న పలు అనుమానాలను సీఎం నివృత్తి చేశారన్నారు.కేంద్రమంత్రి బండి సంజయ్ చేసిన విమర్శలపై మహేష్ గౌడ్ శివాలెత్తారు. అల్లు అర్జున్ కు మద్దతుగా బండి సంజయ్ మాట్లాడిన తీరును తప్పు పట్టిన మహేష్ గౌడ్, సినీ పరిశ్రమపై తమకు కూడా ప్రేమ ఉందని, కానీ ప్రజల ప్రాణాలు ముఖ్యమన్న విషయాన్ని బండి సంజయ్ మరిచిపోయారన్నారు. ప్రభుత్వాన్ని బద్నాం చేసేందుకు ప్రతిపక్షాలు రాద్ధాంతం చేస్తున్నాయని, సంధ్యా థియేటర్ తొక్కిసలాటలో ఒక మహిళ మృతి చెంది, అభం శుభం తెలియని పాపకు తల్లి దూరమైందన్న విషయాన్ని కూడా ఎవరూ పట్టించుకోకపోవడం దారుణమన్నారు.చిత్ర పరిశ్రమ అంటే కాంగ్రెస్ పార్టీకి అభిమానం ఉందని, మెగాస్టార్ చిరంజీవికి కేంద్రం మంత్రి పదవి ఇచ్చింది కూడా కాంగ్రెస్ పార్టీనన్న విషయాన్ని టాలీవుడ్ పెద్దలు గుర్తించాలన్నారు. సినీ ఇండస్ట్రీ మద్రాస్ నుండి హైదరాబాద్ రావడానికి ప్రధాన కారణం కూడా కాంగ్రెస్ పార్టీగా వర్ణించిన మహేష్ గౌడ్, తమకు ఏ వ్యక్తులపై ద్వేషాలు ఉండవని, ప్రభుత్వం దృష్టిలో అందరూ సమానమే అంటూ మాట్లాడారు. ఈ కేసులో చట్టం తన పని తాను చేసుకుపోతుందని, చట్టానికి ఎవరు అతీతులు కారన్నారు.ఇక ఫార్ములా ఈ రేసింగ్ కేసు కు సంబంధించి మహేష్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రాన్ని పదేళ్లపాటు ఏదేక్షగా దోచుకున్న కుటుంబం కెసిఆర్ కుటుంబమంటూ విమర్శించారు. ఫార్ములా ఈ రేసింగ్ కేసులో మాజీ మంత్రి కేటీఆర్ అడ్డంగా దొరికిపోయారన్నారు. మొన్నటి వరకు జైలుకు వెళ్లేందుకు కూడా తాను సిద్ధమంటూ చెప్పిన కేటీఆర్, ఇప్పుడు కోర్టును ఆశ్రయించడం మరెందుకంటూ మహేష్ గౌడ్ ప్రశ్నించారు.

# రూ.10 వేలు,రూ.5 వేలు అందించేందుకు రెడీ!



మొదటి పేజి తరువాయి

ఎదురుచూపుల్లో ఉన్న అర్చకులకు కూడా ప్రభుత్వం న్యాయం చేసింది. ఆదాయం లేకుండా ఉన్న చిన్న ఆలయాలకు ధూప దీప నైవేద్యాల కోసం అందించే ప్రభుత్వ సాయాన్ని ఏకంగా ప్రభుత్వం రెట్టింపు చేసింది. నెలకు రూ.5 వేల నుంచి రూ.10 వేలకు పెంచుతూ ఉత్తర్వులు ఇచ్చిన ప్రభుత్వం వెంటనే అమల్లోకి తెచ్చింది. రూ.7,000 అర్చకుడికి, రూ.3,000 ధూప, దీప, నైవేద్యానికి వినియోగించాలని ప్రభుత్వం ప్రకటించింది.తాజాగా మసీదులకు సంబంధించి కూడా ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. మసీదుల్లో ఇమామ్ లుగా కొనసాగుతున్న వారికి రూ.10,000, మౌజన్‌కు రూ.5,000 గౌరవ వేతనం చెల్లించేందుకు ఉత్తర్వులను సీఎం చంద్రబాబు జారీ చేశారు. ఈ ఉత్తర్వులు కూడా వెంటనే అమల్లోకి తెచ్చేలా ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఈ ప్రకటనపై మైనారిటీ సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మంత్రి నారా లోకేష్ యువగళం పాదయాత్ర సమయంలో అర్చకులు, ఇమామ్ లు ఎదుర్కొంటున్న సమస్యలు ఆయన దృష్టికి వచ్చాయి. ఆ సమస్యలను అధికారంలోకి రాగానే తీర్చేందుకు కృషి చేస్తానని లోకేష్ హామీ ఇచ్చారు. ప్రభుత్వంలోకి రాగానే ఆ హామీలను కూడా నెరవేర్చడంతో అర్చకులు, ఇమామ్, మౌజన్ లు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఏపీలో బెనిఫిట్ షోస్ రద్దుకు డిమాండ్స్..?

మొదటి పేజి తరువాయి



శ్రీ తేజ్ తీవ్ర గాయాలపాలై చికిత్స పొందుతున్న విషయం అందరికీ తెలిసిందే. ఈ కేసుకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేయడం, అల్లు అర్జున్ ను అరెస్ట్ కావడం, బెయిల్ పై బయటకు వచ్చిన విషయం కూడా తెలిసిందే.తాజాగా ఈ కేసుకు సంబంధించి సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ వేదికగా మాట్లాడుతూ.. అందరూ హీరో అల్లు అర్జున్ గురించి మాట్లాడుతున్నారు. అక్కడ చనిపోయిన మహిళ కుటుంబం గురించి, చికిత్స పొందుతున్న ఆమె కుమారుడు శ్రీ తేజ్ గురించి సినిమా పెద్దలు పట్టించుకోక పోవడం తగదన్నారు. కేవలం అల్లు అర్జున్ తప్పిదం వల్లే తొక్కిసలాట జరిగిందని, ప్రాణాలు పోతున్నా పట్టించుకోకపోతే ఎలా అంటూ సీరియస్ కామెంట్స్ చేశారు. అంతేకాకుండా బెనిఫిట్ షోలను కూడా రద్దు చేసే ఆలోచనలో ప్రభుత్వం ఉందని, అందుకు తగిన నిర్ణయాలు తీసుకుంటామని సీఎం ప్రకటించారు.తాజాగా ఏపీ సిపిఐ కార్యదర్శి కె.రామకృష్ణ ఆదివారం శ్రీ తేజ్ ఆరోగ్య స్థితిని తెలుసుకొనేందుకు వైద్యశాలకు వెళ్లారు. ఈ సంధర్భంగా బాలుడి కుటుంబసభ్యులతో కూడా ఆయన మాట్లాడారు. అనంతరం రామకృష్ణ మాట్లాడుతూ.. అబ్బాయికి వైద్యం అందిస్తున్న డాక్టర్లతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితి తెలుసుకోవటం జరిగిందన్నారు. వెంటిలేటర్ పై చికిత్స అందిస్తున్నామని, కొంత మెరుగ్గా ఉందని డాక్టర్లు తెలిపినట్లు రామకృష్ణ అన్నారు. ఇటువంటి సంఘటన జరగడం బాధాకరమని, భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే ప్రభుత్వాలు బెనిఫిట్ షోలకు అవకాశం ఇవ్వకూడదన్నారు.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో భవిష్యత్తులో బెనిఫిట్ షోలకు అనుమతులు ఇవ్వమని ప్రకటించటాన్ని స్వాగతిస్తున్నామని రామకృష్ణ అన్నారు. ఏపీ ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా ఇటువంటి నిర్ణయం తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వారి ఫౌండేషన్ ద్వారా 25 లక్షల రూపాయల ఆర్థిక సహాయం చేయటాన్ని అభినందించారు.కవలం లాభార్జన కోసం మాత్రమే సినిమాలు తీసి ఎటువంటి సామాజిక బాధ్యత లేకుండా కొంతమంది నటులు ప్రవర్తిస్తున్న తీరు ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఇప్పటికైనా సినిమా నటులు, దర్శక, నిర్మాతలు బాధ్యతాయుతంగా మెలగాల్సిన అవసరం ఉందని తెలిపారు. హాస్పిటల్ వెళ్ళిన వారిలో సిపిఐ హైదరాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి స్టాలిన్, జిల్లా కార్యవర్గ సభ్యులు నెర్లకంటి శ్రీకాంత్ ఉన్నారు.

## మహిళల సంక్షేమం కోసం మహిళా సహాయత కమిటీలు పని చేయాలి

### సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ట్రైనింగ్ కోఆర్డినేటర్ ఇందిర




సంగెం, (శుభోదయం న్యూస్): సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో సంగెం పద్మశాలి భవన్ లో గ్రామ స్థాయి మహిళా సహాయత కమిటీ లకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో ఇందిర పాల్గొని మాట్లాడుతూ మహిళ సమస్య లను తెలుసుకొని, వారికి సహకరించే సంస్థ లను, వ్యవస్థ లపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు.గ్రామాలలో మహిళా సంఘాల సభ్యులు, అంగన్వాడీ టీచర్, ఆశ వర్కర్, యూత్, రైతు, వార్డు మెంబర్ లు సభ్యులు గా సర్వోదయ మహిళా సహాయత కమిటీని ఏర్పాటు చేసి, మహిళా చట్టాలు, సహకరించే వ్యవస్థ లపై శిక్షణలు, క్షేత్ర సందర్శనలతో వారి నైపుణ్యాలను పెంపొందించడం జరుగుతోందని అన్నారు. గ్రామ స్థాయిలో మహిళా సమస్య లు గుర్తించి వాటి పరిష్కారానికి కమీటి లు కృషి చేసి మహిళలకు హింస లేని,సంక్షేమ సమాజాన్ని ఏర్పాటు చేయాలని కోరారు.సహాయత కమిటీ సభ్యులు రాధిక మాట్లాడుతూ కమిటీలు గ్రామంలో మహిళ సమస్యల గురించి, అన్ని శాఖలను సమన్వయం చేస్తూ సమిష్టి గా పనిచేయాలని చెప్పారు. ఈ కార్యక్రమం లో సంగెం మండలం గ్రామ మహిళ సహాయత కమిటీ సభ్యులు , వరంగల్ సఖి సెంటర్ తిరుమల, సర్వోదయ సంస్థ కోఆర్డినేటర్ వనిత తదితరులు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన “చిన్నపాక సుశీల-యకయ్య రాజు”బ్యాడ్మింటన్ టోర్నమెంట్ పోటీలు..!

### బహుమతులు ప్రధానం చేసిన మాజీ వైస్ ఎంపిపి సొసైటీ ఛైర్మన్ మాజీ సర్పంచులు

### క్రీడలను ఉత్తేజపరిచిన చిన్నపాక రాకేష్ ను సన్మానం చేసిన గ్రామస్తులు



సంగెం, (శుభోదయం న్యూస్):మండలంలోని తిమ్మాపురం గ్రామంలో చిన్నపాక సుశీల-యాకయ్య,చిన్నపాక రాజు గార్ల జ్ఞాపకార్థంగా వారి కుటుంబ సభ్యులు చిన్నపాక చంద్రకళ-రాములు ఆధ్వర్యంలో నిర్వహించిన శెట్టల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమం జరిగింది.ఈ క్రీడలలో గెలిచిన క్రీడాకారులకు మొదటి బహుమతి వేల్పుల అఖిల్ యాదవ్ వర్కల ప్రదీప్,రెండవ బహుమతి




కొల్కనూరి రాజు,భాషబోయిన మణికంఠ, బహుమతులు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా విచ్చేసిన మాజీ వైస్ ఏంపిపి మల్లయ్య,సొసైటీ ఛైర్మన్ కుమారస్వామీ,మాజీ సర్పంచులు గన్ను శారదా-సంపత్,మాదినేని రాంరెడ్డి,ఉపసర్పంచ్ సారంగపాణి,బిసి సంఘం మండల అధ్యక్షులు వేల్పుల అనిల్ యాదవ్,బహుమతులు అందజేసి మాట్లాడారు.ఈ సందర్భంగా సంగెం మండల మాజీ వైస్ ఎంపిపి బుక్క మల్లయ్య మాట్లాడుతూ..యువ క్రీడాకారులు మరెన్నో విజయాలను సాధించాలని ఆకాంక్షించారు.అనంతరం ఈ క్రీడా పోటీలు విజయవంతం చేసిన చిన్నపాక రాకేష్ ను గ్రామస్తులు యువకులు మహిళలు సన్మానం చేసి అభినందించారు.ఈ కార్యక్రమంలో కోడూరి రాజు,ఇటికాల బాబు,విరొల్ల క్రాంతికిరన్,ఇటీకాల అనిల్,కొల్కనూరి రాకేశ్,పండుగ ప్రశాంత్,ఇటీకాల కరుణానిధి,బబ్లూ,విశ్వనాథ్, తదితరులు పాల్గొన్నారు

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



వలిగొండ, మండల రిపోర్టర్ వెంకట్ రెడ్డి (శుభోదయం న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రంలోని మల్లేపల్లి గ్రామానికి చెందిన గోళ్ల నర్సింహ ఇటీవల అనారోగ్యంతో మరణించడం జరిగినది,పట్టణ కేంద్రానికి చెందిన వ్యాపారవేత్త కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఐటీపాముల రవీంద్ర వారి కుటుంబాన్ని పరామర్శించి కుటుంబ సభ్యులకు 6,000/ వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాపోలు శ్రీనివాస్, పల్లెర్ల సుధాకర్ పల్లెర్ల రామచందర్ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



వలిగొండ, మండల రిపోర్టర్ వెంకట్ రెడ్డి (శుభోదయం న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని అరూర్ గ్రామంలో గత 20 రోజుల నుండి పల్లె దవాఖానలో డాక్టర్ లేక అనారోగ్యానికి గురైన రోగులు చాలా ఇబ్బంది పడుతున్నారని ఇట్టి విషయంపై సోమవారం రోజు జరిగే గ్రీవెన్స్ డే సందర్భంగా అర్రూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లా కలెక్టర్ వినతి పత్రం అందజేయడం జరిగినది. కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లడం ద్వారా కలెక్టర్ వెంటనే స్పందించి డి ఎం హెచ్ ఓ దృష్టికి తీసుకువెళ్లి అరూరు గ్రామంలో వెంటనే డాక్టర్ని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చినారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు బండారి నరసింహారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ అధ్యక్షులు చిలక మర్రి కనకచారి తదితరులు పాల్గొన్నారు.

## కూకట్పల్లి, మూసాపేట్ సర్కిల్ నూతన డిప్యూటీ కమీషనర్లు

### గంగాధర్, వంశీకృష్ణకు శుభాకాంక్షలు తెలిపిన కర్క నాగరాజు



తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్,( శుభోదయం న్యూస్): ఇటీవల కూకట్పల్లి సర్కిల్, మూసాపేట్ సర్కిల్ నూతన డిప్యూటీ కమీషనర్లు గా పదవి భాధ్యతలు చేపట్టిన గంగాధర్ గారిని మరియు



వంశీకృష్ణ గారిని టీపీసీసీ లేబర్ సెల్ గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి కర్కనాగరాజు ఆధ్వర్యంలో వారికి శాలువాతో సత్కరించి పూల భోకేతో శుభాకాంక్షలు తెలియజేసారు. వారు మాట్లాడుతూ కూకట్పల్లి, మూసాపేట్ సర్కిల్ పరిధిలో సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్.ఏ.ల్ గుర్తింపు హెచ్.ఏడభ్యు యూనియన్ వైస్ ప్రెసిడెంట్ కుతాడి కృష్ణ, జాయింట్ సెక్రటరీ వెంకటపతి, జాయింట్ సెక్రటరీ నాగార్జున, ఆర్గనైసింగ్ సెక్రటరీ పోలేపల్లి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి : ఎస్ హెచ్ ఓ శంకర్ నాయక్



తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్,( శుభోదయం న్యూస్) : నేటి విద్యార్థులు రేపటి పౌరులు. విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని తుకారం గేట్ పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ శంకర్ నాయక్ అన్నారు. మహేంద్ర హిల్స్ లో ఉన్న బిసి హాస్టల్ విద్యార్థులకు దుప్పట్లు, పరుపులుఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ హెచ్ ఓ శంకర్ నాయక్ మాట్లాడుతూ హాస్టల్లో ఉంటున్న విద్యార్థులు బాగా చదువుకోవాలని ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పించినప్పటికీ, తమ వంతు సహాయంగా హైదరాబాద్ యూత్ అసెంబ్లీ ప్రతినిధి రోహిత్ ఆధ్వర్యంలో 100 దుప్పట్లు, ఇతర వస్తువులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తుకారం గేట్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు, సంస్థ ప్రతినిధులు షబానా, యశోద ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులకు ఎల్లప్పుడూ అండగా ఉంటాం

### సిజిఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మహిళా రైతులకు ఘనంగా సన్మానం




గుమ్మడిదల (శుభోదయం న్యూస్) : సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డిజాతీయ రైతు దినోత్సవం ప్రతి సంవత్సరం డిసెంబర్ 23న జరుపుకుంటున్నాం రైతుల సంక్షేమం కోసం తన జీవితమంతా అంకితం చేసిన మాజీ ప్రధాని చౌదరి చరణ్ సింగ్ జయంతిగా ఈరోజు రైతు దినోత్సవం నిర్వహించుకుంటున్నాం. గుమ్మడిదల మండల కేంద్రంలో రైతు సంఘం వద్ద గ్రామ రైతు సంఘం ఏర్పాటు చేసిన రైతు దినోత్సవ కార్యక్రమంలో చిమ్ముల గోవర్ధన్ రెడ్డి పాల్గొని మహిళా రైతులను సిజిఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది.

## కార్పొరేట్ కు దీటుగా అంగన్వాడి కేంద్రాలు

### తరంగణి మేళాలో పాల్గొన్న ఎమ్మెల్యే జిఎంఆర్




పటాన్చెరు (శుభోదయం న్యూస్) : రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నడుస్తున్న అంగన్వాడి కేంద్రాలు పేద మధ్యతరగతి విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో విద్యారంగంలో మెలుకువలు నేర్పిస్తున్నాయని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఐసిడిఎస్ మరియు అజీజ్ ప్రేమ్ జీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో



అంగన్వాడి ఉపాధ్యాయుల కోసం పటాన్చెరు పట్టణంలోని అంగన్వాడి కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన పూర్వ ప్రాథమిక విద్య తరంగణి టీచర్స్ మేళాలో ఎమ్మెల్యే జిఎంఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ అంశాలపై ఏర్పాటు చేసిన నృత్య రూపకాలు, కథలు చెప్పడం, అక్షరాస్యత కృత్యాలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పూర్వ శిశు విద్యార్థులకు ప్రాథమిక విద్యను అందించడంతోపాటు గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం సేవలు అందించడంలో అంగన్వాడీలో కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. ప్రతి సంవత్సరం తరంగిణి కార్యక్రమం పేరుతో అంగన్వాడి ఉపాధ్యాయులకు నూతన విద్యా విధానం మేలుకోవాలని నేర్పించడంలో అజీజ్ ప్రేమ్ జీ ఫౌండేషన్ అందిస్తున్న సేవలు పట్ల ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు కార్పోరేటర్ మెట్టు కుమార్ యాదవ్, ఐసిడిఎస్ జిల్లా అధికారి లలిత కుమారి, సీడీపీవోలు జైరామ్ నాయక్, చంద్రకళ, సూపర్ వైజర్లు, అంగన్వాడి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎమ్మార్వో కార్యాలయం ముందు ఆందోళన



జిన్నారం (శుభోదయం న్యూస్) : సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం జిన్నారం ఎమ్మార్వో కార్యాలయం ముందు సోమవారం స్థానిక ప్రజలు అందోళన చేశారు.ఈ సందర్భంగా స్థానికులు



మాట్లాడుతూ మండల కేంద్రం శివారులోని శివాలయం భూములు అన్యాక్రాంతం అవుతున్నాయని అన్నారు శివాలయం భూములను వెంటనే సర్వే చేయించి కాపాడాలని డిమాండ్ చేశారు.మరియు ఎమ్మార్వో గారికి వినతి పత్రం అందించారు. సమస్యనుఎమ్మార్వో దృష్టికి తీసుకెళ్లిన స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలోప్రజలుస్థానిక నాయకులు పాల్గొన్నారు.

## నల్తూరు గ్రామాన్ని మున్సిపాలిటీలో కలపాలి

### కలెక్టర్కు విన్నవించిన జిన్నారం మండలం నల్తూరు గ్రామస్తులు





జిన్నారం (శుభోదయం న్యూస్): జిన్నారం మండలం నల్తూరు గ్రామాన్ని మున్సిపాలిటీ పరిధిలో కలపాలని ఆ గ్రామస్తులందరూ కలిసి జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని కలెక్టర్ కి వినతి పత్రాన్ని సమర్పించారు. కొందరు వ్యక్తులు మా గ్రామాన్ని మున్సిపాలిటీ పరిధిలో కోల్పోకుండా అధికారులను తప్పుదారి పట్టిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రకటించిన గ్రామాల్లో నల్తూరు గ్రామం కూడా ఉన్నదని , నల్తూరు గ్రామం గ్రామపంచాయతీ గానే ఉండాలని దురుద్దేశం తో అడ్డుకుంటున్నారని మా యొక్క నల్తూరు గ్రామాన్ని మున్సిపాలిటీలో కలిపి అభివృద్ధి వైపు నడపాలని సభ్యులు కోరామని, మరొకసారి జిల్లా కలెక్టర్ దృష్టికి మా సమస్య పరిష్కరించాలని నల్తూరు గ్రామస్తులు జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతికి నల్తూరు గ్రామస్తులు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

## రామగుండం మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ గారి ఆదేశాల మేరకు

### పాలకుర్తి గ్రామ మహిళ రైతు కూలీలతో కలసి

### వరి నాటు వేసి వ్యవసాయం గురించి అడిగి తెలుసుకున్నారు

### మక్కాన్ సింగ్ సేవ సమితి అధ్యక్షురాలు శ్రీమతి మనాలి ఠాకూర్



రామగుండం మండలం రిపోర్టర్- తిరుపతి, (శుభోదయం న్యూస్) : పాలకుర్తి మండలంలోని పాలకుర్తి గ్రామంలోవ్యవసాయ పనులు ప్రారంభం అవుతున్న తరుణంలో పాలకుర్తి గ్రామ వ్యవసాయ కూలీలతో కలిసి వరి నాటు వేస్తూ వ్యవసాయం గురించి వారిని అడిగి తెలుసుకుంటూ , ఈ పంట కాలంలో



వరి దిగుబడి అత్యధికంగా వచ్చేలా కష్టపడి వరి దిగుబడి తీసుకుని రావాలని ఆ వ్యవసాయ రైతులకు సూచనలు చేశారు.ఈ యసంగి పంట లో కూడా రైతులు పండించిన సన్నాలకు బొనుస్ ఈ ప్రభుత్వం ఇవ్వనుంది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాలకుర్తి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, వ్యవసాయ కూలీలు పాల్గొన్నారు.

## క్రైస్తవ సంక్షేమానికి టిడిపి కట్టుబడి ఉంది! సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న మంత్రి స్వామి



టంగుటూరు మండల రిపోర్టర్ :- వెంకటేశ్వర్లు టీ (శుభోదయం న్యూస్) :- క్రైస్తవ సంక్షేమానికి టిడిపి కట్టుబడి ఉందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొనడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవాళి కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మహనీయులు ఏసుక్రీస్తు ప్రభువు అన్నారు. క్రీస్తు బోధనలు ఆచరిస్తే సమాజంలో అశాంతి అల్లర్లకు తావుండదని ఆయన తన అభిప్రాయాన్ని వ్యక్తం చేయడం జరిగింది. క్రిస్మస్ పర్వదినం సందర్భంగా మంత్రి స్వామి క్రైస్తవ సోదర సోదరీమణులకు ప్రత్యేకంగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సెమీ క్రిస్మస్ వేడుకల్లో జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ శ్రీమతి ఏ తమిమ్ అన్సరియా నగర కార్పొరేటర్ గంగాడ సుజాత తదితర ప్రముఖులు నగర ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## బీఆర్ అంబేద్కర్ గారిని అవమానపరిచిన కేంద్ర మంత్రి అమిత్‌షాను వెంటనే బర్తరఫ్ చేయాలి

పెద్దపల్లి జిల్లా అడిషనల్ కలెక్టర్ కు వినతిపత్రం



గోదావరిఖని టౌన్ రిపోర్టర్ - సురేష్,(శుభోదయం న్యూస్) : కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా పార్లమెంట్ సమావేశాల్లో రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గారిని అవమానపర్చడం జరిగింది. అంబేద్కర్ పేరు జపించడం కంటే రాముని పేరు జపిస్తే పుణ్యం వస్తుందని భారత రత్నను అవమానపర్చడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాము.ఈ వ్యాఖ్యలను ఖండిస్తూ గోదావరిఖని పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టి బాబాసాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు



లు అర్పించడం జరిగింది ఇ యోక్క కార్యక్రమం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ యొక్క కార్యక్రమానికి నగర మేయర్ బంగి అనిల్ కుమార్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి హాజరై మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత, దళిత, బడుగు వర్గాల ఆశాజ్యోతి, దళితులు ఆరాధ్యంగా భావిస్తున్న అంబేద్కర్ గారిని గౌరవ కేంద్ర మంత్రి హోదాలో నిండు పార్లమెంట్ సభలో అమిత్‌షా గారుఅవమానపర్చడం అంటే భారత జాతి మొత్తాన్ని అవమానించడమే. ఈ వాఖ్యలతో అమిత్‌షా గారు కేంద్ర మంత్రి పదవికి అనర్హుడిగా భావిస్తున్నాము. కావున వెంటనే అనర్హుడైన అమిత్‌షా గారిని కేంద్ర మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేసి అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకుని భారత జాతి గౌరవాన్ని కాపాడగలరని సవినయముగాకోరుతున్నాము. అని తెలియ చేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కాల్వలింగస్వామి, కొలిపాక సుజాత మల్లయ్య,పాత పెల్లి ఎల్లయ్య, ముస్తఫా, తిరుపతి,బొమ్మక రాజేష్, గట్ల రమేష్, కొప్పుల శంకర్, సింహాచలం, చుక్కల శ్రీనివాస్, దాసరి సాంబమూర్తి, గడ్డం శ్రీనివాస్, బాబు మియా, కుంట సది,అల్లి శంకర్, దొంతుల కిరణ్, పవన్, సర్వేశ్, తేజ తోపాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిరు వ్యాపారస్తులని కలిసి వారి బాగోగులు తెలుసుకున్న రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ గారి సతీమణి మనాలి ఠాకూర్




రామగుండం మండలం రిపోర్టర్-తిరుపతి,(శుభోదయం న్యూస్)స్థానిక గోదావరిఖని ప్రధాన చౌరస్తా,శివాజినగర్, లక్ష్మీనగర్,లోని చిరువ్యాపారస్తులను కలుస్తూ వారి బాగోగులు తెలుసుకుంటూ వారికి ఇబ్బంది లేకుండా ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ గారు నూతన భవన సముదాయాన్ని ఏర్పాటు చేయనున్నారు చిరు వ్యాపారస్తులు ఎలాంటి ఇబ్బంది పడకుండా మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ అత్యాధునిక నూతన భవన సముదాయాన్ని ఏర్పాటు చేయనున్నారని చెప్పారు.

## బోనాల ఉత్సవాలలో పాల్గొన్న మార్కెట్ కమిటీ చైర్మన్, మాజీ మున్సిపల్ చైర్మన్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి (శుభోదయం న్యూస్ ):- ఎల్లారెడ్డి మండలంలోని అన్నసాగర్ గ్రామంలో శ్రీ బోరంచ పోచమ్మ అమ్మవారికి నూతనంగా గుడి నిర్మించిన సందర్భంగా ఆదివారం రోజున శ్రీ బోరంచ పోచమ్మ అమ్మవారికి బోనాల ఉత్సవాలు ఆటపాటలతో, భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు .ఈ ఉత్సవాలలో మార్కెట్ కమిటీ చైర్మన్ రజితవెంకట్రాంరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ పాల్గొని పంటలు బాగా పండాలని, ప్రజలంతా సుఖసంతోషాలతో వర్ధిల్లాలని శ్రీ బోరంచ పోచమ్మ అమ్మవారికి మొక్కుకున్నారు.వీరితో పాటు ఎల్లారెడ్డి మండల యూత్ ఉపాధ్యక్షులు కిరణ్, మాజీ జడ్పీటీసీ సామెల్, గ్రామ అధ్యక్షులు కృష్ణారెడ్డి, మాజీ ఎంపీటీసీ గురుప్రతాప్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నాగం శంకరయ్య, అశోక్ రెడ్డి, కాశీరామ్, గ్రామ యూత్ అధ్యక్షులు మహ్మద్ నజీర్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రామ గౌడ్, ఉపాధ్యక్షులు మహేష్, భీమయ్య, కాశీరామ్ , మల్లయ్య, వెంకటరమణ, బలరాం, హైమద్ పాష, రజాక్, కాసిం, హైమద్, జమల్, జానీయా, కాసిం, గౌస్, సాయగౌడ్, రాజశేఖర్, గణేష్, వడ్ల రమణ, బుడిగేల రవీందర్, రాజిరెడ్డి, మొగులగౌడ్, చెన్నపు మహేందర్, రాజులు, గంగి రవి, గంగారాం, సతీష్, నిరంజన్ రెడ్డి, కిషన్, కమ్మరి సాయిలు, అరుణ్ రెడ్డి, అకలంకేశ్వర్ రెడ్డి తదితరులున్నారు.

## వివాహా వేడుకలో పాల్గొన్న మార్కెట్ కమిటీ చైర్మన్, మాజీ మున్సిపల్ చైర్మన్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి (శుభోదయం న్యూస్ ):- గాంధారి మండలంలోని గండివేట్ గ్రామానికి చెందిన గడ్డం కిష్టగౌడ్ గారి కుమారుడు అనిల్ గౌడ్ వివాహం ఎల్లారెడ్డి మండల కేంద్రంలోని ముత్యపు రాఘవుల ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలో మార్కెట్ కమిటీ చైర్మన్ రజితవెంకట్రాంరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.వీరితో పాటు మాజీ జడ్పీటీసీ సామెల్, తిమ్మారెడ్డి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి తదితరులున్నారు.


## క్రిస్టమస్ వేడుకల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి (శుభోదయం న్యూస్ ):- ఎల్లారెడ్డి జీవదాన్ పాఠశాల వారి ఆహ్వానం మేరకు సోమవారం ఎల్లారెడ్డి జీవదాన్ పాఠశాలలో క్రిస్టమస్ సంబరాలలో పాల్గొన్న లిఎల్లారెడ్డి మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్, ఎల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా మరియు కౌన్సిలర్ నీలకంఠం మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఏడుపాయల అభివృద్ధి కై..వినతిపత్రం అందజేత



పాపన్నపేట, మండల రిపోర్టర్ రవి, (శుభోదయం న్యూస్):మెదక్ జిల్లా ఏడుపాయల దేవస్థానానికి డిసెంబర్ 25 న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనను పురస్కరించుకొని కొన్ని సూచనలతో పాపన్నపేట మండలం భారతీయ జనతా పార్టీ నాయకులు సోమవారం మీడియా సమావేశంలో పలు సూచనలను చేస్తూ ఏడుపాయల ఎండోమెంట్ ఈవో గారికి మెమోరాండం ఇవ్వడం జరిగింది.ఇప్పటివరకు ఏడుపాయల చరిత్రలో ఇంత మంది పాలకులు మారినా గాని ఏ ఒక్క ముఖ్యమంత్రి కూడా వనదుర్గమాతను సందర్శించిన పాపాన పోలేదు ఇప్పటికైనా రేవంత్ రెడ్డి గారు అమ్మవారిని సందర్శించుకోవడం బిజెపి నాయకులందరూ కూడా



స్వాగతించారు.అదేవిధంగా ఏడుపాయలకు దేశవ్యాప్తంగా ఎంతో పేరు ప్రఖ్యాతులు ఉండడమే గాక భక్తుల పాలిట కొంగుబంగారంగా అమ్మవారు విరాజిల్లుతుంది.అలాంటి అమ్మవారి దగ్గర కనీస సౌకర్యాలు కూడా లేక అభివృద్ధికి ఆమడ దూరంలో ఉండడం విచారించదగ్గ విషయం.ఇప్పటికైనా ముఖ్యమంత్రి గారి రాకను పురస్కరించుకొని స్థానిక కాంగ్రెస్ నాయకులు అదేవిధంగా ఎండోమెంట్ ఆఫీసర్లు అభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదనలు పెట్టాల్సిందిగా అందుకుగాను భారతీయ జనతా పార్టీ పాపన్నపేట మండల నాయకుల ఆధ్వర్యంలో కొన్ని సూచనలు డిమాండ్లు వారి ముందు చడం జరిగింది ముందుగా డార్మెటరీల నిర్మాణం,ప్రతి సంవత్సరం భక్తులు నీళ్లలో మునిగి దుర్మరణం పాలు కాకుండా చెక్ డాం నుండి ప్రాజెక్టు వరకు కాలువకు ఇరువైపులా ఇనుప గ్రిల్స్ నిర్మాణం,నిత్య పారిశుధ్య నిర్వహణ,ఆర్వో ప్లాంట్ల ద్వారా ఏడుపాయల వ్యాప్తంగా మంచినీటి సరఫరా,శాశ్వత స్నాన ఘట్టాలు,భక్తులు బట్టలు మార్చుకునే గదులు,అసంపూర్తిగా ఉన్నటువంటి నిర్మాణాలను పూర్తి చేయడం,నిత్య పారిశుధ్య నిర్వహణ,శాశ్వత మరుగుదొడ్ల నిర్మాణం,శానిటరీ నిర్వహణ,కబేలాలో భక్తుల నుండి అధికంగా డబ్బులు వసూలు చేయకుండా నియంత్రణ నామమాత్రపు చార్జీలతో నిర్వహణ,హలాల్ పై నిషేధం,కళ్యాణ కట్టకు బ్రిడ్జి నిర్మాణం,పార్కింగ్ సౌకర్యం ఏర్పాటు,ఉచిత బస్సు సౌకర్యం,ఇక్కడ పనిచేస్తున్న సిబ్బంది మరియు అర్చకులకు శాశ్వత ప్రాతిపదికన ఉద్యోగ భద్రత ఏర్పాటు,సరైన వేతనం, ఏడుపాయలకు ప్రత్యేక నిధిని వెచ్చించి అభివృద్ధి పనులు మరియు ఏడుపాయలకు వచ్చే నిధుల వినియోగం,ఖర్చుకు సంబంధించిన వివరాలను పారదర్శకంగా ఆడిటింగ్ చేయించడం అది ఆర్టిఏ ద్వారా ప్రజలకు అందుబాటులో ఉంచడం,తదితర అంశాలను సూచిస్తూ భారతీయ జనతా పార్టీ నాయకులు స్థానిక నేతలకు స్థానిక ఎమ్మెల్యే గారికి ఎండోమెంట్ అధికారులకు మెమోరాండం విజ్ఞాపన పత్రాన్ని అందజేయడం జరిగింది.ఈకార్యక్రమంలో బిజెపి పాపన్నపేట మండల మాజీ అధ్యక్షుడు వడ్ల సంతోష్ చారి,పార్టీ నాయకులు బొక్కల భాగేష్,వడ్లభాగేష్,గౌస్ పాషా,లక్ష్మణ్ రావు,శ్రీధర్ రావు,రాంచందర్,జగదీష్,రాజు,యాదగిరి,జైపాల్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## ప్రసాదంపాడు శివాలయంలో భవాని దీక్షల మీరుముళ్ళు



విజయవాడ (శుభోదయం న్యూస్) : సోమవారం నాడు ప్రసాదంపాడు గ్రామంలో జామాయిల్ తోట లో వేయించి ఉన్న శివాలయంలో అనేకమంది భక్తులు భవాని మాల వీరమణ కార్యక్రమంలో విరుముళ్ళు కట్టుకున్నారు. దాని సందర్భంగా శివాలయంలో కనకదుర్గ అమ్మవారి విగ్రహం పెట్టి అలంకరించి ప్రత్యేకంగా అలంకరించి అమ్మవారి సన్నిధిలో లోవ కుమార్ పూజారి సమక్షంలో వీరుముడులు కట్టించుకున్నారు. శివాలయం దగ్గర అనేకమంది భవానీలు జై దుర్గా.. జై భవాని . జై భవాని అను నామము స్మరించుకుంటూ ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేశారు. ఈ కార్యక్రమంలో భవానీలు, భవానీలకు సంబంధించిన మాతలు పిల్లలు చుట్టాలు పాల్గొన్నారు.

## ప్రసాదంపాడు శివాలయంలో భవాని దీక్షల



మీరుముళ్ళు(శుభోదయం న్యూస్)విజయవాడ సోమవారం నాడు ప్రసాదంపాడు గ్రామంలో జామాయిల్ తోట లో వేయించి ఉన్న శివాలయంలో అనేకమంది భక్తులు భవాని మాల వీరమణ కార్యక్రమంలో విరుముళ్ళ కట్టుకున్నారు. దాని సందర్భంగా శివాలయంలో కనకదుర్గ అమ్మవారి విగ్రహం పెట్టి అలంకరించి ప్రత్యేకంగా అలంకరించి అమ్మవారి సన్నిధిలో లోవ కుమార్ పూజారి సమక్షంలో వీరుముడులు కట్టించుకున్నారు. శివాలయం దగ్గర అనేకమంది భవానీలు జై దుర్గా.. జై భవాని . జై భవాని అను నామము స్మరించుకుంటూ ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేశారు. ఈ కార్యక్రమంలో భవానీలు, భవానీలకు సంబంధించిన మాతలు పిల్లలు చుట్టాలు పాల్గొన్నారు.

## క్రైస్తవ పాస్టర్లకు క్రిస్మస్ దుస్తులు పంపిణీ




రెంటచింతల, మండల రిపోర్టర్ - శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్) : మండల పరిధిలోని వివిధ క్రీస్తు దేవాలయాలు, మందిరాల పాస్టర్లకు, సంఘ కాపరులు 100 మందికి స్వీయ ఖర్చులతో క్రిస్మస్ కానుకగా నియోజకవర్గం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మా రెడ్డి స్థానిక తెలుగుదేశం నేతల ఆధ్వర్యంలో దుస్తులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంతా సుఖశాంతులతో సంతోషంగా గడపాలన్నదే అన్ని పండుగల పరమార్థం అన్నారు. సమాజంలో శాంతిని పెంపొందించి, అందరికీ ప్రేమను పంచేందుకు జన్మించిన దైవ కుమారుడు యేసుక్రీస్తు జననం స్ఫూర్తిదాయకమని, మానవాళి క్రీస్తు మార్గంలో నడవాలని ఆకాంక్షించారు. సమాజంలోని అన్ని వర్గాలు పండుగలను సంతోషంగా నిర్వహించుకోవాలని ప్రభుత్వం భావిస్తోందన్నారు. ప్రతి ఒక్కరూ పండుగలను ఆనందంగా నిర్వహించుకోవాలన్న ఉద్దేశంతో దుస్తులు అందజేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. అన్ని వర్గాలకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. కార్యక్రమంలో పాస్టర్ ఐజాక్ , వసంతపురం నాగేశ్వరరావు, టీడీపీ మండల అధ్యక్షుడు చపారపు అబ్బిరెడ్డి గొంటు సుమంత్ రెడ్డి, మూలి రాజారెడ్డి, బోడపాటి రామకృష్ణ, మామిడి రవి, దానయ్య, జ్ఞానయ్య తదితర టీడీపీ నేతలు పాల్గొన్నారు.

## పంచాయితీల అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం : ప్రత్తిపాటి పుల్లారావు



చిలకలూరిపేట, పాలపర్తి శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్) : సాతులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం నూతన ల్యాబ్ ను మాజీ మంత్రి, శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు , నరసరావుపేట ఎంఎల్ఏ చదలవాడ అరవింద్ బాబు ప్రారంభించారు. అనంతరం పాఠశాల ఆవరణ నందు విజయవాడ లో చంద్ర సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంప్ ను ప్రారంభించి రోగులకు ఉచితంగా మందులను అందజేశారు. అనంతరం సాతులురు విలేజ్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశంలో పాల్గొని విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ, సాతులూరు గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు, ల్యాబ్, సైకిల్ స్టాండ్ ప్రారంభించడం శుభపరిణామమని,ఈ విలేజ్ డెవలప్మెంట్ కమిటీ ఆధ్వర్యంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు.పారిశ్రామికవేత్త అయిన బుచ్చారావు ఇటీవల ముఖ్యమంత్రి సహాయ నిధికి 60 లక్షలు సాయం అందించారని, వైద్య శిబిరం ఏర్పాటు చేయడంతో పాటు నిత్యం పేదలకు వైద్యం అందించే డాక్టర్ శరత్ చంద్ర, ఎటువంటి క్లిష్టతరమైన కేసులనైనా అలవోకగా వాదించే హైకోర్టు న్యాయవాది నర్రా వాసు వంటి పలువురు వారి , వారి రంగాలలో ఉన్నత స్థాయిలో ఉన్నారని, ఇప్పటికే వీరు పలు సహాయ కార్యక్రమాలు వీరి ఆధ్వర్యంలో జరిగాయని ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. అలాగే గ్రామానికీ చెందిన రాధా, సింగయ్య ,మల్లికార్జున రావు వంటి ప్రముఖులు అందరూ ఈ గ్రామ అభివృద్ధి కమిటీ ద్వారా మరిన్ని సేవలు గ్రామానికి అందించాలని తెలిపారు. అలాగే నాకు అరవింద బాబు, అరవింద బాబు కు నేను అన్నట్లు ఈ రెండు నియోజకవర్గాల అభివృద్ధికి పరస్పర సహకారం మా ఇద్దరి మధ్య ఉంటుందని తెలియజేయడం జరిగింది.నరసరావుపేటకు కోటప్ప కొండ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా ఉంటే, చిలకలూరిపేటకు కొండవీడు కోట చారిత్రక, ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేందుతున్నదని తెలిపారు. రాష్ట్ర రాజధాని అమరావతికీ అత్యంత సమీపంలో ఉన్న చారిత్రక,ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రం కొండవీడు కోట అని, దీని అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందని ఆశిస్తున్నట్లు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. అలాగే భిన్న రంగాలలో విభిన్న మనస్తత్వాలు కలిగిన పలువురు ప్రముఖులందరినీ కలిపిగ్రామ అభివృద్ధి కమిటీ అనే ఒక వేదిక మీదకు తెచ్చిన మండల పార్టీ అధ్యక్షుడు బండారుపల్లి సత్యనారాయణను ప్రత్యేకంగా అభినందించారు.

## సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు..



చిలకలూరిపేట, పాలపర్తి శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్): డిజిటల్ చెల్లింపులు వ్యవస్థ, నగదులావాదేవుల గురించి అందరూ తెలుసుకోవాలని,వాటి గురించి ఆచరించాలని యూనియన్ బ్యాంక్ పండరీపురం బ్రాంచ్ మేనేజర్ రోహిత్ సిన్హా అన్నారు. సోమవారంస్థానిక పెన్షనర్స్ అసోసియేషన్ హాలునందు జరిగిన రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిపాజిటర్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్నెస్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ వర్క్ షాపు సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ ఆధ్వర్యంలో ప్రాజెక్టు డైరెక్టర్ వి. ఆంజనేయులు, ప్రాజెక్టు మేనేజర్ వి. అశోక్ కుమార్ పర్యవేక్షణలో నిర్వహించారు. అతిథులుగా సూపర్నెంట్ ఆఫ్ పోస్టల్ శాఖ వెంకటస్వామి, విశ్రాంత జిల్లా విద్యాశాఖ అధికారి జాషువా, విశ్రాంత మండల విద్యాశాఖ అధికారి కందిమళ్ల మురళీధర్ లు పాల్గొనిప్రసంగించారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా బ్యాంకింగ్ పోర్టల్ లో చేర్చబడాలి. ఆర్థిక అక్షరాస్యత కలిగి ఉండాలని తెలిపారు.అదేవిధంగావర్క్ షాప్ లో రిసోర్స్ పర్సన్లు బాబురావు, నరసింహ నాయక్,రవిరాజు, పృథ్వీరాజు లు మాట్లాడుతూడిపాజిటర్ల అభద్రత తొలగింపు బ్యాంకు వైపు మొదటి అడుగు డిపాజిట్లు, డిపాజిట్ ఖాతాల గురించి బ్యాంకు ఖాతా తెరవడం లావాదేవుని నిర్వహించడం, బ్యాంకు సంబంధిత ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థపై మొదలగు విషయాల పై అవగాహన కల్పించారు.

# ప్రసాదంపాడు శివాలయంలో భవాని దీక్షల మీరుముళ్ళు





విజయవాడ (శుభోదయం న్యూస్) : సోమవారం నాడు ప్రసాదంపాడు గ్రామంలో జామాయిల్ తోటలో వేయించి ఉన్న శివాలయంలో అనేకమంది భక్తులు భవాని మాల వీరమణ కార్యక్రమంలో విరుముళ్ళు కట్టుకున్నారు. దాని సందర్భంగా శివాలయంలో కనకదుర్గ అమ్మవారి విగ్రహం పెట్టి అలంకరించి ప్రత్యేకంగా అలంకరించి అమ్మవారి సన్నిధిలో లోవ కుమార్ పూజారి సమక్షంలో వీరుముడులు కట్టించుకున్నారు. శివాలయం దగ్గర అనేకమంది భవానీలు జై దుర్గా.. జై భవాని . జై భవాని అను నామము స్మరించుకుంటూ ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేశారు. ఈ కార్యక్రమంలో భవానీలు, భవానీలకు సంబంధించిన మాతలు పిల్లలు చుట్టాలు పాల్గొన్నారు.

# విద్యాఉపకరణాలుబహుకరించిన రామిశెట్టిచారిటబుల్ ట్రస్ట్



బిట్రగుంట (శుభోదయం న్యూస్) : మండలప్రజాపరిషత్ ప్రాథమిక పాఠశాలకొండబిట్రగుంటలోసోమవారం రామిశెట్టిసుబ్బారావుచారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలోవిద్యార్థులకు విద్యాఉపకరణాలు,బోజనంపళ్లాలు, పాఠశాలకుమెగామైకు బహుకరించారు. ఈసందర్భంగా ఏర్పాటుచేసినసమావేశములోపాల్గొన్నమండలవిద్యాశాఖ అధికారులు పి. నరసింహారావు,యం.జయమ్మ దాతల సహాయముతోపాఠశాలనుఉన్నత స్థాయికితీసుకువెళ్తున్న ప్రసాదరావునుఅభినందించారు. ట్రస్ట్




చైర్మన్ రామిశెట్టిసుబ్బారావు మాట్లాడుతూతనఆదాయంలో కొంతభాగం విద్యాభివృద్ధికిఖర్చు చేస్తున్నానని, సొంతలాభముకొంతవ ానుకొనిపొరుగువారికితోడుపడుతుతృప్తిచెందుతున్నానని, భవిష్యత్తులోమండలంలోఅనేక మంచికార్యక్రమాలుచేపడుతామని తెలియజేశారు. పైకార్యక్రమంలో ట్రస్టుకన్వీనర్ మెతుకురాజేశ్వరి, విద్యాకమిటీచైర్మన్, వైస్ చేర్మన్ డి. మధు, యు. కౌసల్య సహోపాధ్యాయిని దేగా. విజిత మహాజనసైన్యంజాయింట్ సెక్రటరీ కె శ్రీకాంత్, విద్యార్థుల తల్లిదండ్రులుతదితరులు పాల్గొన్నారు.

# సెంట్రల్ తెలుగుబాప్టిస్ట్ చర్చ్ 3వవార్షికోత్సవం



బిట్రగుంట (శుభోదయం న్యూస్) : : బోగోలుమేజరుపంచాయితీ బేతనిపేటలోని ది సెంట్రల్ తెలుగు బాప్టిస్ట్ చర్చ్ 43 వవార్షికోత్సవంసోమవారం ఘనంగానిర్వహించడంజరిగింది. కార్యక్రమంలో నెల్లూరుకుచెందిన టి. రత్నంముఖ్యఉపన్యాసకునిగావ్యవహరించారు. ఆలయ ప్రాంగణంలోనిర్మించిన బాప్తీస్మంఇచ్చేనీటితొట్టె, అదనపుగదులను ప్రారంభించారు. అనంతరంపేదలకు నూతనవస్త్రాలు, అన్నదాన వితరణచేశారు. పైకార్యక్రమంలో బోగోలుమండల ఏపిఎం బచ్చు నవీన్, సంఘకాపరి ఏ ఎస్ జోసఫ్, స్టాండింగ్కమిటీసభ్యులు, సంఘ స్త్రీలు, సండేస్కూలుపిల్లలు తదితరులుపాల్గొన్నారు.

# కోడిపందెం స్థావరాలపైమెరుపుదాడి



దగదర్తి: (శుభోదయం న్యూస్) : తురుమెళ్ళఅటవీప్రాంతంలోసోమవారం కోడిపందెంస్థావరాలపై మెరుపుదాడిచేసి ఇద్దరువ్యక్తులను అదుపులోకితీసుకుని వారివద్ద నుంచిరెండుకోళ్లను, 1410 రూపాయలనగదు,మూడు మోటార్ బైకులనుస్వాధీనంచేసుకున్నట్లుదగదర్తి యస్ఐ జంపానిప్రసాద్ తెలిపాడు. తనకుఅందిన విశ్వసనీయసమాచారంమేరకు తనసిబ్బందితోదాడులునిర్వహించామని,దగదర్తి మండలపరిధిలో ఎవరైనాకోడిపందాలు, పేకాట, గంజాయివంటిఅసాంఘిక కార్యక్రమాలకుపాల్పడిన, చట్టవ్యతిరేకకార్యక్రమాలునిర్వహించినా వారిపైపోలీసువారుకఠినచర్యలు తీసుకుంటామనిహెచ్చరించాడు. గుర్తుతెలియనివాహనాలు, అపరిచితవ్యక్తుల సంచారం లాంట ి సమాచారం పోలీసులకుఅ ందించిసహకరించాలనికోరారు.

# కనిగిరి ఏఎంసీ చైర్మన్ యారవను కలిసిన టిడిపి నాయకులు



ప్రకాశం జిల్లా బ్యూరో - చంద్ర (శుభోదయం న్యూస్): పామూరు మండలం చిలకపాడుకు చెందిన టిడిపి సీనియర్ నాయకులు బండారు చెన్నయ్య, రాయుడు, ప్రసాద్ లు కనిగిరి ఏఎంసి చైర్మన్ యారవ శ్రీనివాసులను మర్యాదపూర్వకంగా కలిశారు. యారవతో వారు పలు విషయాలను చర్చించారు.

# డాక్టర్ ఉగ్రను మర్యాదపూర్వకంగా కలిసిన ఉప్పుగుండ్ల సురేష్



ప్రకాశం జిల్లా బ్యూరో- చంద్ర (శుభోదయం న్యూస్): మోపాడు రిజర్వాయర్ సూపర్ చైర్మన్ వైస్ చైర్మన్ లను సన్మానించడానికి మోపాడు వచ్చిన కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ప్రకాశం జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఉప్పు గుండ్ల సురేష్. ఈ సందర్భంగా వారి ఇరువురు మధ్య కొన్ని సరదా సంభాషణలు జరిగినవి.

# సూపర్ చైర్మన్, వైస్ చైర్మన్ లను అభినందించిన డాక్టర్ ఉగ్ర




ప్రకాశం జిల్లా బ్యూరో- చంద్ర (శుభోదయం న్యూస్): మోపాడు రిజర్వాయర్ సూపర్ చైర్మన్ గా ఎన్నికైన చుంచు కొండయ్య, సూపర్ వైస్ చైర్మన్ గా ఎన్నికైన మొరబోయిన నరసింహారావు లను అభినందించి శుభాకాంక్షలు తెలిపిన కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు శ్రేయస్సు లక్ష్యంగా చైర్మన్లు, డైరెక్టర్లు పనిచేయాలని సూచించారు. కూటమి ప్రభుత్వ అభివృద్ధి



మంత్రం అన్ని వ్యవస్థల్లో కనిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ యారవ శ్రీనివాసులు, పామూరు మండల టిడిపి అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, తడికమల్ల సుబ్బారావు,బిల్డర్ పువ్వాడి వెంకటేశ్వర్లు, ఉప్పుగుండ్ల సురేష్, షేక్ ఖాజా రహమతుల్లా, వాయినేని రాఘవ, పిడుగు శ్రీనివాసులు పలువురు గ్రామస్తులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# దేవకి వారి వివాహ వేడుకల్లో పాల్గొన్న బైరెడ్డి, దారపనేని





ప్రకాశం జిల్లా బ్యూరో- చంద్ర (శుభోదయం న్యూస్): కనిగిరి నియోజకవర్గం కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ చిన్ననాటి మిత్రులు భాగ్యలక్ష్మి మెడికల్ అండ్ ఫ్యాన్సీ ప్రోప్రయిటర్ దేవకి ఆంజనేయులు, శ్రీమతి లక్ష్మి కుమారి దంపతుల కుమారుడు వెంకట శివ భరత్, బాపట్ల జిల్లా మేదరమెట్ల గ్రామ వాస్తవ్యులు తవ్వా శ్రీనివాసరావు, శ్రీమతి శైలజ కుమారి దంపతుల కుమార్తె తేజస్విని ల వివాహ వేడుకలు పామూరు పట్టణంలోని శ్రీ సత్యనారాయణ స్వామి దేవస్థానంలో ఆదివారం రాత్రి అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వివాహ వేడుకల్లో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి పాల్గొని వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. చిన్ననాటి చిరకాల మిత్రులు దారపనేని చంద్రశేఖర్, దేవకి ఆంజనేయుల స్నేహబంధంతో కళ్యాణ వేదిక కళకళలాడింది. ఈ వివాహ వేడుకల్లో అద్దంకి ఆద్య వైద్యశాల ప్రముఖ వైద్యులు పొన్నం కిరణ్, విజయవాడ కీర్తి ఫైనాన్స్ అధినేత ఏలూరి విజయ చంద్రబాబు, తిరి వీధి రమణయ్య, పామూరు మాజీ సర్పంచ్ డివి మనోహర్ ప్రసాద్ దంపతులు, కనిగిరి మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ దర్శి రాము దంపతులు, దర్శి కృష్ణ, రమేష్, మహి, డాక్టర్ గోపీనాథ్, దర్శి వారి కుటుంబ సభ్యులు, దేవకీ వారి కుటుంబ సభ్యులు, తవ్వా వారి కుటుంబ సభ్యులు, పెండ్యాల వారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు శ్రేయోభిలాషులు భారీ సంఖ్యలో పాల్గొని వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు.

# గార్ల పేట జిల్లా పరిషత్ పాఠశాలలోజాతీయ గణిత దినోత్సవం



కనిగిరి రిపోర్టర్ జి ప్రసాదు (శుభోదయం న్యూస్): గార్లపేటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా జరిపారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ తోగుట్ల బిక్షాలు ఆధ్వర్యంలో ఉపాధ్యాయులందరూ శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలలతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గణిత ఉపాధ్యాయుడు శ్రీరామ్ మురళి శ్రీనివాస రామానుజన్ గణిత శాస్త్రానికి చేసిన సేవలను, గణిత శాస్త్రంలో ఆయన ఆవిష్కరించిన సిద్ధాంతాలను, సూత్రాలను, మరియు రామానుజన్ సంఖ్య అయినా 1729 యొక్క ప్రాముఖ్యతను గురించి విద్యార్థులకు విపులంగా వివరించారు. తదనంతరం 3 నుంచి 10వ తరగతి వరకు గణితములో సెమిస్టర్ వన్ పరీక్షలో ప్రధమ, ద్వితీయ ,తృతీయ స్థానాలు పొందిన విద్యార్థులకి శ్రీనివాస రామానుజన్ జీవిత జీవిత చరిత్ర మీద జరిగిన వ్యాసరచన మరియు వకృత్వ, క్విజ్ పోటీలు నిర్వహించారు ఈ సందర్భంగా పాల్గొన్న విద్యార్థిని విద్యార్థు లందరికీ బహుమతులం దచేశారు. ఈ కార్యక్రమంలో స్వర్ణ శ్రీ, రమాదేవి, రమేషు,గౌస్ బాషా,రవి మొదల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కోండ్రు ఇస్సాకు మృతదేహానికి నివాళులర్పించిన కనిగిరి వైసిపి ఇంచార్జి దద్దాల

కనిగిరి రిపోర్టర్ జి. ప్రసాద్ రావు (శుభోదయం న్యూస్): పిసీపల్లి మండలం వైసీపీ మాజీ జడ్పీటీసీ కోండ్రు రాణేమ్మ గారి భర్త కోండ్రు ఇస్సాకు అకాల మరణం విషయం తెలుసుకొని సోమవారం ఉదయం వారి మృతదేహాన్ని సందర్శించి కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ ని ఈ లర్పించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి మనో ధైర్యంగా ఉండాలన్నారు.ఈ సందర్భంగా ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు గోపవరపు బోర్రారెడ్డి,పోలు జయరామిరెడ్డి,ఎంపీటీసీ భూమిరెడ్డి కొండారెడ్డి,ఎంపీటీసీ గుంటగాని భాస్కర్,మూలే రాజశేఖర్ రెడ్డి,లింగాలదిన్నె నరసింహారెడ్డి,నరాల కొండారెడ్డి, మాజీ సర్పంచ్ శీలం సుదర్శన్,మేకల మాల్యాద్రి,సర్పంచ్ పరిమి వెంకట్రావు,సర్పంచ్ బాలసాని మోహన్,ఎర్రంరెడ్డి మోహన్ రెడ్డి, నడికోట్టి వెంకటరెడ్డి,పులి వెంకటేశ్వర రెడ్డి,వెలిగండ్ల మండలం నాయకులు పల్నాటి భాస్కర్ రెడ్డి సర్పంచ్ సైకం స్వర్ణ ఏడుకొండలు రెడ్డి, హనుమంతుని పాడు మండలం నాయకులు గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి, మాజీ సర్పంచ్ గోబ్బిళ్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం గురు పురస్కారం అందుకున్న గుండ్రా మనోజ్ కుమార్

**ఉమ్మడి నెల్లూరు ప్రకాశం జిల్లాలో ఈ పురస్కారం అందుకున్న ఏకైక వ్యక్తి గుండ్రా**




ప్రకాశం జిల్లా బ్యూరో- చంద్ర (శుభోదయం న్యూస్): రీఛార్జబుల్ బ్యాటరీ ఆవిష్కర్తడాక్టర్ చివుకుల హనుమంతరావు ఛారిటబుల్ ట్రస్టు మరియు సుగుణ సైన్సు అకాడమి వారు ప్రతిష్టాత్మకంగా వివిధ రంగాలలో ఉత్తమ సేవలు అందించే వారికిచ్చే రాష్ట్రస్థాయి "డాక్టర్ ఎ.పి.జె. అబ్దుల్ కలాం గురు పురస్కారం" గణిత ఉపాధ్యాయుడు గుండ్రా మనోజ్ కుమార్ కు లభించింది. శ్రీ ఎ.వి.యన్.యస్.ప్రసాద్(రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత-2016) గారి గౌరవ అధ్యక్షతన 14వ రాష్ట్ర స్థాయి అబ్దుల్ కలాం పురస్కార కార్యక్రమాన్ని ఆదివారం గుంటూరు లోని సుధర్మ ఆడిటోరియం, హిందూ ఇంజనీరింగ్ కాలేజిలో నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు ఉపాధ్యాయులు వేలసంఖ్యలో ఈ అవార్డుకు దరఖాస్తు చేసుకోగా కేవలం 22 మంది మాత్రమే ఎన్నికైనారు. వారిలో మనోజ్ కుమార్ ఒకడిగా ఉండడం గర్వించదగ్గ విషయం. ఈ అవార్డు దక్కడం పట్ల మనోజ్ కుమార్ తన సంతోషాన్ని వ్యక్తం చేస్తూ " ఇంత ప్రతిష్టాత్మక అవార్డు పొందడం చాలా ఆనందంగా ఉంది. ఈ అవార్డు నాకు వస్తుందని ఊహించలేదు. ఈ అవార్డును ఇస్రో శాస్త్రవేత్త కె.రామ మోహన్ రావు చేతులమీదుగా తీసుకోవడం గొప్ప అనుభూతిగా ఉంది అని అన్నారు.విద్యార్థుల యొక్క విజయాలకు ఉపాధ్యాయులే సారథులని చెప్తూ భావి భారతావనికి ఉపాధ్యాయులే రూపకర్తలని తెలియజేశారు. ఉపాధ్యాయుడు ఎక్కడివాడైనా ఆయన స్థానం అత్యుత్తమమైనది , అనిర్వచనీయమైనదని తెలిపారు. నేను గణితోపాధ్యాయునిగా గణిత దినోత్సవం రోజు అవార్డు అందుకోవడం అనేది చాలా ఆనందంగా ఉందని చెప్పారు. " ఉమ్మడి ఒంగోలు , నెల్లూరు జిల్లాలలో ఈ అవార్డు పొందిన ఏకైక ఉపాధ్యాయుడు మనోజ్ కుమార్ కావడం విశేషం. ఈ సందర్భంగా మనోజ్ కుమార్ తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. మనోజ్ కుమార్ ను తన గురువులు , తోటి ఉపాధ్యాయులు, విద్యార్థులు , మిత్రులు, గ్రామస్థులు అభినందించారు. ఈ కార్యక్రమంలో డా. చివుకుల హనుమంతరావు చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు సాంబశివరావు, సెక్రటరీ పత్రి వేణుగోపాల్, ముఖ్య అతిథులుగా పల్నాడు జిల్లా సైన్స్ అధికారి రాజశేఖర్, హిందూ ఇంజనీరింగ్ కళాశాల సెక్రటరీ రామకృష్ణమూర్తి, సిబిన్ గ్రూప్ ఆఫ్ స్కూల్ చైర్మన్ నాగేశ్వరరావు లతో పాటు కొందరు విద్యావేత్తలు పాల్గొన్నారు.

# ఖోఖో అంటే కేరాఫ్ కనిగిరి అనేలా గుర్తింపు తేవాలి : ఎమ్మెల్యే ఉగ్ర



కనిగిరి రిపోర్టర్ జి. ప్రసాద్ రావు (శుభోదయం న్యూస్):68 వ యూ 19 రాష్ట్ర ఖో ఖో విజేతలు ప్రకాశం జిల్లా జట్టుఈనెల 20 12 2024 నుండి 22 12 2024 వరకు చిత్తూరు జిల్లా పుత్తూరు లోని గవర్నమెంట్ జూనియర్ కళాశాల గ్రౌండ్లో జరిగినవి రాష్ట్రస్థాయి ఖో ఖో పోటీల్లో ఉమ్మడి ప్రకాశం జిల్లా బాలురు మరియు బాలికల జట్లు వరుసుగా మూడవ సంవత్సరం విజయం సాధించారు. బాలికలు వివిధ దశలలో నెల్లూరు, అనంతపురం పై విజయం సాధించి క్వార్టర్ ఫైనల్ కీ వెళ్లడం జరిగింది. క్వార్టర్ ఫైనల్స్ లో కృష్ణా జిల్లా పై విజయం సాధించి సెమీఫైనల్ కి వెళ్లడం జరిగింది. సెమీఫైనల్ లో తూర్పుగోదావరి జిల్లాపై విజయం సాధించి ఫైనల్ కి వెళ్లడం జరిగింది. ఫైనల్లో చిత్తూరు జిల్లా పై కనిగిరి ఎమ్మెస్సార్ జూనియర్ కళాశాల విద్యార్థులు విజయం సాధించి కప్పుని కైవసం చేసుకుంది. ఈ టీంలోని మొత్తం 12 మంది క్రీడాకారులు కనిగిరి ఎమ్మెస్సార్ జూనియర్ కళాశాల విద్యార్థులను ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అభినందించారు.

# ఈనెల 27న విద్యుత్ చార్జీలను నిరసిస్తూ వైసిపి "పోరుబాట"!



టంగుటూరు మండల రిపోర్టర్ :- వెంకటేశ్వర్లు టీ (శుభోదయం న్యూస్) :- వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్త నిరసన కార్యక్రమంలో భాగంగా పెంచిన విద్యుత్ చార్జీలను నిరసిస్తూ ఈనెల 27వ తేది (శుక్రవారం) రోజున పోరుబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాట్లు మాజీ మంత్రి వైసిపి కొండపి నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ ఆదిమూలపు సురేష్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొనడం జరిగింది. ఈ సందర్భంగా పోస్టర్లను విడుదల చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ కొండపి నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో పోరుబాట కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రధానంగా కూటమి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ చేపట్టే ఈ కార్యక్రమంలో కొండపి నియోజక వర్గంలోని అన్ని మండలాల వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మాజీ మంత్రి సురేష్ పిలుపునివ్వడం జరిగింది.

# భవిత కేంద్రానికి టీల్ఎం పంపిణీ



సింగరాయకొండ, మండల రిపోర్టర్ - పసుమర్తి జాలయ్య (శుభోదయం న్యూస్ ):-స్థానిక ఆర్ఎస్ స్కూల్ పక్కన ఉన్న భవిత కేంద్రమునకు రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్, సింగరాయకొండ మండల కార్యదర్శి కోటు చక్రపాణి తన భార్య నాగేశ్వరి వర్ధంతి సందర్భంగా పదివేల రూపాయల విలువ చేసే బోధనోపకరణాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "మన పరిధిలో ఉన్న ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు తమ వంతు సహకారం అందించడం ఆనందంగా ఉంది," అన్నారు. అనంతరం పిల్లలకు స్వీట్లు, పండ్లు పంచిపెట్టారు.కార్యక్రమంలో షేక్ కరిముల్లా, కోటు చంద్రశేఖర్, రమాదేవి, భవిత కేంద్రం సిబ్బంది పి. రామిరెడ్డి, టి. కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సెమి క్రిస్టమస్ వేడుకలు




సంతమాగులూరు (శుభోదయం న్యూస్) : మండలంలోని మిన్నే కల్లు గ్రామంలో సోమవారం రాత్రి ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విద్యుత్ శాఖ మంత్రి తనయుడు గొట్టిపాటి హర్షవర్ధన్ పాల్గొని సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అందరికీ క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలియజేయుటతో పాటు కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో వాసిరెడ్డి, ముప్పాళ్ళ శ్రీనివాసరావు, వసంత వేణుబాబు,దేవా. తదితరులు పాల్గొన్నారు

శుభోదయం

## సంపాదకీయం

# దేశం పాడిన గాయకుడు

## (విశ్లేషణ)

కిశోర్ కుమార్ మీద సంజయ్ గాంధీ కినుక వహించాడు. 'ఇరవై సూత్రాల పథకం' ప్రచారం కోసం దూరదర్శన్ లో మొదలెట్టిన 'గీతోం భరీ షామ్'లో పాడమని కిశోర్‌ని సంజయ్ గాంధీ ఆదేశించాడు. డబ్బులు లేకుండా కిశోర్ పాడడు. ఆదేశిస్తే అసలు పాడడు. దాంతో కిశోర్ గొంతుకు రేడియోలో తాళం పడింది. సినిమాల్లో పాడిస్తే ఏం గొడవోనని నిర్మాతలు వెనక్కి తగ్గారు. 'ఆరాధన' సూపర్ హిట్ తర్వాత కిశోర్‌కు వచ్చిన తిప్పలు ఇవి. అప్పుడు కొంతమంది రఫీ దగ్గరకు వచ్చి 'కిశోర్‌కు శాస్తి జరిగింది. ఈ కాలాన్ని ఉపయోగించుకోండి' అన్నారు. రఫీ ఏం మాట్లాడలేదు. ఢిల్లీ వెళ్లి సంజయ్‌ను కలిశాడు. 'మీరు కిశోర్ మీద బ్యాన్ ఎత్తేయండి. అందుకు బదులుగా ఒకటి కాదు పది ప్రోగ్రామ్‌లు చేసిస్తాను' అన్నాడు. ఆ వెంటనే నౌషాద్‌ను వెంటబెట్టుకుని దూరదర్శన్‌లో ప్రోగ్రామ్ ఇచ్చాడు. కిశోర్ బ్యాన్ పోయింది. పత్రికలు కూడా కిలాడీవి. రాజేష్ ఖన్నా స్టార్‌డమ్‌తో కిశోర్ గొంతు గిరాకీలోకి రాగానే 'రఫీ పని అయిపోయింది' అని రాయడం మొదలెట్టారు. రికార్డింగులు లేక రఫీ గోళ్లు గిల్లుకుంటున్నాడని రాశారు. కిశోర్ తైనాతీలు ఇవన్నీ తెచ్చి కిశోర్‌కి చూపించారు. కిశోర్ సంతోషించాడా? ప్రెస్‌మీట్ పెట్టి 'ఇలాంటి వెధవ రాతలు మానండి. ఆయనంటే నాకు చాలా గౌరవం. మీరు ఎవర్ని గెలిపించి ఎవర్ని ఓడిస్తారు?' అన్నాడు. ఈ ఇద్దరిని కొంతమంది ఫలానా మతం అనుకుంటారు. ఈ ఇద్దరు మాత్రం ఈ దేశవాసులు. రామ్, రహీమ్‌ల సన్మతి ఎరిగినవారు. రంజాను మాసంలో రికార్డింగుకు వచ్చి 'హుక్కే మే ధువా' (హుక్కా పొగ) అనే పదం చూసి పాడనన్నాడు రఫీ ఉపవాసానికి భంగమని. మతం అంటే అంత నిష్ఠ. సాటి మతం పట్ల? అంతే నిష్ఠ. 'మన్ తర్‌పత్ హరి దర్శన్ కో ఆజ్'.... 'బైజూ బావరా'లో రఫీ పాడితే కన్నీరు ఆగదు వినేవారికి. ఆ కాలంలో అనేక ఆలయాల్లో ఇది ప్రభాతగీతం. దీనిని పాడింది, రాసింది, స్వరం కట్టింది... రఫీ, షకీల్ బదాయునీ, నౌషాద్. 'నా గొంతు రొటీన్ అవుతోంది. నాకు భజనలు పాడాలని ఉంది' అని రఫీ వస్తే ఖయ్యాం ఆ కోరిక మన్నించి భజనలు పాడించి అపురూపమైన రికార్డు విడుదల చేశాడు. 'రఫీ గొంతులో దేవుడు ఉన్నాడు' అని అందరూ అనేవారే. ఆ దేవుడు అల్లాయా, ఈశ్వరుడా వెతకడం అల్పుల పని. **1950%-%70**ల మధ్య మన దేశ సినీ సంగీతం దాదాపు అన్ని భాషల్లో స్వర్ణయుగం చూసింది. సినిమా %-% దేశవాసులను కలిపే కొత్త మతం అయ్యింది. కళాకారులు వినోద ఉల్లాసాలకే కాదు సామ రస్య, సౌభ్రాతృత్వాలకు ప్రవక్తలుగా మారారు. దేశ విభజన చేదు నుంచి జనాన్ని బయట పడేయడానికి గుర్తెరిగి బాధ్యతగా నడుచుకున్నవారే అందరూ! 'తూ హిందు బనేగా నా ముసల్మాన్ బనేగా ఇన్‌సాన్ కీ ఔలాద్ హై ఔలాద్ బనేగా'... (నువ్వు హిందువువి కావద్దు, ముసల్మానువి కావద్దు, మనిషిగా పుట్టినందున మనిషిగా మిగులు) అని సాహిర్ రాయగా రఫీ పాడి చిరస్మరణీయం చేశాడు. మదన్ మోహన్ ట్యూన్ చేసిన 'కర్‌చలే హమ్ ఫిదా'... రఫీ పాడితే నేటికీ సరిహద్దు సైనికులకు తేజోగీతమే. గాంధీజీని బలిగొన్నారన్న వార్త తెలియగానే సంగీత దర్శకులు హన్స్‌లాల్%-%భగత్‌రామ్, గీతకర్త రాజేంద్ర కిషన్ కలిసి ఆయనకు నివాళిగా 'సునో సునో అయ్ దునియావాలో బాపు కీ ఏ అమర్ కహానీ' రూపొందిస్తే ఇంకెవరు పాడతారు రఫీ తప్ప! బాపు పాదాల ఎదుట పారిజాతాల కుప్ప గదా ఈ పాట. సరళత్వము, తీయదనము, స్వచ్ఛత... వీటిని ప్రదర్శించడం ద్వారా ముప్పై ఏళ్ల పాటు పాడి కోట్ల మంది అభిమానులను పొందిన అమృత గాయకుడు రఫీ. 'సుహానీ రాత్ ఢల్ చుకీ, 'చౌద్‌వీ కా చాంద్ హెూ', 'బహారో ఫూల్ బర్సావో', 'ఓ దునియా కే రఖ్‌వాలే', 'ఖోయా ఖోయా చాంద్', 'దీవానా హువా బాదల్', 'క్యా హువా తేరా వాదా'... ఈ పాటలకు అంతూ పొంతూ ఉందా? కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు... ఏ ప్రాంతమో ఏ భాషో... అందరూ రఫీ అభిమానులు. రోజువారీ పనిలో, కాయకష్టంలో, సేద తీరే వేళ, వేడుకల్లో రఫీ.. రఫీ... రఫీ! కూతురిని అత్తారింటికి సాగనంపేటప్పుడు ప్రతి తండ్రి తలుచుకుని ఉద్వేగాశ్రువులు రాల్చే పాట 'బాబుల్ కి దువాయే లేతీ జా'... షంషాద్ బేగం, గీతాదత్, లతా, ఆశా... అందరూ రఫీకి జోడీలే. దిలీప్ కుమార్, దేవ్ ఆనంద్, షమ్మీ కపూర్, అమితాబ్... అందరూ అభినయకర్తలే. రఫీ పాడటంతో సగం నటన. మిగిలిన సగమే వీరు చేయాల్సి వచ్చేది. **55** ఏళ్లకు మరణించాడు రఫీ. రేపటి డిసెంబర్ **24**కు శత జయంతి. అయినా ఇన్నాళ్లకూ కాసింత కూడా మరపునకురాని సుర గాయకుడు. పాటనూ, ప్రేమనూ పంచి అందరి చేత 'రఫీ సాబ్' అనిపించుకున్నవాడు. ఆయన మృతదేహం ఆస్పత్రిలో ఉంటే 'భూపిందర్ సింగ్ %-% రఫీ తమ్ముడు' అని సంతకం పెట్టి ఇంటికి చేర్చిన గాయకుడు భూపిందర్‌ది ఏ మతం? చనిపోయిన అన్న రఫీది ఏ మతం? ఆ రోజు ఆకాశం నుంచి ఆగని వర్షం. ఇసుక వేస్తే రాలని జనం. గాంధీ గారు మరణించినప్పుడు ఇంత జనం వచ్చారట. రఫీ శత జయంతి ముగియనున్న ఈ వేళ అందరం వెలికి తీయవలసింది, జాగృత పరచవలసినది ఆయన పంచిన ఈ ప్రేమనే, ప్రేమమయ గీతాలనే! విద్వేష గీతాన్ని ఎవరు ఆలపించాలనుకున్నా కావలించుకుని వినిపిద్దాం రఫీ గీతం %-% జిందాబాద్ జిందాబాద్ అయ్ మొహబ్బత్ జిందాబాద్. జీతే రహెూ రఫీ సాబ్! అభీనా జావో ఛోడ్‌కర్ కె దిల్ అభీ భరా నహీ...

# తమిళనాడులో రాజకీయ వ్యూహం మార్చిన బీజేపీ.. విజయ్ పార్టీ ఎటువైపు?



మనం శత్రువుని నేరుగా ఢీ కొట్ట లేనప్పుడు.. శత్రువు శత్రువుతో కలిసి అనుకున్నది సాధించాలి.. అది కుదరకపోతే తెర వెనక ఉండి ప్రధాన శత్రువుని పడగొట్టాలి అంటే అందుకు సరైన వ్యూహం అనుసరించాలి.. తమిళనాడులో ప్రస్తుతం బిజెపి ఇదే వ్యూహంతో ముందుకు వెళుతోంది. గత లోక్‌సభ ఎన్నికల్లో పరాభవంతో నేర్చిన గుణపాఠాలతో.. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలను సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకు ఇప్పటి నుంచే పక్కా వ్యూహాలతో ముందుకు వెళుతోంది. సార్వత్రిక ఎన్నికల్లో డీఎంకే, ఏడీఎంకేలకు ప్రత్యామ్నాయంగా తృతీయ కూటమిగా బరిలో నిలిచిన బీజేపీ.. అనుకున్న ఫలితాలను రాబట్టలేక చతికిలబడింది. తమిళనాడులో కొన్ని దశాబ్దాలుగా ద్రవిడ పార్టీలే అధికారాన్ని చేజిక్కించుకుంటున్నాయి. అందులోనూ డీఎంకే, ఏడీఎంకే ఈ రెండు ప్రధాన పార్టీలుగా కూటమిలుగా ఏర్పడి దశాబ్దాలుగా ప్రభుత్వాలను ఏర్పాటు చేస్తున్నాయి. ఈ రెండు పార్టీలను కాదని మిగిలిన పార్టీలు కొన్ని కూటమిగా ఏర్పాటై అధికారాన్ని పొందాలని చూసినా అది సాధ్యపడలేదు. తమిళనాడులో అన్నాడీఎంకే బిజెపి 'బి' టీమ్ గా ఉందనేది పెద్ద చర్చ.. 2016-2021 మధ్య ఎడిఎంకే అధికారంలో ఉన్న ఐదేళ్లు బిజెపికి పూర్తి మద్దతుగా నిలిచింది. తమిళనాడులో ద్రవిడ పార్టీలను కాదని జాతీయ పార్టీలను ఆదరించిన పరిస్థితి గత నాలుగు దశాబ్ధాల కాలంలో ఎన్నడూ లేదు. ఐదేళ్లపాటు బీజేపీకి దగ్గరగా ఉందన్న కారణంగా ఏడిఎంకేకి పెద్ద నష్టమే జరిగింది. లోక్‌సభ ఎన్నికల్లో అన్నా టీఎంకేకి బిజెపి దూరంగా జరిగి తృతీయ కూటమి ఏర్పాటుచేసినా ఏమాత్రం ఫలితం తగ్గలేదు. ఇటీవల నటుడు విజయ్ సొంత రాజకీయ పార్టీ ని ఏర్పాటు చేసిన తర్వాత తమిళనాడులో రాజకీయ ముఖచిత్రం కొద్దికొద్దిగా మారుతోంది. విజయ్ పార్టీ విధానాలను ప్రకటించే క్రమంలో తమిళనాడులో ఇప్పటివరకు ప్రధాన రాజకీయ పార్టీలు మిత్రపక్షాలకు అధికార భాగస్వామి కల్పించలేదని తాము అధికారంలోకి వస్తే దాన్ని నెరవేరుస్తామని ప్రకటించడంతో రాజకీయంగా చర్చ మొదలైంది. అటు ప్రస్తుతం డీఎంకే కూటమిలో ఉన్న తిరుమావళవన్ సారధ్యంలోని విడుదలై చిరుత్తై కట్చి విజయ్ ప్రస్తావించిన అంశంపై ఆశగా ఉన్నట్లు తెలుస్తోంది. అలాగే మరికొన్ని రాజకీయ పార్టీలు విజేయ్ తో కలిసి నడిస్తే ఒకవేళ అధికారంలోకి వస్తే తమకు కూడా అధికార భాగస్వామ్యం ఉంటుందన్న అభిప్రాయంలో ఉన్నాయి. ఇక్కడే బిజెపి తన వ్యూహానికి పదును పెట్టినట్టు తెలుస్తోంది. దీంతో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో డీఎంకేని ఓడించడమే లక్ష్యంగా పొత్తులు ఉంటాయని ఆ పార్టీ రాష్ట్రాధ్యక్షుడు కే. అన్నామలై ప్రకటించారు. ప్రస్తుతం డీఎంకేలో భాగస్వామిగా ఉన్న వీసీకే కార్యకర్తలు అధికారంలో తమ పార్టీ భాగస్వామ్యం కావాలని బలంగా ఆకాంక్షిస్తున్నారు. డీఎంకే ప్రభుత్వంలో వీసీకేకి కూడా ప్రతినిధ్యంకల్పించాలన్న డిమాండ్ వినిపిస్తోంది. అధికారంలో తమకు భాగస్వామ్యం కల్పించాలని వీసీకే అధినేత తిరుమావళవన్ స్వయంగా కోరినా ఫలితం లేకపోయింది. డీఎంకే మాత్రం ఈ డిమాండ్‌ను పట్టించుకోవడం లేదు. ఈ నేపథ్యంలో ఇటీవల వరకు డీఎంకే తీరును ఎండగడుతూ వచ్చిన వీసీకే కీలక నేత ఆదవ్ అర్జున.. ఆ పార్టీని వీడారు. ఆయన విజయ్‌కి సన్నిహితుడని.. త్వరలోనే ఆ పార్టీలో చేరుతారన్న ప్రచారం కూడా ఉంది. డీఎంకేలా కాకుండా అధికారంలో ఇతర పార్టీలకు భాగస్వామ్యం కల్పించే విషయంలో ఏడీఎంకే సానుకూలంగా ఉంది. అందుకే చిన్నాచితక పార్టీలు ఆ పార్టీ వైపు చూస్తున్నాయి. ప్రధాన ప్రతిపక్షమైన ఏడీఎంకే గురించి విజయ్ పెద్దగా ఎక్కడా మాట్లాడలేదు. దీంతో విజయ్ ఈసారి ఏడీటీఎంకేతో పొత్తు పెట్టుకోవడం దాదాపు ఖాయం అయిందన్న సంకేతాలు కూడా ఉన్నాయి. అలాగే ఏడిఎంకే పార్టీకి దూరమైన దివంగత జయలలిత సన్నిహితురాలు శశికళ , శశికళ మేనల్లుడు దినకరన్, మరో బహిష్కృత నేత మాజీ సీఎం ఓ పన్నీర్ సెల్వం.. వీరందరిని మళ్లీ ఏడీటీఎంకు దగ్గర చేసేలా ప్రయత్నాలు ప్రచారం జరుగుతోంది. దీని వెనక బిజెపి ఉన్నట్టు తమిళనాడు రాజకీయ వర్గాల్లో చర్చ నడుస్తోంది. నటుడు విజయ్ పార్టీ.. ఏడీఎంకేతో పాటు ఆ పార్టీకి దూరమైన ఈ ముగ్గురు నేతలు కలిస్తే డిఎంకేని కచ్చితంగా ఢీకొట్టడం సాధ్యపడుతుందని బీజేపీ అధిష్టానం భావిస్తోంది. ఈ దిశగా తెర వెనుక కమలనాథుల మంత్రాంగం నడుపుతున్నట్టు పొలిటికల్ సర్కిల్లో డిస్కషన్ జరుగుతోంది. బిజెపి నేరుగా డీఎంకేను ఢీకొట్టగలిగే పరిస్థితి లేనందున.. మూడో కూటమిగా వెళ్తే డీఎంకేకే మేలు జరుగుతుందని కమలనాథులు భావిస్తున్నారు. అందుకే డీఎంకేను కొట్టేందుకు బలమైన ప్రతిపక్ష కూటమికి సహకరించడం ద్వారా తాము అనుకున్నది సాధించొచ్చని కమలనాథులు భావిస్తున్నారు.

# భూతాపం తగ్గించే వజ్రాయుధం అదే.. కానీ దాన్ని ఖర్చెంతో తెలిస్తే ఖంగు తినాల్సిందే..!



ఇంత వరకు ఓకే.. కానీ ఇప్పటికే పెరిగిపోయిన భూతాపం సంగతేంటి? అన్న ప్రశ్న తలెత్తకమానదు. భూమిపై పెరిగిపోయిన ఉష్ణోగ్రతలను తగ్గించడం కోసం పరిశోధనలు చేస్తున్న శాస్త్రవేత్తలు, వాతావరణ నిపుణులు ఒక మార్గం కనుగొన్నారు. అదే డైమండ్ డస్ట్ (వజ్ర ధూళి). అవును.. కాస్త ఆశ్చర్యంగా ఉన్నా సరే.. ఇదే పర్యావరణానికి, భూమ్మీద జీవరాశులకు హాని కల్గించని ప్రత్యామ్నాయంగా శాస్త్రవేత్తలు చెప్పుకొస్తున్నారు.

భూతాపం పెరిగితే ఏమవుతుంది?

సౌర కుటుంబంలో ఏ గ్రహంపై లేని జీవజాలం భూమ్మీద ఉందంటే అందుకు కారణం ఇక్కడ జీవుల మనుగడకు అనువైన వాతావరణం ఉండడమే. అలాంటి వాతావరణాన్ని మానవులు తమ అవసరాల కోసం, స్వార్థం కోసం విధ్వంసం చేస్తూ భూతాపం పెరగడానికి కారణమవుతున్నారు. పారిశ్రామిక విప్లవం తొలినాళ్ల నుంచి భూమి సగటు ఉష్ణోగ్రతలు (భూతాపం) పెరగడం మొదలైంది. దీని భూ ఉపరితల వాతావరణంలో అనేక మార్పులు సంభవిస్తున్నాయి. సహజసిద్ధంగా ఏర్పడే తుఫాన్లు, రుతుపవనాల్లోనూ తీవ్రమైన మార్పులు చోటుచేసుకుంటున్నాయి. ఫలితంగా అధిక వర్షాలు, వరదలు, తీవ్రమైన తుఫాన్లు, టోర్నడోలు వంటి ప్రకృతి వైపరీత్యాలతో పాటు కార్చిచ్చులు, హీట్ వేవ్ పరిస్థితులు తరచుగా చోటుచేసుకుంటున్నాయి. అలాగే వాటి తీవ్రత కూడా నానాటికీ పెరుగుతూ పోతోంది. ఇవి భూమ్మీద తీవ్రమైన విధ్వంసాలను సృష్టిస్తూ భారీగా ఆస్తి, ప్రాణనష్టాలు కల్గిస్తున్నాయి. రుతుపవనాల ఆధారిత భారతదేశంలో వాతావరణ మార్పుల ప్రభావం చాలా స్పష్టంగా కనిపిస్తోంది. ఈ మధ్యకాలంలో సంభవించిన వరదలు, తుఫాన్లు.. అవి సృష్టించిన విలయాల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ప్రకృతి వైపరీత్యాలు ప్రత్యక్షంగా సృష్టించే విధ్వంసానికి తోడు, పరోక్షంగా వ్యవసాయ రంగాన్ని తీవ్రంగా దెబ్బతీస్తున్నాయి. ఒక నెల రోజుల పాటు పరిమిత మోతాదులో నమోదు కావాల్సిన వర్షపాతం ఒకట్రెండు రోజుల్లోనే నమోదవుతోంది. ఇంకా చెప్పాలంటే కొన్ని గంటల వ్యవధిలోనే అతి భారీ వర్షాలు కురిసి గతంలో ఎన్నడూ చూడని వరదలకు ఆస్కారమిస్తున్నాయి. లేదంటే తీవ్రమైన కరవు పరిస్థితులను సృష్టిస్తున్నాయి. ఇది యావత్ మానవాళి ఆహార భద్రతకు పెను ముప్పుగా మారుతోంది. అందుకే 2015లో ఫ్రాన్స్ రాజధాని పారిస్‌లో ప్రపంచ దేశాలు సమావేశమై భూమి సగటు ఉష్ణోగ్రతలను 1.5 డిగ్రీలకు మించి పెరగకుండా కట్టడి చేయాలని తీర్మానించుకున్నాయి. మరి ఇది సాధ్యపడిందా అంటే.. ఇప్పటికే 1.5 డిగ్రీలను దాటి భూతాపం పెరిగిపోయిందని తాజాగా శాస్త్రవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఆ వాయువులే భూతాపానికి కారణం

భూ వాతావరణంలో గ్రీన్ హౌజ్ గ్యాసెస్‌గా పేరొందిన కార్బన్ డై ఆక్సైడ్ , మీథేన్ , నైట్రస్ ఆక్సైడ్ వంటి వాయువులు తగు మోతాదులో ఉండడం చాలా అవసరం. లేదంటే ఇతర గ్రహాల మాదిరిగా సూర్యరశ్మి లేని సమయంలో అత్యంత శీతల పరిస్థితి (మైనస్ డిగ్రీల ఉష్ణోగ్రత) ఏర్పడుతుంది. అయితే ఈ వాయువులు ప్రకృతి సహజసిద్ధంగా వాతావరణంలో చేరడాన్ని ఎవరూ నియంత్రించలేరు. కానీ మనిషి రోజువారీ అవసరాల కోసం వీటిని వాతావరణంలోకి యథేచ్ఛగా విడుదల చేయడమే ఇప్పుడు ముప్పు తెచ్చిపెడుతోంది. ఉదాహరణకు కార్బన్ డై ఆక్సైడ్ (%జూ%2) అగ్నిపర్వతాల విస్ఫోటనం, జీవరాశులు, చెట్లు శ్వాసించడం కారణంగా వాతావరణంలోకి వచ్చి చేరుతుంది. అదే సమయంలో అడవుల్లోని పచ్చని చెట్లు జరిపే కిరణ జన్య సంయోగ క్రియ ఆ కార్బన్ డై ఆక్సైడ్‌ను గ్రహించి ఆక్సిజన్‌గా మార్చుతుంది. అలా ప్రకృతి విడుదల చేసే కార్బన్ డై ఆక్సైడ్‌ను ప్రకృతే సమతూకం పాటించేలా చేస్తుంది. కానీ మానవాళి కారణంగా విడుదలయ్యే కార్బన్ డై ఆక్సైడ్ మాత్రం మళ్లీ తిరిగి ఆక్సిజన్‌గా మారడం లేదు. ఎందుకంటే ఆక్సిజన్‌గా మార్చాల్సిన చెట్లనే మనిషి నరికేసి అడవుల విస్తీర్ణాన్ని ప్రమాదకర స్థాయిలో తగ్గించేశాడు. ఆధునిక యుగంలో కర్బన ఇంధనాలు (పెట్రోల్, డీజిల్, బొగ్గు) మండిస్తూ వాతావరణంలో కార్బన్ డై ఆక్సైడ్ స్థాయులను మరింత పెంచుతున్నాడు. వీటితో పాటు పరిశ్రమల పొగ గొట్టాల నుంచి విడుదల చేసే కార్బన్ డై ఆక్సైడ్‌తో పాటు మరిన్ని రకాల గ్రీన్ హౌజ్ వాయువుల సంగతి తెలిసిందే. వీటి కారణంగానే భూమి సగటు ఉష్ణోగ్రతలు 1850-1900తో పోల్చితే గణనీయంగా పెరిగాయి. పారిస్‌లో జరిగిన సదస్సు (%జూూ% 21)లో ఈ సగటు ఉష్ణోగ్రతలను 1.5 డిగ్రీలకు మించి పెరగకుండా కట్టడి చేయాలని నిర్ణయించారు. అయితే ఇప్పటికే ఆ పరిమితిని దాటి భూతాపం పెరిగిందని తాజా పరిశోధనలు వెల్లడిస్తున్నాయి. అలా పెరగకుండా చేయాలంటే బొగ్గు ఆధారిత విద్యుత్ ప్లాంట్ల వాడకాన్ని తగ్గించి, వాటి స్థానంలో పునరుత్పాతక ఇంధన వనరులైన సౌర శక్తి, పవన విద్యుత్తు, జల విద్యుత్తు వంటివాటిని ఉపయోగించాలి. పెట్రోల్, డీజిల్ వంటి ఇంధనాలతో నడిచే వాహనాలకు బదులుగా కాలుష్య ఉద్గారాలు వెదజల్లని విద్యుత్ వాహనాలు, హైడ్రోజన్ ఫ్యూయల్ వాహనాలను వినియోగించాలి. కానీ ఇదంతా రాత్రికి రాత్రే జరిగే పని కాదు. అందుకే కొన్ని లక్ష్యాలను నిర్దేశించుకుని, ప్రణాళికబద్ధంగా కర్బన ఉద్గారాల విడుదలను నియంత్రించాల్సి ఉంటుంది. మరోవైపు కృత్రిమంగా అడవులను పెంచుతూ వాటి విస్తీర్ణాన్ని పెంచడం ద్వారా కొంతమేర కార్బన్ డై ఆక్సైడ్ స్థాయిలను తగ్గించవచ్చు. భూగోళంపై సముద్రాల విస్తీర్ణం ఎక్కువ కాబట్టి, సముద్ర జలాల్లో పెరిగే 'ఫైటోప్లాంక్టన్' తరహా స్వయం పోషక కాంపొనెంట్ల పెరుగుదలకు ఆస్కారం కల్గిస్తే.. అవి చెట్ల మాదిరిగా కిరణ జన్య సంయోగ క్రియ జరిపి వాతావరణంలోని కార్బన్ డై ఆక్సైడ్‌ను భారీ స్థాయిలో గ్రహించి ఆక్సిజన్‌గా మార్చుతాయి. భూ వాతావరణంలో ఉన్న కార్బన్ డై ఆక్సైడ్‌ను ఆధునిక పద్ధతుల్లో సేకరించి.. వాతావరణంలోకి తిరిగి కలవకుండా ఇతర అవసరాల కోసం వినియోగించడం లేదా భారీగా నిల్వ చేయడం వంటివి కూడా శాస్త్రవేత్తలు సూచించే ప్రత్యామ్నాయాల్లో ఉన్నాయి. ఇదంతా కేవలం కార్బన్ డై ఆక్సైడ్ తగ్గించడం ఎలా అన్న ప్రశ్నకు వచ్చే సమాధానాలు మాత్రమే. కానీ మీథేన్, నైట్రస్ ఆక్సైడ్ వంటి సహజ సిద్ధ వాయువులతో పాటు మనిషి సౌఖ్యం కోసం వినియోగించే ఏసీలు, రిఫ్రిజిరేటర్లలో ఉపయోగించే ఫ్లోరినేటెడ్ గ్యాసెస్ కూడా భూతాపం పెంచడంలో ప్రధాన పాత్ర పోషిస్తున్నాయి. వీటిని నియంత్రించడానికి కూడా శాస్త్రవేత్తలు ప్రత్యామ్నాయాలు, మార్గాలు సూచిస్తున్నారు.

నియంత్రణ సరిపోదు.. తగ్గించే మార్గం చూడాలి

ఇకపై భూతాపం పెరగకుండా నియంత్రించేందుకు మార్గాలున్నాయి. కానీ ఇప్పటికే పెరిగిన భూతాపం సంగతేంటి అన్న ప్రశ్న తలెత్తితే.. ఇందుకూడా అవకాశం ఉందని, కాకపోతే ఖర్చే భరించలేనంత అవుతుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. భూ ఉపరితల వాతావరణంలో 'స్ట్రాటోస్ఫియర్'లో ప్రతియేటా 5 మిలియన్ టన్నుల డైమండ్ డస్ట్ (వజ్ర ధూళి)ని వెదజల్లితే.. రానున్న 45 ఏళ్లలో భూమి సగటు ఉష్ణోగ్రతలను 1.6 డిగ్రీల మేర తగ్గించవచ్చని అంచనా వేస్తున్నారు. వజ్రాలను సానబెట్టే క్రమంలో డైమండ్ డస్ట్ ఏర్పడుతుంది. వజ్రాలు భూమ్మీద దొరికే అరుదైన వస్తువు. అలాంటి వజ్రాల ధూళి ప్రతియేటా 5 మిలియన్ టన్నులు సేకరించడం సాధ్యపడుతుందా అన్నదే సందేహం. ఒకవేళ సేకరించగలిగినా.. అందుకు 200 ట్రిలియన్ డాలర్లు ఖర్చు పెట్టాల్సి వస్తుందని అంచనా వేస్తున్నారు. ఒక ట్రిలియన్ డాలర్లు అంటేనే భారత కరెన్సీలో అటూ ఇటుగా రూ. 85 లక్షల కోట్లు ఖర్చు పెట్టాలి. ఒకవేళ అంత ఖర్చుపెట్టి వజ్రధూళిని సేకరించి స్ట్రాటోస్ఫియర్‌లోకి పంపితే.. పర్యావరణానికి ఎలాంటి హాని లేకుండా భూతాపాన్ని తగ్గించవచ్చని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఎందుకంటే వజ్రధూళి సల్ఫర్ డైఆక్సైడ్ మాదిరిగా ఆమ్ల వర్షాలు (%ూఎఆఐఎ ఞఱఅఅం%) కురిపించదు. ఓజోన్ పొరను దెబ్బతీయదు. ఇంకా చెప్పాలంటే సూర్యకాంతిని ఫిల్టర్ చేసి వెనక్కి పంపుతూ తద్వారా భూమికి చేరే వేడిని కూడా చాలా వరకు వెనక్కి పంపుతుంది. అంటే ఈ వజ్రధూళి భూమి చుట్టూ కనిపించని ఒక అద్దంలా పనిచేస్తుందన్న మాట.

# కజాన్‌పై 9/11 తరహా ఉక్రెయిన్ దాడి.. రష్యా పెద్ద ప్రతీకారం తీర్చుకోగలదా.?



క్యాలెండర్ మారుతోన్నపగ-ప్రతీకారం ఏమాత్రం తగ్గడంలేదు. ఉక్రెయిన్- రష్యా మధ్య యుద్ధం గర్జిస్తూనే ఉంది. తాజాగా రష్యాపై డ్రోన్లతో బాంబు దాడులు చేసింది ఉక్రెయిన్. దీన్ని బట్టి చూస్తుంటే, ఉక్రెయిన్ మరింత దూకుడుగా మారుతున్నట్లు కనిపిస్తోంది. ఉక్రెయిన్ ఇప్పటివరకు రష్యాతో యుద్ధంలో ఎక్కువ సమయం రక్షణాత్మక వైఖరిని ప్రదర్శించింది. అయితే ఈసారి కజాన్ నగర భవనాలపై డ్రోన్ దాడి దాదాపు మూడున్నర సంవత్సరాల తర్వాత ఉక్రెయిన్ సైన్యం బలహీనపడలేదని తేలింది. అమెరికా అతని వెనుక రాయిలా నిలుస్తుంది. జో బిడెన్ మద్దతుతో, ఉక్రెయిన్ ప్రతిసారీ రష్యాను దెబ్బతీస్తుంది. ఇప్పుడు కజాన్ బహుళ అంతస్తుల భవనాలపై జరిగిన ఘోరమైన డ్రోన్ దాడి దీనికి నిదర్శనం. క్రిస్మస్‌కు ముందు రష్యాపై ఉక్రెయిన్ చేసిన అతిపెద్ద దాడి ఇదే. ఇది కాకుండా, పశ్చిమ కుర్స్క్ ప్రాంతంలో ఉక్రెయిన్ మరో దాడిలో 5 మంది మరణించినట్లు రష్యా తెలిపింది. ఈ దాడిపై పుతిన్ ఎలా స్పందిస్తారనే దానిపై ఇప్పుడు ప్రపంచం మొత్తం దృష్టి సారించింది. రష్యా ఒరాసోనిక్ క్షిపణిని ప్రయోగించే అవకాశం ఉందని భయపడుతున్నారు. ఉక్రెయిన్ గతంలో రష్యా సైన్యం కీవ్‌పై దాడి చేసిందని పేర్కొంది. ఇది అతని ప్రతీకారం. కానీ కజాన్‌పై ఉక్రెయిన్ దాడిని 2001లో న్యూయార్క్‌లో జరిగిన 9/11 ఉగ్రవాద దాడితో పోల్చారు. ఉక్రేనియన్ సైన్యం కజాన్ ఎత్తైన భవనాలను లక్ష్యంగా చేసుకుంది. ఆ తర్వాత భవనంలో పేలుడు, భారీ అగ్నిప్రమాదం జరిగింది. చుట్టూ గందరగోళ వాతావరణం నెలకొంది. దీంతో ఆ ప్రాంతమంతా భయాందోళనలు నెలకొన్నాయి. దాడికి సంబంధించిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. భారీ శబ్ధంతో పేలుడు ధాటికి చుట్టుపక్కల ప్రజలు వణికిపోయారు. ప్రజలు క్రిస్మస్ కోసం సిద్ధమవుతున్న సమయంలో, ఈ పేలుడు రష్యా పౌరులను కొత్త భయాందోళనలను సృష్టిస్తోంది. భారీ నష్టాలు ఉన్నప్పటికీ, జెలెన్స్కీ నాయకత్వంలోని ఉక్రేనియన్ సైన్యం పుతిన్ చేతిలో ఓడిపోలేదు. ఉక్రెయిన్ డ్రోన్ దాడి తర్వాత రష్యా కజాన్ గగనతలం ప్రస్తుతం మూసివేశారు. కజాన్ నగరం ఆర్థిక-వాణిజ్య, క్రీడా రాజధానిగా గుర్తింపు పొందింది. ఇక్కడ ప్రధాన అంతర్జాతీయ సదస్సులు జరిగాయి. అనేక క్రీడా కార్యక్రమాలు కూడా ఉన్నాయి. కజాన్ నగరం రష్యా రాజధాని మాస్కోకు కేవలం 800 కిలోమీటర్ల దూరంలో ఉంది. గత అక్టోబర్‌లో కజాన్‌లో బ్రిక్స్ సదస్సు నిర్వహించగా, అందులో ప్రధాని నరేంద్ర మోదీ కూడా పాల్గొన్నారు. ఇది రష్యా చారిత్రక, పౌరాణిక నగరం కూడా. ఈ నగరం ట్రక్కుల నుండి విమానాల వరకు ప్రతిదీ ఉత్పత్తి చేయడానికి రష్యాలోనే కాకుండా ప్రపంచంలో ప్రముఖ స్థానాన్ని కలిగి ఉంది. రష్యా అంతకుముందు రాత్రంతా తమ దేశంపై 65 డ్రోన్లు, క్షిపణులను ప్రయోగించిందని, వాటిలో ఎక్కువ భాగం కూల్చివేశారని ఉక్రెయిన్ సైన్యం తెలిపింది. కీవ్‌పై రష్యా దాడి అల్బేనియా, అర్జెంటీనా, నార్త్ మాసిడోనియా, పాలస్తీనా, పోర్చుగల్, మోంటెనెగ్రో దౌత్య కార్యకలాపాలను ప్రభావితం చేసిందని ఉక్రెయిన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ దాడిలో కనీసం ఒకరు చనిపోయారని, మరో తొమ్మిది మంది గాయపడ్డారని ఉక్రెయిన్ సైన్యం తెలిపింది. ఈ దాడిలో నగరంలోని పలు భవనాలు కూడా ధ్వంసమయ్యాయి. కైవ్‌పై రష్యా దాడిని రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ ధృవీకరించింది. రెండు రోజుల క్రితం రష్యాలోని రోస్టోవ్ ప్రాంతంలో రసాయన కర్మాగారంపై జరిగిన దాడికి ప్రతిస్పందనగా ఈ క్షిపణులను ప్రయోగించినట్లు రష్యా ప్రభుత్వం తెలిపింది. మంగళవారం మాస్కోలో జరిగిన రష్యా జనరల్ లెఫ్టినెంట్ జనరల్ ఇగోర్ కిరిల్లోవ్ హత్యతో కజాన్‌లోని భవనాలపై దాడికి సంబంధం ఉండవచ్చని కూడా ఊహాగానాలు వినిపిస్తున్నాయి. వ్లాదిమిర్ పుతిన్ విలేకరుల సమావేశం ఫోన్-ఇన్ షోలో బిజీగా ఉన్నప్పుడు ఉక్రెయిన్ ఈ దాడి జరిగింది. ఈ విలేకరుల సమావేశంలో, ఉక్రెయిన్‌లోని ప్రధాన నగరంపై మరిన్ని బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగిస్తామని పుతిన్ బెదిరించారు. ఉక్రేనియన్ సైనికులు డ్రోన్‌లతో రష్యాపై పెద్ద దాడిని ప్రారంభించారు. అయితే ఇప్పుడు వ్లాదిమిర్ పుతిన్ ఎలా ప్రతీకారం తీర్చుకుంటారో ఉక్రెయిన్ సిద్ధంగా ఉండాలి. రష్యా, ఉక్రెయిన్ మధ్య యుద్ధ వ్యూహం విస్మయానికి గురిచేసిన సంగతి ప్రపంచానికి తెలిసిందే. రష్యా ఉక్రెయిన్‌పై దాడి చేసింది. ఉక్రెయిన్ ప్రతీకారం తీర్చుకున్నప్పుడు, రష్యా మళ్లీ దాడి చేస్తుంది. ఇది సుమారు 3 సంవత్సరాలుగా జరుగుతోంది. కజాన్ నగరంపై దాడి తర్వాత, ఉక్రేనియన్ పౌరులు ఇప్పుడు కీవ్‌పై దాడి చేయడానికి ఒరేష్నిక్ మధ్యస్థ-శ్రేణి బాలిస్టిక్ క్షిపణిని రష్యా ఉపయోగించవచ్చని ఆందోళన చెందుతున్నారు. మాస్కో డిసెంబర్ నెల ప్రారంభంలో డ్నిప్రోలో ఈ క్షిపణిని పరీక్షించింది. ఇదే జరిగితే ఉక్రెయిన్‌లో పెను విపత్తు తప్పదనిపిస్తుంది..

## బిజెపి 'ఆరోప్ పత్ర్'పై విరుచుకుపడిన కేజ్రీవాల్



న్యూఢిల్లీ : బిజెపి విడుదల చేసిన 'ఆరోప్ పత్ర్'పై సోమవారం ఆప్ పార్టీ కన్వీనర్ కేజ్రీవాల్ విరుచుకుపడ్డారు. ఎన్నికల్లో పోటీ చేసేందుకు బిజెపికి ఎటువంటి అజెండా లేదని, అందుకే ఆరోప్ ప్రత పేరుతో తనపై ఆరోపణలు గుప్పిస్తోందని విమర్శించారు. విద్యుత్, నీరు, మహిళల ప్రయాణం, రోడ్లతో పాటు ఢిల్లీ ప్రజల అభివృద్ధి కోసం ఆప్ ప్రభుత్వం చాలా కృషి చేసిందని అన్నారు. ఢిల్లీలో శాంతి భద్రతలు కుప్పకూలినా.. చార్జిషీట్ దాఖలు చేయడం లేదా తనపై ఆరోపణలు గుప్పించడం మాత్రమే బిజెపికి ముఖ్యమని మండిపడ్డారు. ఐదేళ్లలో ఢిల్లీ ప్రజల కోసం ఏం చేశారో చెప్పాలని బిజెపిని నిలదీశారు. ఆ పార్టీకి అజెండా లేదని, ముఖ్యమంత్రి అభ్యర్థి ఎవరో ప్రకటించాలని బిజెపికి సవాలు విసిరారు. ఆప్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తూ బిజెపి సోమవారం 'ఆరోప్ పత్ర్'ను విడుదల చేసిన సంగతి తెలిసిందే. యమునా నది తీవ్రంగా కలుషితమైందని, ఢిల్లీలో వాయు కాలుష్యం 500 దాటిందని బిజెపి ఆరోపించింది. 2020 అసెంబ్లీ ఎన్నికల్లో 70 సీట్లకు గాను ఆప్ 62 స్థానాలను కైవసం చేసుకోగా, బిజెపి 8 స్థానాలకు పరిమితమైంది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు వచ్చే ఏడాది ప్రారంభంలో నిర్వహించే అవకాశం ఉంది.

## హీరో అల్లు అర్జున్ ఇంటిపై దాడి - అల్లు అరవింద్ స్పందన





తెలంగాణ : హీరో అల్లు అర్జున్ నివాసంపై ఓయూ విద్యార్థుల దాడి ఘటనపై సినీ నిర్మాత అల్లు అరవింద్ విచారం వ్యక్తం చేశారు. అందరూ సంయమనం పాటించాలని, అదే మంచిదని వ్యాఖ్యానించారు. "మా ఇంటి బయట జరిగిందంతా చూశారు. ప్రస్తుతం మేం సంయమనం పాటించాల్సిన సమయం. దేనికీ రియాక్ట్ కాకూడదు. పోలీసులు వచ్చి ఆందోళనకు దిగిన వారిని తీసుకెళ్లారు. కేసు పెట్టారు. ఎవరైనా గొడవ చేయడానికి వస్తే అదుపులోకి తీసుకునేందుకు పోలీసులు సిద్ధంగా ఉన్నారు. ఇలాంటివి ఎవరూ ప్రోత్సహించకూడదు. మీడియా వచ్చారు కదా అని.. ఈ ఘటనపై మేం స్పందించం. సంయమనం పాటించాల్సిన సమయం.. అదే పాటిస్తున్నాం. తొందరపడి ఎలాంటి చర్యలకు దిగొద్దు" అని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్‌లోని అల్లు అర్జున్ ఇంటిపై ఓయూ విద్యార్థులు దాడి చేశారు. ఇంటి ఆవరణలోని పూలకుండీలను కొందరు ధ్వంసం చేశారు. బన్నీ ఇంటిపైకి టమాటాలు విసిరారు. న్యాయం చేయాలి, న్యాయం చేయాలి అంటూ నినాదాలు చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు.. ఓయూ విద్యార్థులను అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనపై విచారణ జరుగుతున్నామని చెప్పారు. ఆదివారం సాయంత్రం సమయంలో ఒక్కసారిగా కొందరు వ్యక్తులు ప్లకార్డులు పట్టుకొని బన్నీ ఇంటి వైపు వచ్చారు. లోపలికి వెళ్లేందుకు గేటు తీయాలని కోరారు. అందుకు అల్లు అర్జున్ ఇంటి సిబ్బంది నిరాకరించారు. దీంతో నినాదాలు చేస్తూ.. గోడపైకి ఎక్కారు. అక్కడి నుంచి ఇంటి ఆవరణలోకి దూకారు. పూల కుండీలను ధ్వంసం చేశారు. ఇంటి లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించగా.. సెక్యూరిటీ సిబ్బంది అడ్డుకున్నారు. ఈ క్రమంలో పరస్పరం దాడి చేసుకున్నారు. ఈ ఘటనతో అక్కడ ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. అల్లు అర్జున్ ఇంటిపై దాడి నేపథ్యంలో పిల్లలను అల్లు అర్జున్ మామ చంద్రశేఖర్ ఇంటికి తరలించారు. తొక్కిసలాట ఘటనలో బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని పలువురు ప్లకార్డులు పట్టుకుని అల్లు అర్జున్ ఇంటిపై దాడికి దిగారు. ఈ ఘటనలో ఆరుగురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

## ముగ్గురు ఖలిస్తానీ ఉగ్రవాదులు మృతి



న్యూఢిల్లీ : ఉత్తరప్రదేశ్‌లోని పిలిభిత్‌లోని పురాన్‌పూర్ ప్రాంతంలో సోమవారం తెల్లవారుజామున భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. గురుదాస్‌పూర్ పోలీస్‌స్టేషన్‌పై గ్రెనేడ్ దాడికి పాల్పడిన ముగ్గురు ఖలిస్తానీ ఉగ్రవాదులు ఈ ఎన్‌కౌంటర్‌లో మరణించినట్లు పంజాబ్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ తెలిపారు. యుపి, పంజాబ్ పోలీస్ బృందాలు సంయుక్తంగా ఎన్‌కౌంటర్‌లో పాల్గొన్నాయని, ఈ కాల్పుల్లో ఇద్దరు పోలీసులకు కూడా గాయాలయ్యాయని అన్నారు. నిందితులను పంజాబ్‌లోని గురుదాస్‌పూర్‌కు చెందిన గుర్విందర్ సింగ్ (25), వీరేందర్ సింగ్ అలియాస్ రవి (23), జన్‌ప్రీత్ సింగ్ అలియాస్ ప్రతాప్‌సింగ్ (18)లుగా గుర్తించారు. వీరు ముగ్గురు ఇటీవల గురుదాస్‌పూర్ పోలీస్ చెక్‌పాయింట్‌పై గ్రెనేడ్ దాడికి పాల్పడ్డారని అన్నారు. ఎన్‌కౌంటర్‌లో తీవ్రగాయాలైన వారిని ఆస్పత్రికి తరలించామని, చికిత్స పొందుతూ మరణించారని ఉత్తరప్రదేశ్ (లా అండర్ ఆర్డర్) అదనపు డైరెక్టర్ ఓ ప్రక టనలో తెలిపారు. వారి నుండి రెండు ఎకె-47 రైఫిళ్లు, రెండు గ్లాక్ పిస్టల్స్, భారీ మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నామని అన్నారు.

## నేడు సూర్యుడికి అత్యంత దగ్గరగా 'నాసా' పార్కర్



న్యూయార్క్ : సూర్యుడికి అత్యంత సమీపానికి వెళ్లిన స్పేస్‌క్రాఫ్ట్‌గా 'నాసా' పార్కర్ సోలార్ ప్రోబ్ రికార్డు సృష్టించబోతోంది. సూర్యగోళంపై పరిశోధనల కోసం అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ 2018లో అంతరిక్ష నౌకను ప్రయోగించింది. అప్పటినుంచి సూర్యుడి దిశగా సుదీర్ఘ ప్రయాణం సాగిస్తూనే ఉంది. మంగళవారం ఇది లోకబాంధవుడికి అత్యంత సమీపంలోకి వెళ్లనుంది. అంటే భాస్కరుడి ఉపరితలం నుంచి 3.8 మిలియన్ మైళ్ల (6 మిలియన్ కిలోమీటర్లు) దూరానికి చేరుకుంటుంది. ఒక ఫుట్‌బాల్ మైదానాన్ని ఊహించుకుంటే ఒకవైపు సూర్యుడు, మరోవైపు భూమి ఉంటాయని, 4 యార్డ్ లైన్ వద్ద పార్కర్ ఉంటుందని నాసా సైంటిస్టు జో వెస్ట్‌లేక్ చెప్పారు. సూర్య భగవానుడికి ఇంత సమీపంలోకి వెళ్లిన అంతరిక్ష నౌక ఇప్పటిదాకా ఏదీ లేదు. సూర్యుడికి దగ్గరిగా వెళ్లిన తర్వాత పార్కర్ నుంచి సమాచారం నిలిచిపోనుంది. అప్పుడు దాని పరిస్థితి ఏమటన్నది అంచనా వేయలేకపోతున్నారు. క్షేమంగా వెనక్కి వస్తుందా ? లేక ఏదైనా జరుగుతుందా ? అనే ఉత్కంఠ నెలకొంది. ఇప్పటిదాకా రూపొందించిన అంతరిక్ష నౌకల్లో పార్కర్ అత్యంత వేగవంతమైనది. ఇది గంటకు 6.90 లక్షల కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తుంది. సూర్యుడి నుంచి వెలువడే ఉష్ణానికి దెబ్బతినకుండా బలమైన హీట్ షీల్డ్ అమర్చారు. ఇది 1,371 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతను కూడా తట్టుకోగలదు. సూర్యుడికి దగ్గరగా వెళ్లిన తర్వాత వచ్చే ఏడాది సెప్టెంబర్ దాకా అదే కక్ష్యలోకి సూర్యుడి చుట్టూ పరిభ్రమిస్తుంది. సూర్యుడి ఉపరితలం కంటే కరోనా ఎందుకు వందల రెట్లు ఎక్కువ వేడిగా ఉంటుందన్న సంగతి తెలుసుకోవడానికి పార్కర్ తగిన సమాచారం ఇస్తుందని నాసా సైంటిస్టులు భావిస్తున్నారు.

# సింగరేణి.. సినర్జీ

**ఒకప్పుడు బొగ్గు ఉత్పత్తికే సింగరేణి పరిమితం**
**థర్మల్ విద్యుత్ రంగంలో వేగంగా విస్తరణ**
**సోలార్ పవర్‌తో నెట్ జీరో దిశగా అడుగులు**
**బహుముఖంగా విస్తరిస్తూ సినర్జీగా రూపాంతరం**

భద్రాద్రి కొత్తగూడెం/గోదావరిఖని: తెలంగాణ కొంగు బంగారం సింగరేణి సంస్థ కీర్తి దశదిశలా వ్యాపిస్తోంది. వందేళ్లకు పైగా బొగ్గు ఉత్పత్తికే పరిమితమైన సింగరేణి.. ఇప్పుడు బహుముఖంగా విస్తరిస్తోంది. థర్మల్, సోలార్, రియల్టీ.. ఇలా బహుముఖంగా విస్తరిస్తూ సింగరేణి సినర్జీగా మారుతోంది. ఈ సంస్థ ఏటా డిసెంబర్ 23న సింగరేణి డే జరుపుకుంటోంది. ఈ నేపథ్యంలో సింగరేణి సంస్థ అభివృద్ధిపై సాక్షి ప్రత్యేక కథనం..

**థర్మల్‌తో మొదలు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లెందు దగ్గర 1870లో మొదలైన బొగ్గు తవ్వకం.. ఆ తర్వాత గోదావరి లోయ ప్రాంతాలకు విస్తరించింది. అయితే, 1920 డిసెంబర్ 23న సింగరేణి కాలరీస్ పేరుతో లాంఛనంగా ఈ సంస్థ ప్రారంభమైంది. ప్రస్తుతం 18 ఓపెన్‌కాస్ట్, 22 భూగర్భ గనుల్లో బొగ్గు ఉత్పత్తి జరుగుతోంది. ఈ ఆర్థిక సంవత్సరంలో 72 మిలియన్ టన్నుల బొగ్గును ఉత్పత్తి చేయాలని సంస్థ లక్ష్యంగా పెట్టుకుంది. ఈ సంస్థ పరిధిలో 39,600 మంది కార్మికులు పని చేస్తున్నారు. సింగేణి బొగ్గులో 80 శాతం మేరకు థర్మల్ విద్యుత్ కేంద్రాలకే సరఫరా అవుతోంది. బయట సంస్థలకు బొగ్గు సరఫరా చేయడంతో పాటు సొంతంగా విద్యుత్ తయారు చేయాలని 2010లో సంస్థ నిర్ణయించింది. ఈ మేరకు 1,200 మెగావాట్ల సామర్థ్యంతో సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ (ఎస్‌టీపీపీ) మంచిర్యాల జిల్లా జైపూర్‌లో 2016లో ప్రారంభమైంది. అనతి కాలంలోనే థర్మల్ విద్యుత్ ఉత్పత్తితో అనేక రికార్డులు ఎస్‌టీపీపీ సొంతమయ్యాయి. దీంతో ఇక్కడే మరో 800 మెగావాట్ల కొత్త ప్లాంట్ నిర్మాణం మొదలుపెట్టింది. ఎస్‌టీపీపీ నుంచి వచ్చిన సానుకూల ఫలితాల కారణంగా కొత్తగా రామగుండంలో 1,600 మెగావాట్ల సామర్థ్యం కలిగిన విద్యుత్ ప్లాంట్ నిర్మాణానికి అడుగులు వేస్తోంది. ఒడిశాలోని నైనీలో బొగ్గు ఉత్పత్తి ప్రారంభమైన తర్వాత అక్కడ కూడా 1,200 మెగావాట్ల సామర్థ్యంతో పిట్ హెడ్ థర్మల్ పవర్ స్టేషన్ నిర్మాణానికి ప్రణాళిక సిద్ధమైంది.

**నెట్ జీరో దిశగా..**

సంప్రదాయేతర విద్యుత్ ఉత్పత్తిలో భాగంగా 2018లో తొలిసారిగా రామగుండం 3 ఏరియాలో సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్‌ను సింగరేణి ప్రారంభించింది. ఆ తర్వాత సంస్థ విస్తరించిన 11 ఏరియాల పరిధిలో విరివిగా సోలార్ ప్లాంట్లు ఏర్పాటుచేస్తోంది. ప్రస్తుతం సంస్థ సోలార్ విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 272 మెగావాట్లకు చేరుకుంది. మరో 22 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్ ప్రారంభానికి సిద్ధంగా ఉంది. ఇది కూడా అందుబాటులోకి వస్తే సింగరేణి సోలార్



విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 810 మిలియన్ యూనిట్లకు చేరుకుంటుంది. మరోవైపు 750 మిలియన్ యూనిట్ల విద్యుత్‌ను సంస్థ ఉపయోగిస్తోంది. దీంతో అతి త్వరలో నెట్ జీరో సంస్థగా సింగరేణి మారనుంది. మరో 250 మెగావాట్ల సామర్థ్యం కలిగిన ప్లాంట్ల నిర్మాణం వివిధ దశల్లో ఉంది.

**ఫ్లోటింగ్ సోలార్**

మంచిర్యాల జిల్లా జైపూర్‌లో ఉన్న వాటర్ రిజర్వాయర్‌పై 15 మెగావాట్ల సామర్థ్యం కలిగిన ఫ్లోటింగ్ సోలార్ పవర్ ప్లాంట్‌ను 2023 జనవరిలో సంస్థ ప్రారంభించింది. త్వరలోనే మానేరు జలాశయం (300 మెగావాట్లు), మల్లన్నసాగర్ (2, 250 మెగావాట్లు) మొత్తంగా కొత్తగా మరో 800 మెగావాట్ల సామర్థ్యం కలిగిన ఫ్లోటింగ్ సోలార్ పవర్ ప్లాంట్ల స్థాపనకు సంస్థ సిద్ధమవుతోంది.

**మరిన్ని ప్రయోగాలు**

రామగుండం, ఇల్లెందులో సుమారు 600 మెగావాట్ల సామర్థ్యం కలిగిన ప్లాంట్లు నెలకొల్పేందుకు ఇప్పటికే ప్రణాళిక సిద్ధం చేసింది. మందమర్రిలో బ్యాటరీ ఎనర్జీ స్టోరేజీ సిస్టమ్ ప్రయోగాత్మకంగా ప్రారంభించింది. మణుగూరు ఏరియాలో జియో థర్మల్ పవర్ ప్లాంట్ ఏర్పాటుకు కృషి చేస్తోంది. థార్ ఎడారి ప్రాంతంలో సోలార్, విండ్ పవర్ ప్లాంట్ల స్థాపన విషయంలో రాజస్థాన్ ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతోంది. ఇవే కాకుండా లిథియం మైనింగ్‌పై కూడా సింగరేణి దృష్టి సారించింది. రియల్టీ రంగంలో అడుగు పెడుతూ గోదావరిఖనిలో రూ.12 కోట్లు, కొత్తగూడెంలో రూ.4.5 కోట్ల వ్యయంతో కమర్షియల్ కాంప్లెక్స్‌ల నిర్మాణానికి సిద్ధమవుతోంది. గ్రీన్‌హైడ్రోజన్, అమ్మోనియం నైట్రేట్ తయారీ, కార్బన్ డై యాక్సైడ్ నుంచి మిథనాల్ ఉత్పత్తికి చర్యలు తీసుకుంటోంది. కొత్తగూడెంలో వెంకటేశ్ గని, ఇల్లందులో జవహర్ గని తవ్వకానికి అనుమతులు సాధించింది.

**పెరుగుతున్న కాంట్రాక్టీకరణ..**

సింగరేణిలో ఏటా పర్మినెంట్ కార్మికుల సంఖ్య తగ్గుతోంది. 1990కి ముందు రెగ్యులర్ కార్మికుల సంఖ్య సుమారు 1.20 లక్షలకు పైగా ఉంటే.. ఈ ఏడాది 39,600కు పడిపోయింది. ఇదే సమయంలో కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ కార్మికుల సంఖ్య 30 వేలకు పెరిగింది. ఈ ఏడాది సంస్థ 2,165 ఉద్యోగాలను భర్తీ చేసింది. ఇందులో 798 ఎక్స్‌టర్నల్, 1,367 కారుణ్య నియామకాలు ఉన్నాయి. కార్మికుల డిపెండెంట్ల వయోపరిమితిని 40 ఏళ్లకు పెంచటంతో దాదాపు 200 మందికి తక్షణమే లబ్ధి చేకూరింది. సివిల్, ఓవర్ బర్డెన్, కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ పద్ధతిలో 80 శాతానికి పైగా స్థానికులకు అవకాశం కల్పించారు. పంచ్ ఎంట్రీ పద్ధతి ద్వారా అడ్రియాల గని జీవితకాలాన్ని మరో 30 ఏళ్లకు పెంచారు.

**రూ.కోటి ప్రమాద బీమా**

కార్మికులకు సింగరేణి సంస్థ రూ.కోటి ఉచిత ప్రమాద బీమా సౌకర్యం కల్పిస్తోంది. ఈ మేరకు గత ఫిబ్రవరి 27న యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హెచ్‌డీఎఫ్‌సీతో ఒప్పందం చేసుకుంది. కాంట్రాక్టు కార్మికుడికి కుటుంబానికి రూ.30 లక్షల పరిహారం అందించేలా ఒప్పందం చేసుకుంది. రామగుండం, మందమర్రిలో నిరుద్యోగులకు నైపుణ్య శిక్షణ సెంటర్లు ఏర్పాటు చేసింది. పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే యువతకు రూ.40 కోట్లు కేటాయించి శిక్షణ ఇవ్వాలని నిర్ణయించింది. కార్మికుల పిల్లలకు సీబీఎస్‌ఈ విధానంలో విద్యాబోధన చేసేందుకు ఆర్జీ%-%2, శ్రీరాంపూర్ ఏరియాల్లోని సింగరేణి పాఠశాలలను ఎంపికచేశారు. కార్మికులు, వారి కుటుంబ సభ్యులకు కార్పొరేట్ వైద్యం అందించేందుకు కొత్తగూడెం, గోదావరిఖని ఏరియా ఆస్పత్రులను ఆధునీకరిస్తోంది. గుండె వ్యాధిగ్రస్తుల కోసం క్యాథ్‌ల్యాబ్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. సొంతంగా 10 పెట్రోల్ బంకులు ఏర్పాటు చేస్తోంది.

**రూ.796 కోట్ల లాభాల వాటా**

సింగరేణి ఈ ఏడాది సాధించిన లాభాల్లో రూ.796 కోట్లను ఉద్యోగులకు వాటాగా అందించింది. కంపెనీ చరిత్రలోనే ఇది అత్యధికమని అధికారులు పేర్కొంటున్నారు. ఈ సారి కాంట్రాక్టు కార్మికులకూ రూ.5 వేల చొప్పున అందజేశారు.

# దేశం పాడిన గాయకుడు



కిశోర్ కుమార్ మీద సంజయ్ గాంధీ కినుక వహించాడు. 'ఇరవై సూత్రాల పథకం' ప్రచారం కోసం దూరదర్శన్ లో మొదలెట్టిన 'గీతోం భరీ షామ్'లో పాడమని కిశోర్‌ని సంజయ్ గాంధీ ఆదేశించాడు. డబ్బులు లేకుండా కిశోర్ పాడడు. ఆదేశిస్తే అసలు పాడడు. దాంతో కిశోర్ గొంతుకు రేడియోలో తాళం పడింది. సినిమాల్లో పాడిస్తే ఏం గొడవోనని నిర్మాతలు వెనక్కి తగ్గారు. 'ఆరాధన' సూపర్ హిట్ తర్వాత కిశోర్‌కు వచ్చిన తిప్పలు ఇవి. అప్పుడు కొంతమంది రఫీ దగ్గరకు వచ్చి 'కిశోర్‌కు శాస్తి జరిగింది. ఈ కాలాన్ని ఉపయోగించుకోండి' అన్నారు. రఫీ ఏం మాట్లాడలేదు. ఢిల్లీ వెళ్లి సంజయ్‌ను కలిశాడు. 'మీరు కిశోర్ మీద బ్యాన్ ఎత్తేయండి. అందుకు బదులుగా ఒకటి కాదు పది ప్రోగ్రామ్‌లు చేసిస్తాను' అన్నాడు. ఆ వెంటనే నౌషాద్‌ను వెంటబెట్టుకుని దూరదర్శన్‌లో ప్రోగ్రామ్ ఇచ్చాడు. కిశోర్ బ్యాన్ పోయింది. పత్రికలు కూడా కిలాడీవి. రాజేష్ ఖన్నా స్టార్‌డమ్‌తో కిశోర్ గొంతు గిరాకీలోకి రాగానే 'రఫీ పని అయిపోయింది' అని రాయడం మొదలెట్టారు. రికార్డింగులు లేక రఫీ గోళ్లు గిల్లుకుంటున్నాడని రాశారు. కిశోర్ తైనాతీలు ఇవన్నీ తెచ్చి కిశోర్‌కి చూపించారు. కిశోర్ సంతోషించాడా? ప్రెస్‌మీట్ పెట్టి 'ఇలాంటి వెధవ రాతలు మానండి. ఆయనంటే నాకు చాలా గౌరవం. మీరు ఎవర్ని గెలిపించి ఎవర్ని ఓడిస్తారు?' అన్నాడు. ఈ ఇద్దరిని కొంతమంది ఫలానా మతం అనుకుంటారు. ఈ ఇద్దరు మాత్రం ఈ దేశవాసులు. రామ్, రహీమ్‌ల సన్మతి ఎరిగినవారు. రంజాను మాసంలో రికార్డింగుకు వచ్చి 'హుక్కే మే ధువా' (హుక్కా పొగ) అనే పదం చూసి పాడనన్నాడు రఫీ ఉపవాసానికి భంగమని. మతం అంటే అంత నిష్ఠ. సాటి మతం పట్ల? అంతే నిష్ఠ. 'మన్ తర్‌పత్ హరి దర్శన్ కో ఆజ్'.... 'బైజూ బావరా'లో రఫీ పాడితే కన్నీరు ఆగదు వినేవారికి. ఆ కాలంలో అనేక ఆలయాల్లో ఇది ప్రభాతగీతం. దీనిని పాడింది, రాసింది, స్వరం కట్టింది... రఫీ, షకీల్ బదాయునీ, నౌషాద్. 'నా గొంతు రొటీన్ అవుతోంది. నాకు భజనలు పాడాలని ఉంది' అని రఫీ వస్తే ఖయ్యాం ఆ కోరిక మన్నించి భజనలు పాడించి అపురూపమైన రికార్డు విడుదల చేశాడు. 'రఫీ గొంతులో దేవుడు ఉన్నాడు' అని అందరూ అనేవారే. ఆ దేవుడు అల్లాయా, ఈశ్వరుడా వెతకడం అల్పుల పని. 1950-70ల మధ్య మన దేశ సినీ సంగీతం దాదాపు అన్ని భాషల్లో స్వర్ణయుగం చూసింది. సినిమా - దేశవాసులను కలిపే కొత్త మతం అయ్యింది. కళాకారులు వినోద ఉల్లాసాలకే కాదు సామ రస్య, సౌభ్రాతృత్వాలకు ప్రవక్తలుగా మారారు. దేశ విభజన చేదు నుంచి జనాన్ని బయట పడేయడానికి గుర్తెరిగి బాధ్యతగా నడుచుకున్నవారే అందరూ! 'తూ హిందు బనేగా నా ముసల్మాన్ బనేగా ఇన్‌సాన్ కీ ఔలాద్ హై ఔలాద్ బనేగా'... (నువ్వు హిందువువి కావద్దు, ముసల్మానువి కావద్దు, మనిషిగా పుట్టినందున మనిషిగా మిగులు) అని సాహిర్ రాయగా రఫీ పాడి చిరస్మరణీయం చేశాడు. మదన్ మోహన్ ట్యూన్ చేసిన 'కర్‌చలే హమ్ ఫిదా'... రఫీ పాడితే నేటికీ సరిహద్దు సైనికులకు తేజోగీతమే. గాంధీజీని బలిగొన్నారన్న వార్త తెలియగానే సంగీత దర్శకులు హన్స్‌లాల్-భగత్‌రామ్, గీతకర్త రాజేంద్ర కిషన్ కలిసి ఆయనకు నివాళిగా 'సునో సునో అయ్ దునియావాలో బాపు కీ ఏ అమర్ కహానీ' రూపొందిస్తే ఇంకెవరు పాడతారు రఫీ తప్ప! బాపు పాదాల ఎదుట పారిజాతాల కుప్ప గదా ఈ పాట. సరళత్వము, తీయదనము, స్వచ్ఛత... వీటిని ప్రదర్శించడం ద్వారా ముప్పై ఏళ్ల పాటు పాడి కోట్ల మంది అభిమానులను పొందిన అమృత గాయకుడు రఫీ. 'సుహానీ రాత్ ఢల్ చుకీ, 'చౌద్‌వీ కా చాంద్ హో', 'బహారో ఫూల్ బర్సావో', 'ఓ దునియా కే రఖ్‌వాలే', 'ఖోయా ఖోయా చాంద్', 'దీవానా హువా బాదల్', 'క్యా హువా తేరా వాదా'... ఈ పాటలకు అంతూ పొంతూ ఉందా? కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు... ఏ ప్రాంతమో ఏ భాషో... అందరూ రఫీ అభిమానులు. రోజువారీ పనిలో, కాయకష్టంలో, సేద తీరే వేళ, వేడుకల్లో రఫీ.. రఫీ... రఫీ! కూతురిని అత్తారింటికి సాగనంపేటప్పుడు ప్రతి తండ్రి తలుచుకుని ఉద్వేగాశ్రువులు రాల్చే పాట 'బాబుల్ కి దువాయే లేతీ జా'... షంషాద్ బేగం, గీతాదత్, లతా, ఆశా... అందరూ రఫీకి జోడీలే. దిలీప్ కుమార్, దేవ్ ఆనంద్, షమ్మీ కపూర్, అమితాబ్... అందరూ అభినయకర్తలే. రఫీ పాడటంతో సగం నటన. మిగిలిన సగమే వీరు చేయాల్సి వచ్చేది. 55 ఏళ్లకు మరణించాడు రఫీ. రేపటి డిసెంబర్ 24కు శత జయంతి. అయినా ఇన్నాళ్లకూ కాసింత కూడా మరపునకురాని సుర గాయకుడు. పాటనూ, ప్రేమనూ పంచి అందరి చేత 'రఫీ సాబ్' అనిపించుకున్నవాడు. ఆయన మృతదేహం ఆస్పత్రిలో ఉంటే 'భూపిందర్ సింగ్ - రఫీ తమ్ముడు' అని సంతకం పెట్టి ఇంటికి చేర్చిన గాయకుడు భూపిందర్‌ది ఏ మతం? చనిపోయిన అన్న రఫీది ఏ మతం? ఆ రోజు ఆకాశం నుంచి ఆగని వర్షం. ఇసుక వేస్తే రాలని జనం. గాంధీ గారు మరణించినప్పుడు ఇంత జనం వచ్చారట. రఫీ శత జయంతి ముగియనున్న ఈ వేళ అందరం వెలికి తీయవలసింది, జాగృత పరచవలసినది ఆయన పంచిన ఈ ప్రేమనే, ప్రేమమయ గీతాలనే! విద్వేష గీతాన్ని ఎవరు ఆలపించాలనుకున్నా కావలించుకుని వినిపిద్దాం రఫీ గీతం - జిందాబాద్ జిందాబాద్ అయ్ మొహబ్బత్ జిందాబాద్. జీతే రహెూ రఫీ సాబ్! అభీనా జావో ఛోడ్‌కర్ కె దిల్ అభీ భరా నహీ...

# పుస్తకాల రుతువు




ఒక్క పుస్తకం తోడుంటే.. అనంత జ్ఞానం మనతో ఉన్నట్టే. అలసిపోయిన బాటసారికి చల్లని చెట్టు నీడ దొరికితే.. ఆ చెట్టుకు తియ్యటి పండ్లు ఉంటే..! అలా ఉంటుంది పుస్తకాలతో నేస్తం.. అక్షరాలతో సహవాసం. శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం ఎంత పెరిగినా పుస్తకాలు డిజిటల్ రూపంలోకి మారినా పుస్తకాన్ని స్పర్శించే అనుభూతి పఠనంతో వచ్చే జ్ఞానం శాశ్వతం. పుస్తకం మనకు విజ్ఞానం, వినోదం అందిస్తూ కొత్త ఆలోచనల ప్రపంచంలోకి తీసుకెళుతుంది. ఊహాశక్తిని పెంచి మరింత జ్ఞానవంతం చేస్తుంది. పుస్తకం నిజమైన నేస్తం. పుస్తకం ఒక నిధి. భాషకూ, భావానికీ, వ్యక్తీకరణకూ ప్రధాన వారధి. తరతరాలుగా జ్ఞాన పరంపరను వారసత్వంగా అందిస్తున్న మాధ్యమం. మానవ జీవన సాంస్కృతిక పరిణామ క్రమంలో పుస్తకం పోషించిన పాత్ర చాలా గొప్పది, విశిష్టమైనది కూడా. ప్రపంచంలోని వందలాది భాషల్లో భావాల పరిణామాలను, ఉద్యమాలను, ఉద్వేగాలను, విలువలను ఒక్కటేమిటి మనిషి సమస్త మార్పులనూ పుస్తకం తనలో నిబిడీకృతం చేసుకొని సాక్షీభూతంగా నిలబడింది. అలాంటి పుస్తకాలు అనేకమందికి విస్తృతంగా చేరడం అత్యంత అవసరం. అందుకే అక్షరాల కుప్పల్ని పోసి, తలా ఇంత జ్ఞానాన్ని పంచుకుందాం రండి అని అందరినీ ఆహ్వానిస్తుంది' హైదరాబాద్ బుక్ ఫెయిర్'. ఈ ఏడాది చివరి మజిలీలో భాగ్యనగరంలో అక్షరాల విందు భోజనాల్ని ఆరగించి బుద్ధి బలశాలులమవుదాం. విశాల విశ్వాన్ని ఓ పుస్తకాల గదిగా కుదించాలన్నా.. పుస్తకాల గదిలోనే ఓ విశాల విశ్వాన్ని సృష్టించాలన్నా అక్షరానికే సాధ్యం. 'పుస్తకంలో మునిగిన మనిషి పుట్టలో మునిగిన ముని' అని ఆరుద్ర చమత్కారం. మనసును సానబెట్టుకొనే చందనపు చెక్క గ్రంథం. పుస్తకాలు కొత్త ఆలోచనలను నింపుతాయి. అనుభూతులతో, ఆనందాలతో జీవితమంతా పరుచుకుంటాయి. అక్షరమంటేనే క్షయం లేనిది. ఒక మంచి పుస్తకం చదవడంలో ఉన్న ఆనందం అనుభవించిన వాళ్లకే తెలుస్తుంది. పుస్తకం అమ్మలా లాలిస్తుంది. నాన్నలా ఆదరిస్తుంది. గురువులా హితబోధ చేస్తుంది. ఒంటరి తనంలో స్నేహితుడిలా అక్కున చేర్చుకుంటుంది. ఒక కొత్త బలం సమకూరుస్తుంది. మనకెదురయ్యే సవాళ్లకు సమాధానాలనూ అందిస్తుంది. ఓదారుస్తుంది. అనేక జీవితాల అనుభవాల సారాన్ని తెచ్చి చేతుల్లో పెడుతుంది. మనల్ని పురికొల్పుతుంది. చైతన్యపరుస్తుంది. ప్రేరణనిస్తుంది. ప్రేమనూ పంచుతుంది. అందుకే పుస్తకం మన మస్తకాలకు పదునుపెట్టే ఆయుధం. అయితే అన్ని పుస్తకాలూ చదవాల్సినయే అయినా మంచి పుస్తకాలను ఎంచుకోవటం ముఖ్యమైన విషయం. మూఢత్వంలోకి దింపే పుస్తకాలూ వుంటాయి. విశ్వాసాల పేర మనుషుల్నీ విభజననూ, విభేదాన్ని పెంచే రచనలు కూడా ఉంటాయి. జాగ్రత్త వహించాల్సిందే. ఏ పుస్తకాలు నిజమైన జ్ఞానాన్ని అందిస్తాయో, మనసును వికసింపజేస్తాయో ఏరుకోవాల్సిందే మరి. అందుకోసం కసరత్తుచేయాలి. పుస్తకాలు మనం చదవాల్సిందే. అయితే మన సమాజ వాస్తవికత, పరిస్థితుల సమగ్రత ఏ పుస్తకాల్లో దొరుకుతాయో వెతుక్కోవాలి. కేవలం పుస్తకపూజ పనికిరాదు. ఆచరణశీలమైన అధ్యయనం అలవర్చుకోవాలి. ఈ సూపర్ టెక్నాలజీ పరుగులో, ఒత్తిడిలో పడి మనుషులు కోల్పోతున్నదేమిటో ఇప్పుడిప్పుడే గ్రహిస్తున్నారు యువకులు. ఇప్పుడు నవతరంలో రచనలు చేస్తున్న వాళ్లు పెరుగుతున్నారు. మానవసంబంధాలలో వచ్చిన మార్పులను, ఎదురౌతున్న సవాళ్లనూ సృజనాత్మకంగా చెబుతున్నారు. వారి ఆలోచనలెలా ఉన్నాయో వినాలి. అందుకు ఇదో సందర్భం. పిల్లలకు, పెద్దలకు, విద్యార్థులకు, ఉపయోగపడే వేలవేల పుస్తకాలు ఒక్క ప్రాంగణంలోకి వస్తున్న సమూహపు సమయాన సందర్భనే ఒక ఉత్సవం. పుస్తకాలే కాదు మనుషులు కలుస్తారు. సాహిత్య చర్చలు, కొత్త కొత్త ఆవిష్కరణలు, భావాల కలబోతలు, కవులు, రచయితలు, సృజనకారులు, మరి ముఖ్యంగా పుస్తకప్రియులు కలుస్తారు. అందుకే అది పుస్తకాల పండుగ. పరిమళాలు వెదజల్లును నిండుగా. 'చిరిగిన చొక్కా అయినా తొడుక్కో..కానీ, ఒక కొత్త పుస్తకం కొనుక్కో'మన్న సంస్కర్తల పిలుపు జ్ఞానసమాజ నిర్మాణం కోసం ఇచ్చిందే. అందుకే పుస్తకాల పండుగలు వర్ధిల్లాలి!. పుస్తకం ఆనందాన్నిస్తుంది, అలవాట్లను మారుస్తుంది. మంచి స్నేహితుడిలా జీవితానికి మార్గనిర్దేశం చేస్తుంది. తరాల మధ్య వారధి వేస్తుంది. వ్యక్తిత్వాలను తీర్చిదిద్దుతుంది. అందుకే పుస్తక పఠనాన్ని మన దినచర్యలో భాగం చేసుకోమంటూ జ్ఞాన సమాజ నిర్మాణానికి నేను సైతం అంటూ కదులుదాం. అక్షరాలన్నీ కూడబలుక్కొని, ఒక్కచోట చేరి పండుగ చేసుకుంటుంటే.. ఆ సందడే వేరు%౯ా% ఆ కిక్కే వేరు. రుతువులన్నీ ఒక్కచోట చేరినట్లు%౯ా% పుస్తకాలన్నీ ఒక్కచోట చేరితే%౯ా% అదే పుస్తకాల రుతువు.

## సిద్ధాంత కారణాలు కాదు..
## కేవలం రాజకీయాధికారం కోసమే మహాయతి కూటమి




ముంబయి : ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మహాయతి కూటమి ఘన విజయం సాధించింది. మరోసారి ఆ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చింది. తాజాగా మహాయతి కూటమిపై శివసేన (యుబిటి) ఎంపి సంజరురౌత్ మండిపడ్డారు. సిద్ధాంత కారణాల వల్ల కాదు.. కేవలం రాజకీయాధికారం కోసమే మహాయతి సంకీర్ణ కూటమి కలిసి ఉంది అని ఆయన అన్నారు. సోమవారం సంజరురౌత్ మీడియాతో మాట్లాడుతూ.. 'మేము సైద్ధాంతాక అంశాలపై ఏకాభిప్రాయంతోనే కలిసి ఉన్నామని వారు చెప్పినప్పటికీ అది అవాస్తవం. వారు కేవలం రాజకీయాధికారం కోసం మాత్రమే ఒక్కటయ్యారు. వారు తమ పార్టీ ఆర్థిక అవసరాలు తీర్చడానికే ఆలోచించారు. ఆ తర్వాత ప్రభుత్వం ఏర్పాటు దిశగా కలిసివచ్చారు' అని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆయన ఎన్నికల ఫలితాల తర్వాత వెంటనే ప్రభుత్వం ఏర్పడలేదు. చర్చల అనంతరం ప్రభుత్వం ఏర్పడింది. ఒక నెల తర్వాత మంత్రిత్వశాఖలు కేటాయింపులు జరిగాయి. నిన్న (ఆదివారం) కేటాయించిన గార్డియన్ మంత్రుల పోస్టులపైనే ప్రస్తుతం చర్చ జరుగుతోంది. గార్డియన్ మినిస్టర్స్ వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదు. ఎందుకంటే వారు తమ స్వప్రయోజనాల కోసమే అధికారంలో ఉంటారు. అధికారంలో మరికొంతకాలం కొనసాగడానికి ఇదొక మార్గం. కోట్ల విలువైన మైనింగ్ కంపెనీలను కాపాడుకోవడానికే మంత్రి పదవులు అవసరం. వారు పదవుల్లో ఉన్నా.. నక్సలిజాన్ని అంతం చేయరు. మరాఠీ కుటుంబాలకు న్యాయం చేయరు అని ఆయన విమర్శించారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళి మార్పులపైనా ఆయన స్పందించారు. ఎన్నికల నియమావళిని మారిస్తే.. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమే అని అన్నారు.

## విశాఖ తీరానికి సమీపంలో అల్పపీడనం..



విశాఖపట్నం : పశ్చిమ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం బలహీనపడి తీరానికి సమీపంలోనే ఉందని విశాఖ తుపాను హెచ్చరికల కేంద్రం సోమవారం వెల్లడించింది. దీంతో ఆకాశం మేఘావృతమైందని, మరో రెండు రోజులపాటు ఇదే వాతావరణం కొనసాగే అవకాశం ఉందని పేర్కొంది. అల్పపీడన ప్రభావంతో సోమవారం నుండి గురువారం వరకు రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయని పేర్కొంది. 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశముందని వెల్లడించింది. విశాఖ పోర్టులో మూడో నెంబర్ సాధారణ ప్రమాద హెచ్చరిక కొనసాగుతోంది. గురువారం వరకు మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లవద్దని హెచ్చరించింది. సుమారు వారం రోజులుగా అల్పపీడనం ప్రయాణిస్తోంది. ఉత్తర భారత్ నుండి వీచే పశ్చిమ గాలుల ప్రభావంతో వాయుగుండం ఉత్తర కోస్తా తీరం వైపు దూసుకువచ్చిందని నిపుణులు అంచనా వేస్తున్నారు.

## ఇండ్లను ఢీకొట్టి కుప్పకూలిన విమానం - 10మంది మృతి




బ్రెజిల్ : విమానం కుప్పకూలి ఒకే కుటుంబానికి చెందిన 10మంది ప్రయాణీకులు మృతి చెందిన విషాద ఘటన బ్రెజిల్ లో జరిగింది. బ్రెజిలియన్ సివిల్ డిఫెన్స్ అధికారుల వివరాల మేరకు . టూరిస్టులతో వెళుతున్న చిన్న విమానం అదుపుతప్పి పర్వత ప్రాంతంలోని పాపులర్ టూరిస్టు డెస్టినేషన్‌గా ఉన్న గ్రామడోలో ఇండ్లను ఢీకొట్టింది. ఆ తర్వాత బిల్డింగ్‌లోని కింది ఫ్లోర్‌లో ఉన్న మొబైల్ ఫోన్‌లు అమ్మే షాపులోకి విమానం దూసుకుపోయింది. ఈ ప్రమాదంలో విమానంలో ఉన్న ఒకే కుటుంబానికి చెందిన 10 మంది ప్యాసింజర్లు అక్కడికక్కడే మృతి చెందారు. విమానం పడిన చోట బిల్డింగ్స్ లో ఉన్న మరో 17 మందికి తీవ్ర గాయాలయ్యాయి. గాయపడినవారందరినీ ఆసుపత్రికి తరలించారు. విమానంలో ఉన్న ప్రయాణికులందరూ సంఘటన ప్రదేశంలోనే మరణించారని అధికారులు తెలిపారు. ఇది పర్యాటకులకు చాలా ఇష్టమైన ప్రదేశం అని, మరికొన్ని రోజుల్లో క్రిస్మస్ వేడుకల నేపథ్యంలో ఇక్కడికి టూరిస్టుల తాకిడి పెరిగిందని తెలిపారు.

## తైవాన్‌కు అమెరికా సైనిక సాయాన్ని తీవ్రంగా ఖండించిన చైనా



బీజింగ్: తైవాన్ జలసంధిలో శాంతి, సుస్థిరతలను దెబ్బతీసే అమెరికా యత్నాలను చైనా తీవ్రంగా ఖండించింది. తైవాన్‌కు సైనిక సాయం, ఆయుధాల అమ్మకాలను వెంటనే ఆపాలని డిమాండ్ చేసింది. శనివారం తైవాన్‌కు 571.3 మిలియన్ డాలర్ల విలువైన సైనిక సహాయాన్ని వైట్‌హౌస్ ప్రకటించడంపై చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి ఆదివారం నాడిక్కడ ఒక ప్రకటన చేస్తూ, అమెరికా రక్షణ మంత్రిత్వ శాఖ 295 మిలియన్ల విలువైన ఆయుధాలను తైవాన్‌కు అమ్మేందుకు ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయం 'తైవాన్ స్వాతంత్ర్యానికి మద్దతు ఇవ్వబోమన్న అమెరికన్ నేతలు గతంలో ఇచ్చిన హామీని ఉల్లంఘించడమేనని" చైనా విదేశాంగ శాఖ ప్రతినిధి చెప్పారు. అమెరికా తీసుకున్న ఈ చర్య 'తైవాన్ స్వాతంత్ర్య' వేర్పాటువాద శక్తులకు తప్పుడు సంకేతాన్ని పంపుతుందని అన్నారు. చైనాకు చెందిన తైవాన్ ప్రాంతానికి మిలిటరీ సాయం, ఆయుధాల సరఫరాలకు ఆమోదం తెలపడం ద్వారా, ఒక చైనా సూత్రాన్ని, మూడు చైనా-అమెరికా సంయుక్త ప్రకటనలను , ముఖ్యంగా 1982 ఆగస్టు 17 ప్రకటనను, చైనా సార్వభౌమాధికారాన్ని, భద్రతా ప్రయోజనాలను తీవ్రంగా ఉల్లంఘించిందని ప్రతినిధి విమర్శించారు. . తైవాన్‌ను ఆయుధాలు ఇవ్వడం, తైవాన్ వేర్పాటువాదాన్ని ఎగదోయడం వంటి అమెరికా చర్యలు నిప్పుతో చెలగాటమాడడమేనని పేర్కొన్నారు. తైవాన్ అంశం చైనా కీలక ప్రయోజనాలకు సంబంధించిన అంశంగానే గాక, చైనా- అమెరికా సంబంధాలలో దాటకూడని మొదటి రెడ్ లైన్ కూడా అని నొక్కి చెప్పారు. చైనాకు చెక్ పెట్టేందుకు తైవాన్‌ను పావుగా వాడుకోజూసే ఎలాంటి యత్నమైనా బెడిసికొట్టక తప్పదు అని ప్రతినిధి చెప్పారు. చైనా తన జాతీయ సార్వభౌమాధికారం, భద్రత, ప్రాదేశిక సమగ్రతను రక్షించుకోవడానికి అవసరమైన అన్ని చర్యలను తీసుకుంటుందని ప్రతినిధి చెప్పారు. ఇదిలావుండగా తైవాన్ వ్యవహారాలను చూసే చైనా విదేశాంగశాఖ విభాగం ప్రతినిధి జు ఫెంగ్లిన్ మాట్లాడుతూ, "తైవాన్ స్వాతంత్ర్యం" వేర్పాటువాద కార్యకలాపాలు, విదేశీ జోక్యం తైవాన్ జలసంధిలో శాంతికి పెద్ద ముప్పు అని పేర్కొన్నారు. తైవాన్‌కు ఆయుధాలు సరఫరా చేయడాన్ని అమెరికా వెంటనే ఆపాలని, తైవాన్ అంశంపై అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని చైనా కోరుకుంటోందని అన్నారు. అమెరికా మిలిటరీ బలగాలపై ఆధారపడి 'తైవాన్ స్వాతంత్ర్యం' సాధించాలనుకుంటున్న డెమొక్రటిక్ ప్రోగ్రెసివ్ పార్టీ అథారిటీకి కూడా ఇదే హెచ్చరిక చేస్తున్నామన్నారు. ఈ నెల ప్రారంభంలో, తైవాన్‌కు ఆయుధాలు సరఫరా చేయాలన్న నిర్ణయానికి ప్రతిగా 13 అమెరికన్ మిలిటరీ కంపెనీలపైనా, అలాగే ఆరుగురు సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లపైన చైనా ఆంక్షలు విధించిన సంగతి తెలిసిందే.

# గణిత మార్గదర్శి రామానుజన్



'ఈ విశాల విశ్వమంతటా అన్ని గణితీయంగానే సంభవిస్తాయి' అని లైబినిడ్జ్ అనే గణిత శాస్త్రజ్ఞుడు అంటాడు.మానవుడు పసిబిడ్డగా ఈభూమిపైకి వచ్చిన నాటి నుండి మరణం వరకు ప్రతిక్షణంలో, ప్రతి సందర్భంలోనూ గణితాన్ని ఉపయోగిస్తాడు.అందువలన గణితం మానవ జీవితంతో అవినాభావ సంబంధం కలిగి ఉంది. ఆటాడుకునే పిల్లవాని నుండి మొదలుకుని అంతరిక్ష యాత్రికుని వరకు గణితాన్ని ఉపయోగించకుండా ఎవరూ ఉండలేరు. అసలు గణితాన్ని వాడకుండా ఒక్కక్షణం కూడా ముందుకు సాగలేమంటే అతిశయోక్తి కాదేమో. గణితం అంతగా మానవ జీవితంతో పెనవేసుకుంది. కాలక్రమేణా మానవ నాగరికతతో పాటు గణితం కూడా అభివృద్ధి చెందుతూ వచ్చింది. అందువలనే మానవ మనుగడకు గణితం అద్దం లాంటిది. గణితశాస్త్రం అనగానే మనకు గుర్తుకొచ్చే పేరు శ్రీనివాస రామానుజన్. అతను గణితానికి చేసిన సేవలకు గుర్తుగా ఆయన జన్మదినమైన డిసెంబర్ 22ను భారత ప్రభుత్వం జాతీయ గణిత దినోత్సవంగా ప్రకటించింది. శ్రీనివాస రామానుజన్ 1887 డిసెంబర్ 22న తమిళనాడు రాష్ట్రంలోని ఈరోడులో జన్మించాడు. 1920 ఏప్రిల్ 26న మరణించాడు. అతని జీవిత కాలం 32 సంవత్సరాల 4 నెలల 4 రోజులు మాత్రమే. అయినప్పటికీ వందల సంవత్సరాలకు సరిపడా చరిత్రను లిఖించాడు. రామానుజన్‌కు చిన్నప్పటి నుండి గణితంపై ప్రత్యేకమైన ఆసక్తి ఉంది. తన పదకొండవ యేటా గణిత శాస్త్రం పట్ల అద్భుతమైన దృష్టిని కన బరిచాడు. సంఖ్యలపై రామానుజన్‌కు సంపూర్ణ అవగాహన ఉంది. సాధారణమైన గణితానికి భిన్నమైన పద్ధతులు ఆవిష్కరించాడు. ఇతను ప్రధాన సంఖ్యలు, వింతచదరాలు, వితత భిన్నాలు, వర్గమూలాల గూడు, పార్టిషన్ ఆఫ్ నంబర్స్, ఎలిప్టిక్ ఇంటిగ్రాల్స్‌పై పరిశోధన చేశాడు. ఆయన పేరుపై గల రామానుజన్ సంఖ్య 1729 ఇందుకు ఒక ఉదాహరణ. ఫెలో ఆఫ్ ది రాయల్స్ సొసైటీ, ఫెలో ఆఫ్ ట్రినిటీ కాలేజీ గౌరవం పొందిన మొదటి భారతీయుడు. గణితంపై ఇతనికి ఉన్న పరిశోధనా శక్తి మాత్రం అమోఘం. అలాగే ఇండియన్ మేథమెటికల్ సొసైటీ అనే పత్రికలో ఇతని వ్యాసాలు అనేకం ప్రచురితమయ్యాయి. ఇక రామానుజన్ చివరి దశలో మాక్ తీట ఫంక్షన్స్‌పై చేసిన పరిశోధన ప్రసిద్ధమైంది. రామానుజన్ గణిత శాస్త్రజ్ఞుడు అనే కన్నా, ఆయన మానవ మేధస్సు ఎంత చేయగలదో నిరూపించిన శక్తిమంతుడు. ఒక మహనది లాంటిది రామానుజన్ జీవితం. నది ఎలాగైతే ప్రవహించినంత మేర పరిసరాలన్ని సస్యశ్యామలం చేస్తుందో, అలాగే రామానుజన్ వేసిన ప్రతి అడుగు గణిత శాస్త్రాన్ని ప్రకాశవంతం చేసింది. రామానుజన్ జీవితం నుంచి నేటి విద్యార్థులు స్ఫూర్తిదాయకమైన పాఠాలను తీసుకోవాలి. గణితంపై గాఢమైన ఆసక్తి , అభిరుచిని చిన్న నాటినుంచే పెంపొందించుకోవాలి. స్వీయ అధ్యయనాన్ని అలవరుచుకోవాలి, ఆత్మవిశ్వాసంతో ఎదురైనా కష్టాలను అధిగమించడంలో నిబద్ధతను ప్రదర్శించాలి.సృజనాత్మకత, నూతన ఆలోచన పట్ల ఎలా ఓపికతో ఉండటం, తమ మీద తమకు నమ్మకం కలిగి ఉండటం అనేది అలవరుచుకోవాలి. ఇంతటి ప్రాముఖ్యత కలిగినందువలన గణితం ఆవశ్యకతను నేటి తరం నుండి ముందు తరాల వారికి వ్యాప్తి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.రామానుజన్ హార్డీ వంటి గొప్ప గణితశాస్త్రజ్ఞుని సలహాలు, సహకారం పొందడం ద్వారా గణితంలో గొప్పస్థాయికి ఎదిగారు. అలాగే నేటి విద్యార్థులు కూడా ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంలో ముందుకు సాగాలి.విద్యార్థులలో గణితశాస్త్రం పట్ల ఆసక్తిని, శ్రద్ధను పెంపొందించాలి, గణితానికి ఉన్న ప్రాముఖ్యతను వివరించాలి. విద్యార్థులు నూతన ఆవిష్కరణలు చేసేలా ప్రేరణ కల్పించాలి. గణిత శాస్త్రం ద్వారా విద్యార్థుల ప్రతిభను వెలికితీసే కార్యక్రమాలు నిర్వహించాలి. అలాగే రామానుజన్ జీవిత చరిత్ర, ఆయన చేసిన అపూర్వ గణిత కృషిని గుర్తుచేసుకోవడం ఈగణితశాస్త్ర దినోత్సవం ముఖ్య ఉద్దేశం.

# నాయకులకు అందలం జనులకు అధఃపాతాళం




దేశమంతా సమగ్ర కులగణన చేపట్టని పార్టీ నుంచి వెనుకబడిన కులాల ప్రతినిధి ఆర్ క్రిష్ణయ్య పెద్దల సభకు పంపారు. మొన్నటి వరకు వైసిపిలో ఎంపిలుగా వెలగబెట్టిన ఆర్ క్రిష్ణయ్య, బీద మస్తాన్ రావు, మోపిదేవి వెంకటరమణ ఇప్పుడు కండువా మార్చి తెలుగుదేశం, బిజెపి పంచనచేరి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఏటా రెండు కోట్ల మందికి ఉపాధి కల్పిస్తామని చెప్పిన పార్టీ కనీసం లక్ష ఉద్యోగాలు కూడా భర్తీచేయలేని పరిస్థితి. 8 శాతం ఉన్న అగ్రవర్ణ పేదలకు 10 శాతం ఇబిసి రిజర్వేషన్ కల్పించారు. ఉన్న అరకొర నియామకాల్లో ఇబిసి వర్గాలకు ఒబిసిల కంటే తక్కువ కటాఫ్ మార్కులతో వెనుకబడిన వర్గాలకు శరాఘాతంగా మారింది. దేశంలోని అన్నిరాష్ట్రాలలో బిసి కులగణన జరగాల్సిందేనని బిసి ఉద్యమకారులు, దళిత ప్రజాతంత్ర వాదులు, వామపక్షాలు, మేధావులు డిమాండ్ చేస్తున్నా కేంద్రం పట్టించుకోకపోవడం దురదృష్టకరం. కులగణన అనేది జరిగితే ఎవరు , ఎంత శాతం ఉన్నారో తెలుస్తుంది. జనాభాలో 54 శాతం ఉన్న వెనుకబడిన తరగతులకు కేవలం 27% రిజర్వేషన్ కల్పించారు. జనాభా 54% ఉన్నా అన్నిరంగాల్లో వెనుకబడిపోయారు. చట్టసభల్లోనే కాదు గ్రామ, మండలస్థాయి ప్రాతినిధ్యం లేని కులాలు అరవై శాతం వెనుకబడిన తరగతులు ఉన్నాయి. బిసి కులగణన చేపట్టకుంటే కేంద్రంలోని బిజెపి సర్కారుతో తాడోపేడో తేల్చుకోవాల్సిన సమయం ఆసన్నమైందని మేధావులు హెచ్చరిస్తున్నారు. రిజర్వేషన్లను ఎత్తేసేలా కేంద్రం వైఖరి స్పష్టంగా ఉంది. బిసి కులగణన చట్టం అనుమతిస్తుందని, కోర్టులు కూడా ఇదే విషయాన్ని చెప్తున్నాయి. బిసి జనాభా లెక్కలు లేకుండా దేశంలోని కార్పొరేషన్లు, ఫెడరేషన్లకు బడ్జెట్ కేటాయింపులు ఎలా చేస్తారు? కులాల లెక్కలు తేల్చితే విద్యావంతులు, ఉద్యోగులు, రాజకీయ నాయకులు ఎంతమంది ఉన్నారో తేలుతుంది. దేశసామాజిక, ఆర్థిక ముఖచిత్రం కూడా తెలుస్తుంది. కులగణన జరిగితే రిజర్వేషన్లు పెంచాలని బిసిల నుంచి డిమాండ్ వస్తుందన్న ఉద్దేశంతోనే కేంద్రంలోని బిజెపి సర్కారు ఆ పని చేయడంలేదు. ఆంధ్రప్రదేశ్ ప్రజల దురదృష్టం ఏమంటే ప్రతిపక్షం, అధికార పార్టీలు బిజెపితో అంటకాగి తిరుగుతున్నాయి. గతంలో ఇడి బ్యాంకులను ముంచడం లో ప్రధాన పాత్ర పోషించిన తెలుగుదేశం నాయకులు బిజెపిలో చేరి పునీతులైనారు. పన్నెండు సంవత్సరాల క్రిందట జన్ లోక్‌పాల్ బిల్లు పెట్టడానికి అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించడానికి ప్రధాన భూమిక పోషించిన గాంధేయవాది అన్నాహజారే ప్రియశిష్యులు నేడు లిక్కర్ స్కాంలో ప్రధాన పాత్ర పోషిస్తున్నారు. సామాన్య మదుపరుల ఆస్తులు లక్షల కోట్లు ఆవిరవుతున్నా, ఎల్ఐసి, బ్యాంకింగ్ రంగం కుదేలవుతున్నా జాయింట్ పార్లమెంటరీ కమిటీకి ప్రతిపక్షాలు పట్టుబట్టినా ప్రభుత్వం చలనం లేదు. దేశంలో కులగణన చేపట్టకుండా, సామాజిక సమగ్రత లేకుండా, మహిళలపై, ముస్లింలపై, రైతులపై, కార్మికులపై దాడులు జరుపుతున్నా బిజెపి పార్టీ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న క్రిష్ణయ్య ఎవరి ప్రయోజనాల కోసం పనిచేస్తారు. ప్రభుత్వంపై నోరుమెదపని బీద మస్తాన్‌రావు, మోపిదేవి వెంకట రమణ లాంటి నాయకులను ఏమనాలి? జాతీయ ప్రయోజనాలు మరుగుపడినచోట ఉత్పాతాలే మిగులుతాయి. పాఠం నేర్వకపోతే ఏ దేశమైనా మునగక తప్పదు. మన దేశంలో ఆర్థిక వృద్ధి అంచనాలు గత నాలుగు సంవత్సరాలుగా పేలవంగా ఉన్నాయి. ఉద్యోగాలు సృష్టించటమనేది ప్రభుత్వానికి ఎదురయ్యే అతిపెద్ద అవరోధంగా ఉంది. జనాభా రీత్యా ప్రపంచంలో అతిపెద్ద దేశంగా భారతదేశం తన యువ కార్మికశక్తిని ఇముడ్చుకోవాలంటే ఏటా 1.30 కోట్ల ఉద్యోగాలు సృష్టించాల్సి ఉంటుంది. అయితే 2016 నవంబర్‌లో చేసిన నోట్ల రద్దు దెబ్బకు కుదేలైన చిన్న వ్యాపారాలపై జిఎస్‌టి అమలుతో మరోసారి గట్టి దెబ్బతిన్నాయి. వాటితో చాలా వ్యాపారాలు మూతపడ్డాయి. ఫలితంగా లక్షలాది మంది, ప్రత్యేకించి అసంఘటిత రంగంలోవారు ఉద్యోగాలు కోల్పోయారు. దేశంలో వ్యవసాయం, నిర్మాణ రంగం, చిన్నపరిశ్రమలు, అతిపెద్ద ఉద్యోగ రంగాలు. ఎందుకంటే కార్మికశక్తి ఎక్కువ అవసరమైన రంగాలవి. కానీ ఈ మూడు రంగాలూ ఇటీవలి సంవత్సరాలలో ఉద్యోగాలు సృష్టించలేకపోతున్నాయి. మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చాక వృత్తిదారుల బతుకులు ఉన్నత స్థితికి చేరాల్సిందిపోయి నీచస్థితికి చేరడం మొదలైంది. ప్రజలంతా వారి కులలెక్కలు తీయాలని కోరుతున్నా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకుండా బిసి వ్యతిరేక చర్యలకు పాల్పడుతోంది. రూపాయి ఖర్చు లేకుండా కులగణన చేసే అవకాశం ఉన్నా ఎందుకు చేయడం లేదో ప్రజలకు సమాధానం చెప్పాలి. బిసి జనాభా లెక్కలు బయటకు వస్తే దోపిడీ చేసేవారు అడ్డుకట్ట పడుతుంది. అందుకే లెక్కలు బయటకు రాకుండా ఆ వర్గాలను అణచివేసే ప్రయత్నం చేస్తున్నారు. బిసిల పోరాటానికి జాతీయ స్థాయిలో అన్ని రాజకీయ పార్టీలు అండగా నిలవాలి. దేశంలో ఒబిసిల్లో 983 కులాలకు ఐదేండ్లు ప్రభుత్వపరంగా ఎలాంటి ప్రయోజనాలు అందట్లేదు. ప్రధాని మోడీ నేతృత్వంలో చేతగాని పాలన సాగుతున్నది. వ్యవస్థలన్నీ పతనమైపోయాయి. నిరుద్యోగం 8.4% పెరిగింది. ప్రభుత్వరంగ సంస్థలు దివాళా తీసేలా చేస్తున్నారు. ఇన్సూరెన్స్, రైల్వే, కమ్యూనికేషన్, చివరికి ఇస్రో, హెచ్ఎఎల్ ప్రైవేటుపరం చేస్తున్నారు. దేశజనాభాలో 54% బిసిలే ఉన్నప్పటికీ రాజకీయాల్లో మాత్రం రిజర్వేషన్లు ఇవ్వకపోవడం బాధాకరం. కులాల లెక్కలు తీయకపోతే బిజెపి గద్దె దిగిపోవాల్సిందే. ఇప్పటివరకు వారి వాటాతో పాటు బిసిలకు వచ్చే వాటా కూడా అనుభవిస్తున్నారు. కులం పేరుతో వివక్షకు గురైన వర్గాల వారికి సమ ప్రాతినిధ్యం దక్కించడం కోసమే రిజర్వేషన్ల వ్యవస్థ అని రాజ్యాంగంలోని ఆర్టికల్ 15(4), 16(4)లో స్పష్టంగా పేర్కొనబడింది. ఆర్థిక ప్రాతిపదికన ఇవ్వాల్సినవి సంక్షేమ పథకాలు మాత్రమేనని, ఆర్థిక ప్రాతిపదికన రిజర్వేషన్లు ఇబిసి వర్గాలకు ఎక్కడ నుండి వచ్చింది. రిజర్వేషన్‌కు ప్రాతిపదిక సామాజిక వెనుకబాటు మాత్రమే. కేంద్రంలో బిజెపి ఉన్నప్పటి నుంచి అంతా తారుమారు అవుతుంది. మండల్ కమిషన్ రిపోర్ట్ ప్రకారం ఒబిసిల జనాభా 54% , అగ్రకులాల జనాభా ఎంత అనేది తెలియకుండా వారికి 10% రిజర్వేషన్లా? అసలు ఏ లెక్కల ప్రకారం 10% కేటాయించారు అనే దానిపై చర్చ జరిగినట్లు లేదు. తీర్పు వెలువరించే ముందు ఒసిల జనాభాను సుప్రీం శాస్త్రీయ లెక్కలు లేవు పరిగణనలోకి తీసుకున్నట్లు లేదు. రిజర్వేషన్లు 50% దాటొచ్చు అన్న సుప్రీం తీర్పు వెనుకబడిన తరగతులు అనుకూలంగా మలచుకుని జనాభా దామాషా ప్రకారం బిసిలకు 54% రిజర్వేషన్ల కోసం పోరాడాలి. సమగ్రంగా, శాస్త్రీయంగా అన్ని కులాల లెక్కలు తీయాలి. వేరే అంశాలు పక్కన పెట్టి జనాభా దామాషా ప్రకారం ప్రాతినిధ్యం కల్పించాలి. అన్ని సామాజిక, రాజకీయ శక్తులు ఎన్నికల్లో బిజెపి అధికారంలోకి రాకుండా నిరోధించడానికి తీవ్రంగా కృషి చేయాలి. భారత దేశాన్ని ఒక మతతత్వ రాజ్యంగా మార్చే ఆర్ఎస్ఎస్ ఎజెండాను తిప్పికొట్టేందుకు లౌకిక ప్రజాతంత్ర శక్తులు ఐక్య ఉద్యమాలు నిర్మించాలి.

# అమరావతిపై నిరంతర పర్యవేక్షణ

## కన్సల్టెన్సీలతోపనులపై నిఘా
## చెప్పినవి అమలు చేయకపోతే నోటీసులు

అమరావతి : అమరావతికి రుణం ఇస్తున్న ప్రపంచబ్యాంకు నిరంతరం పర్యవేక్షణ చేయనుంది. ఒప్పందాల్లో భాగంగా పరపతి నివేదికలో ఈ అంశాన్ని ప్రపంచబ్యాంకు ప్రస్తావించింది. ప్రతి పనినీ సొంత కన్సల్టెన్సీలతో పర్యవేక్షణ చేయనుంది. దీనికోసం టెండర్లకు సంబంధించిన సమాచారం, చేపడుతున్న కంపెనీలు, వాటి వివరాలూ, చేస్తున్న పని వివరాలనూ ఎప్పటికప్పుడు నివేదికల రూపంలో ఇవ్వాల్సి ఉంటుంది. వీటిపై ప్రపంచబ్యాంకు సూచించిన కన్సల్టెన్సీలు తనిఖీలు చేస్తుంటాయి. ఒప్పందంలో పేర్కొన్న పని జరిగిందని, మిగిలిన నిధులు విడుదల చేయొచ్చని అవి సూచిస్తే నిధులు ఎప్పటికప్పుడు విడుదల చేస్తూ ఉంటారు. దీనికోసం సెక్షన్ 4లో అనేక అంశాలు పేర్కొన్నారు. డిస్బర్సమెంట్ లింక్డ్ రిజల్ట్స్(డిఎల్ఆర్-పంపిణీ నిధుల ఫలితాలు)ల్లో ఎప్పుడు ఏమి చేస్తామన్నారు. ఏమిచేయాలనే విషయాలను ప్రస్తావించారు. అమరావతికి రుణం అంగీకరించే నాటికి అమెరికన్ డాలరుకు రూ.84.09పైసలుగా పేర్కొంది. రుణ ఒప్పంద పత్రాన్ని గ్రహీతలు ఎక్కడా బహిర్గతం చేయకూడదని, ప్రపంచబ్యాంకు అనుమతి లేకుండా కంటెంట్ కూడా చెప్పకూడదని మొదటిపేజీ నిబంధనల్లోనే స్పష్టంగా పేర్కొన్నారు. తాము ఇచ్చే రుణానికి అనుగుణంగా పేర్కొన్న నిబంధనలు అమలు చేశామని ఎప్పటికప్పుడు వారు నివేదిక సమర్పించాల్సి ఉంది. అయితే అప్పటి వరకూ డ్రా చేసుకున్న నిధులు వినియోగానికి సమగ్ర నివేదిక సమర్పించాల్సి ఉంటుంది. దీనిపై సంతృప్తి చెందితే తరువాత నిధులు ముందస్తుగానే డ్రా చేసుకోవచ్చని పేర్కొంది. సెక్షన్ 4 పార్ట్ బి1లో ఈ అంశాన్ని పేర్కొన్నారు. నిధులు డ్రా చేసుకున్న తరువాత చెప్పిన నిబంధనల అమలు సంతృప్తికరంగా లేకపోతే బ్యాంకు ఇచ్చిన క్లోజింగ్ సమయంలోపు అడ్వాన్స్‌ను తిరిగి ఇచ్చేయాల్సి ఉంటుందని సెక్షన్ 4 పార్ట్ బి2లో పొందుపరిచారు. అలాగే సూచించిన తేదీలోపు ఫలితాలు సాధించలేకపోతే బ్యాంకు రుణ గ్రహీతకు నోటీసు ఇస్తుందని, విత్‌డ్రా చేసుకోకుండా మిగిలిన మొత్తాన్ని



షెడ్యూలు 4లో పేర్కొన్న ఫార్ములా ప్రకారం తగ్గిస్తామనీ సెక్షన్ 4 పార్ట్ బి2లో పొందుపరిచారు. అమరావతిని రెండు దశల్లో అమలు చేయనుండగా మొదటిదశలో రూ.30,644 కోట్లు ఖర్చు చేయనున్నారు. నిబంధనల ప్రకారం అమరావతిలో పట్టణాభివృద్ధి సదుపాయాల అమలు, నిర్మాణాలకు చట్టపరమైన అనుమతులు తీసుకోవాల్సి ఉందని స్పష్టంగా పొందుపరిచారు. మొదటిదశ అభివృద్ధిలో 2025-2029 మధ్యకాలంలో సదుపాయాలు, మంచినీటి సరఫరా, అమరావతి గవర్నమెంటు కాంప్లెక్స్ ఒకటో జోన్ నుండి ఏడో జోన్ పదోజోన్ అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. ప్రపంచబ్యాంకు ప్రోగ్రామ్ ఫర్ రిజల్ట్స్(పిఫర్ఆర్)లో అమరావతి గరవ్నమెంట్ కాంప్లెక్స్ పరిధిలోని భవనాలు, ఒకటీ మూడు జోన్లు, 5బి, 5డి, 6 జోన్లలో ఫలితాలు సాధించాలని పేర్కొంది. ప్రపంచబ్యాంకు, ఎడిబి రెండూ సమన్వయంతో నిధులు విడుదల చేయంతోపాటు ఒకే సంస్థ ద్వారా తనిఖీలు నిర్వహిస్తాయనీ నివేదికలో స్పష్టంగా పేర్కొన్నారు.